ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

11-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 344 పేజీలు: 16 వెల: 6.50

అంతరిక్షంలో చైనా 'త్రీగోర్జెస్' డ్యామ్! 5లో

ఇండియా కూటమి తాత్కాలికం కాదు..శాశ్వతం: ఫరూక్

# అమరావతికి సాటిలేదు..

## రూ.50వేల కోట్లతో అభివృద్ధి పనులు

### ఇది స్వయం ఆధారిత ప్రాజెక్టు

### టిడిఆర్ బాండ్ల దోషుల్ని వదలం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి 10 ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ఆ నగరంతోపాటు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్తులో పట్టణాభివృద్ధి జరిగి మన నగరాలు కూడా అగ్రస్థానంలో ఉండాలి. అనధికారిక నిర్మాణాలు చేపట్టవద్దు. ఇసుకను ఉచితంగా ఇస్తాం. ఎక్కడా ఇసుక అక్రమ రవాణాను అను మతించం. దీనిపై ఇప్పటికే కలెక్టర్ల, ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చాం. అధికారులు తప్పు చేసినా క్షమించను, అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వ్యవసాయం, పర్యాటకం ఊపందుకోవాలి రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, వ్యవసాయం లాభసాటి కావాలి, పర్యాటకం ఊపందుకోవాలి, సంపద పెరగాలి.. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. శుక్రవారం ఒక స్థిరాస్థి సంస్థ ప్రదర్శనను ఆయన లాంఛనంగా ప్రారంభించి,మాట్లాడారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు నిర్మాణ రంగంపై ఆధారపడ్డాయి. గత ఐదేళ్ల ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కార్మికులకు సరైన ఉపాధి ఉండేది కాదు. మా ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టాం. ఇసుక కొరత లేకుండా చేశాం. ఎవరైనా ఇసుక లభ్యం కాకపోతే.. గట్టిగా అడిగే హక్కు ఈ ప్రభు త్వం ఇచ్చింది. రియల్టెస్టేట్ రంగం వాటా జీడీపీలో 7.3 శాతం ఉంది. 2047కు 20 శాతం పెరిగి, 5.8 ట్రిలియన్ డ్రాలర్లు ఆర్జి స్తుంది. అన్ని రంగాలు అభివృద్ధి చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. నాగరిక సమాజంలో నిర్మాణం అనేది నిత్యం జరుగు తూనే ఉంటుంది. అమరావతి అభివృద్ధి జరిగి ఉంటే ఈ ప్రాంతం మరింత నిలదొక్కుకుని ఉండేది. కానీ ఐదేళ్ల నిర్వీర్యం చేసి రాష్ట్రంలో నిర్మాణాన్ని నిలదొక్కకోకుండా చేశారు. కూల్చివేతలతో భయభ్రాంతులకు గురిచేయడంతో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది. నిర్మాణ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చాం. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా భూ సమస్యలు వస్తున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రికార్డులు తారుమారు చేసి భూకబ్జాలకు పాల్పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ తెచ్చి ఇష్టానుసారంగా చేయాలని చూశారు. అందుకే అధికారంలోకి వచ్చాక రద్దుచేసి, యాంటీ >>2



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

## మృతుల కుటుంబాలకు నేడు పరిహారం అందజేత

### నివేదిక అందితే బాధ్యులపై కఠిన చర్యలు

### క్షమాపణ చెప్పినంతమాత్రాన ప్రాణాలు తిరిగిరావు

### అత్యవసర సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనంకోసం వచ్చి తిరుపతిలో మొన్న జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా >>2

## సంక్రాంతికి 1370 ప్రత్యేక బస్సులు

### రద్దీకి అనుగుణంగా బస్సులు పెంచుతాం: ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు

**సచివాలయం, జనవరి 10, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సమయంలో బస్టాండ్‌లో వేచి ఉండే చివరి ప్రయాణికుడిని సైతం సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఏపిఎస్‌ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అధికారులకు సూచించారు. సంక్రాంతి పండుగని పురస్కరించుకుని ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై విజయవాడ జోన్ ఉన్నతాధికారులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికీ సంతోషాన్ని నింపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి స్వంత ఊర్లకు చేరుకునే ప్రయాణికులకి ఏ విధమైన ఆటంకం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. హైదరాబాదులో ఉండి సంక్రాంతి రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అపరేషన్స్) అప్పల రాజుతో ఫోనులో మాట్లాడి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైవర్లు హైదరాబాద్ నుండి వచ్చే, వెళ్లే దారిలో రోడ్డు డివైడింగ్‌ను గమనించి జాగ్రత్తగా బస్సులను నడపాలన్నారు. ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. సంక్రాంతి రద్దీనీ దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా సిబ్బంది, అధికారులు బస్టాండ్‌లో ప్రత్యేక విధులకి హాజరై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ప్రయాణికుల కోసం కల్పించిన ముందస్తు రిజర్వేషన్ స్థితిని, పరిస్థితిని ఎప్పటికప్పుడూ పరిశీలన చేసుకుంటూ, అవసరమైతే బస్సుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విజయవాడ, ఇతర ప్రధాన ముఖ్య బస్ స్టేషన్లలో ప్రయాణికుల రద్దీనీ తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు. చివరి ప్రయాణికుడిని సైతం వదలకుండా వారి గమ్యస్థానం చేర్చేలా కృషి చేయాలన్నారు. బస్ స్టేషన్ పరిధిలో ఏ ఇతర ప్రవేటు వాహనాలు నిలపకుండా తగినచర్యలు తీసుకోవాలని అధికారులకు >>2



## ఈ నెలలోనే పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం

**విజయవాడ జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టులో భాగంగా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి కసరత్తు ముమ్మరం చేసింది.ఈ డయాఫ్రం వాల్ ఏ తరహా కాంక్రీటు సమ్మేళనాన్ని వినియోగించాలన్న అంశంపై స్వదేశీ విదేశీ నిపుణులతో పాటు వివిధ పరిశోధన సంస్థల ప్రతినిధుల మధ్య లోతైన చర్చ జరిగింది. ఆఫ్రి డిజైన్ కన్సల్టెన్సీ తిరుపతి ఐఐటీ విదేశీ నిపుణులు టీ-16 సమ్మే ళనాన్ని ప్రతిపాదించగా, >>2

## వైద్య సేవలలోకి మరో 8వేలమంది

### ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్



ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి 10,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య సేవరంగంలో పలు కేటగిరీల్లో 7 నుంచి 8 వేల సిబ్బంది నియామకానికి అవకాశాలు ఉన్నట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు,ప్రజారోగ్య పరిరక్షణ కోసం రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాల నిర్వహణ తీరు, వైద్య సిబ్బంది కొరత, సిబ్బంది దృక్పథం, జవాబు దారీతనం విషయాలకు సంబంధించి >>2

## భోగాపురం భూములపై మంత్రుల కమిటీ

**విజయవాడ,జనవరి10.ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు అదనంగా 500 ఎకరాల భూమి కేటాయించాలన్న ప్రతిపాదనపై మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనాశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుకుని ఉన్న 500 ఎకరాల భూమిని అప్పగించాలంటూ జీవీఐఏఎల్ ప్రతిపాదన ఇచ్చారు. అంతర్జాతీయ విమానాశ్రయం పక్కనే సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం ఈ భూమి అవసరం అని జీవీఐఏఎల్ పేర్కొంది. స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా ఉత్తరాంధ్రలో సామాజిక, ఆర్థిక అభివృద్ధి అంశాలను అధ్యయనం చేయాల్సిందిగా మంత్రుల కమిటీకి ప్రభుత్వం సూచించింది.

ఏవియేషన్ రంగంలో హైటెక్ ఉత్పత్తి, అనుబంధ సేవలు, ఏవియేషన్ హబ్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలనూ అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జీఎంఆర్ విశాఖ గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు భూ కేటాయింపు తర్వాత భూమి అభివృద్ధికి సంబంధించి ఆదాయం వచ్చేలా వివిధ అంశాలను పరిశీలించాలని జీఓఎంకు సూచించారు.వీలైనంత త్వరలో అధ్యయనానికి సంబంధించిన నివేదిక సమర్పించాలని మంత్రుల కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. కాగా భోగాపురంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి 2203 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.

ఆ ప్రాంతంలో 2703 ఎకరాల భూమిని కేటాయించాలంటూ జీవీఐఏఎల్ ప్రతిపాదన సమర్పించింది. అదనపు 500 ఎకరాల భూ కేటాయింపునకు సంబంధించి అధ్యయనానికి మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారు. కాగా భోగాపురంలో విమానాశ్రయ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. తొలిదశలో భాగంగా ఎయిర్ స్పేస్, ఎడ్యుకేషన్ జోన్, ఎయిర్ సిటీ, ఇండస్ట్రియల్ జోన్, విడి భాగాల తయారీ పరిశ్రమలు, హెల్త్‌కేర్ జోన్, ఆరోగ్య, ఆతిథ్య రంగాల అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నారు. ప్రతి సంవత్సరం 6.8 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించే లక్ష్యంగా ఎయిర్ పోర్టును తీర్చిదిద్దుతున్నారు. దీనిని అంచెలంచెలుగా 40 లక్షలకు పెంచున్నారు.

# పాడి రైతు అభివృద్ధే

### కుమారపురంలో గోకులం ప్రారంభించిన డి.సిఎం పవన్, రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలు ఆరంభం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాడి రైతు అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నిర్మించిన12,500 గోకులాలను పిఠాపురం మండలం కుమార పురంలో శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆ గ్రామంలో యాతం నాగేశ్వరరావు రైతు రూ 1.85 లక్షలతో నిర్మించిన మినీ గోకులాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం 4 గోవులను అందజేశారు. గోమాతను పూజించి, పశుగ్రాసా నందించారు. అతి తక్కువ సమయంలో గోకులం నిర్మాణం చేపట్టడం పై అధికారులను ప్రశంసించారు. గోకులంలో అందించే మౌలిక వసతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను ఆయన పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజవర్గ పరిధిలో ఇప్పటివరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆయన పరిశీలించారు.




శుక్రవారం గోకులం ప్రారంభించి గోవుకు మేతను ఆందిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యు లు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పౌర సరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజవర్గ జనసేన, టిడిపి, బిజెపి ఇన్చార్జులు మర్రెడ్డి శ్రీనివాస్, ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, కృష్ణంరాజు, జిల్లా ఉన్నతాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి రైతు యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ. 1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు.

మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు. ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాల నిర్మాణం పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా కుమారపురం మినీ గోకులాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్ గోమాతను పూజించి, పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.


# తిరుమలలో 'వైకుంఠ'శోభ

### శ్రీవారిని దర్శించిన పలువురు ప్రముఖులు, ఆగమోక్తంగా తెరచుకున్న వైకంఠద్వారాలు



శుక్రవారం తిరుమల ఆలయం ముందు బ్రహ్మముహూర్తంలో భక్తులు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:**పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సందర్భంగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు శుక్రవారం వేకువజామున 1.30గంటలకు తెరచుకున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్ర మాలు, కైంకర్యాలు నిర్వహించిన శ్రీవారి ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున 2గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరిచారు. ప్రత్యేక పూజలు చేసి ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ చేసిన అర్చకులు తెల్లవారుజామున 3.45గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రము ఖులు, టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నా యుడు దంపతులు, కుటుంబసభ్యులు, బోర్డు సభ్యులు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో బాటు ప్రముఖులు వారివారి కుటుంబాలతో కలసి వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ముందుగా నిర్ణయించిన సమయం కంటే 45నిమిషాలు ముందే విఐపిలకు హారతి లేని లఘుదర్శనం కల్పించారు. ప్రముఖులందరూ ఎంతో భక్తిభావంతో పవిత్రంగా వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. వీరందరికీ టిటిడి అధికారులు ఆలయ అధికారులు ఆలయ సంప్ర దాయం మేరకు దర్శనాలు చేయించారు. ముక్తి మార్గమైన వైకుంఠద్వార దర్శనాలను టిటిడి అధికారులు ప్రముఖులందరికీ చేయించిన తరువాత ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు, టోకెన్లు పొందిన సామాన్యభక్తులను ఉదయం 8గంటలకు అనుమతించారు. వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్, సత్రా నాయక్ పర్యవేక్షణ చేశారు.



## చెవిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోక్సో కేసులో చెవిరెడ్డి వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. బాలికపైఅత్యాచారం జరిగిందంటు అసత్య ప్రచారం చేశారని ఆరోపణలపై చెవిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ చట్టం, పోక్సో కింద కేసు నమోదు చేశారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిపై గతంలో పోలీసులు పోక్సో కేసు నమోదుచేశారు. తిరుపతి జిల్లాకి చెందిన ఓ బాలికపై అత్యాచారం జరిగిందంటూ వ్యాఖ్యానించడంతో పాటు సోషల్ మీడియాలో ప్రసారం చేశారన్న ఆరోపణలతో చెవిరెడ్డిపై కేసు నమోదైంది. వాస్తవాలు నిర్ధారించుకోకుండా తప్పుడు ప్రచారం చేయడంపై పోలీసులుతీవ్రంగా పరిగణించారు.దీంతో బాలిక తండ్రి ఫిర్యాదు ఆధారంగా పోక్సో కేసు నమోదు చేశారు.

**ఇదీ ఘటన:** బాలిక పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా కొంతమంది దుండగులు తనపై దాడి చేసి మత్తు మందు తాగించారని తల్లిదండ్రులకు చెప్పింది. అయితే బాలిక చెప్పిన దాంట్లో ఎటువంటి నిజంలేదని పోలీసులు తరువాత తేల్చారు. బాలికకు సహచర విద్యార్థితో స్నేహం ఉంది. ముందుగా అనుకున్న ప్రకారం వారిద్దరూ స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే మార్గంలో కలుసుకున్నారు. ఆలస్యం కావడంతో తల్లిదండ్రులు వెతుక్కుంటూ రావడాన్ని గమనించిన బాలిక వెంటనే గాజులతో తనశరీరంపై గాయాలు చేసుకుని, వారికి అబద్ధం చెప్పింది.

బాలుడితో తన స్నేహం బయటపడు తుందనే కారణంతోనే ఇలా కట్టుకథ అల్లింది. దీనిపై వాస్తవాలు నిర్ధారించుకోకుండానే బాలిక చదివే పాఠశాలకు వెళ్లిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆమెపై అత్యాచారం జరిగిందని, బాలికకు అం డగా ఉంటామంటూ వ్యాఖ్యలు చేశారు.

అయితే అనంతరం బాలికకు వైద్యపరీక్షలు చేయగా అం దులో అత్యాచారం జరగలేదని తేలింది. ఈ విష యాన్ని పోలీసులు తెలిపినా, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసినట్లు తేల్చారు.

11-1pg2exHMNWJQE.qxd:11-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:55 AM Page 1





తిరుపతి తొక్కిసలాటలో మృతుల బంధువుల రోదనలు

# ఎన్‌హెచ్‌ఆర్‌సి, హైకోర్టులో పిల్

## రెండు కేసులు నమోదుతో అరెస్టులు తప్పవా!?

**తిరుపతి, జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనాలకు రమ్మని లక్షలాదిమంది భక్తులను పిలిచి, సరైన ఏర్పాట్లు, సౌకర్యా కల్పనలో ఘోరవైఫల్యం చెందిన టిటిడి,పోలీసు,జిల్లాయంత్రాంగం బాధ్యులని తరలివచ్చిన భక్తుల నోటిమాటతో ఫిర్యాదు చేశారు. ఈ విషాద ఘటనలో బాధితులను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు పదులసంఖ్యలో బాధితులు తమ గోడు వెల్లడించిన విషయం విదితమే. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం బాధ్యులైన అధికారులను బదిలీ చేయడం సస్పెన్షన్ గురిచేయడం జరిగింది. అయినా ఈ ఘటనపై ప్రజాసంఘాలు,కొందరు నేతలు, వైసిపి నాయకులు పెద్ద రగడ కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తొక్కిసలాట ఘటనపై నారాయణవనం, బాలాయపల్లి తాళ్లూర్లు ఫిర్యాదు మేరకు పోలీసు కేసులు నమోదైన విషయం విదితమే. ఈ కేసులపై సమగ్ర విచారణ చేస్తే అందే నివేదికల ఆధారంగా ఎవరిని అరెస్టు చేస్తారనే విమర్శలు వైసిపి,ప్రజాసంఘాలు నుండి పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఢిల్లీకి ఫిర్యాదులు వెళ్లాయి. టిటిడి నిర్లక్ష్యం కారణంగానే తిరుపతిలో ఈ ఘటన జరిగిందని టిటిడి ఛైర్మన్, ఇఒపై జాతీయ మానవ హక్కుల సంఘానికి . కేంద్ర హోంశాఖకు ఫిర్యాదులు వెళ్లాయి. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో రాష్ట్రపతికి లేఖరాసినట్లు వంగలపూడి నరేంద్ర అనే వ్యక్తి వెల్లడించడం ఇప్పుడు టిటిడి వర్గాల్లో కుదిపేస్తోంది. సిఎం కూడా బాధ్యుదని ఆరోపించడం ఎంతవరకు సమంజసం కానీ ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు వెళ్లడం, హైకోర్టులో పిల్ వేయడం కూడా ఎక్కడకు దారితీస్తుందనేది కాలం నిర్ణయించనుంది. ఈ ఘటనపై బదురోజుల్లో న్యాయవిచారణ జరిపించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, 20 మందిని ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే ఈ ఘటనలో జిల్లా ఎస్పీ, టిటిడి జెఇఒ, సివిఎస్‌ఒలను బదిలీ చేయడం, ఓ డిఎస్పీని, గోశాల డైరెక్టర్‌ను సస్పెన్షన్ చేయడం జరిగింది. అయితే తిరుమలలో విఐపి సంస్కృతిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తిరుపతి ఘటనపై ఆరుగురు మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25లక్షలు రూపాయలు, వారి కుటుంబంలో ఒక్కరికి కాంట్రాక్టు ఉద్యోగం, తీవ్రంగా గాయపడినవారికి 5లక్షలు రూపాయలు, గాయపడిన వారికి 2లక్షలు రూపాయలు పరిహారంఅందిస్తామని టిటిడి బోర్డు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆరుగురు మృతదేహాలనువారివారి స్వగ్రామాలకు టిటిడి ఖర్చుతోనే తరలించారు. 35మంది క్షతగాత్రులను కూడా మెరుగైన వైద్యం అందించి డిశ్చార్జి చేశారు. ఇదే ఘటనలో నివేదిక రాగానే ఇద్దరు ఉన్నతాధికారులతో బాటు పోలీసులు కూడా బదలీ కానున్నారనేది తిరుపతిలో పెద్ద దుమారం రేపుతోంది.

# మృతుల కుటుంబాలకు నేడు పరిహారం అందజేత

>> దాస్వామిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అన్నారు. తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కందర్లపాలెంకు చెందిన శాంతి (35), మద్దెలపాలెంకు చెందిన రజని(47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబు నాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేచారిగ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45) కుటుంబసభ్యులకు ,క్షతగాత్రులైన బాధితులకు పరిహారాన్ని శనివారం ఉదయం వారివారి ఇళ్లకు బోర్డు సభ్యులందరూ వెళ్లి అందజేస్తామని ప్రకటించారు. బుధవారంరాత్రి తిరుపతిలో మూడుప్రాంతాల్లో భక్తుల తోపులాట,తొక్కిసలాటలో ఆరుగురు చనిపోవడం, 40మందివరకు క్షతగాత్రులు కావడం తెలిసిందే. ఈ విషాద ఘటనపై పరామర్శకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ,మంత్రులు బాధితులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు 25లక్షలు రూపాయలు, వారి కుటుంబంలో ఒక్కరికి కాంట్రాక్టు ఉద్యోగం, తీవ్రంగా గాయపడినవారికి 5లక్షలు రూపాయలు, గాయపడిన వారికి 2లక్షలు రూపాయలు పరిహారం అందిస్తామని ప్రకటించారు. సిఎం హామీతో శుక్రవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతనటిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులతో అత్యవసర సమావేశమయ్యారు. దాదాపు అర్ధగంటకుపైగా జరిగిన ఈ సమావేశంలో పలుకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వైకుంఠద్వార దర్శనం ఉచిత సర్వదర్శనం టోకెన్ల జారీకి ముందే తొక్కిసలాటలకు పలుప్రాంతాలకు చెందిన ఆరుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతికలగాలని వేడుకున్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షలు రూపాయలు పరిహారం, 5 లక్షలు, 2లక్షలు రూపాయలు పరిహారాన్ని ఆయా బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేయాలని నిర్ణయించారు.మృతుల కుటుంబంలోని పిల్లలకు టిటిడి విద్యాసంస్థల్లో ఉచిత విద్యను కూడా అందించేందుకు పాలకమండలి నిర్ణయించింది. ఇంకా ఈ ఘటనపై పూర్తిస్థాయి నివేదిక అందిన తరువాత బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికి ఉపేక్షించబోమని, తప్పిదం జరిగిందని, ఇలాంటివి జరగకుండా కూడా కొన్ని నిర్ణయాలు తీసుకుం టా మన్నారు. బాధితులకు, మృతుల కుటుంబాల సభ్యులకు క్షమాపణలు చెప్పడం తప్పులేదని, క్షమాపణ చెప్పినంతమాత్రాన పోయిన ప్రాణాలు తిరిగిరావని ఛైర్మన్ ఒకింత ఆవేదన చెందారు. టిటిడి బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,సుచిత్ర ఎల్లా ఒక్కొక్కరు 10లక్షలు రూపాయలు ఎంఎస్‌రాజు 3లక్షల రూపాయలు మానవతాదృక్పథంతో వ్యక్తిగతంగా మృతులకుటుంబాలకు ఆర్థిక సహాయం అందిం చేందుకు ముందుకువచ్చారని ఛైర్మన్ నాయుడు తెలిపారు. కాగా ఇప్పటికే ఈ ఘటనలో టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్‌ఒ శ్రీధర్‌లపై బదిలీ వేటు వేసిన ప్రభుత్వం ఆగమేగాలపై వారిని పదవులనుండి తొలగించింది.

# తిరుపతిలో తొక్కిసలాట మర్నాడే క్షమాపణలు చెప్పా

## సామాజిక మాధ్యమాల్లో కామెంట్స్‌కు స్పందించాల్సిన అసరం లేదు: టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, 40మంది క్షతగాత్రులైన ఘటనజరిగిన రోజే అందరికీ క్షమాపణలు చెప్పానని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు గుర్తుచేశారు. ఈ ఘటనకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రతి కామెంట్స్‌కు స్పందించాల్సిన అవసరం లేదని,ఇదే ఉద్దేశ్యంతోనే తొలుతే క్షమాపణ చెప్పానన్నారు. తిరుపతి ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ క్షమాపణలు చెప్పిన విషయంలో టిటిడి ఛైర్మన్, ఇఒ కూడా చెప్పాలని పేర్కొనడంపై ఆ వ్యాఖ్యలను ఆపాదించడం భావ్యం కాదన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో జరిగిన అత్యవసర బోర్డుసమావేశంలో బోర్డు సభ్యులు కీలకంగా చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగానే సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కామెంట్స్‌పై స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. నా వ్యాఖ్యలు, ఉద్దేశ్యం పవన్‌కల్యాణ్‌ను ఉద్దేశించి కాదని, మృతుల కుటుంబాలకు క్షమాపణ చెప్పానన్నారు. అసత్యప్రచారాలను ఖండిస్తున్నట్లు నాయుడు తెలిపారు. క్షమాపణలు గురించి ఇలాంటి ప్రచారం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.



శుక్రవారం జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

# రోడ్లపై పెరిగిన సంక్రాంతి 'రష్'

**సొంత ఊళ్లకు తరలి వస్తున్న జనం వాహనాలతో జాతీయ రహదారులపై రద్దీ**

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో జాతీయరహదారులన్ని రద్దీతో కల, కల లాడుతున్నాయి. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉన్నా అదోసందడిగా అన్పిస్తోంది. సంక్రాంతి పండుగకు తెలంగాణ,మహారాష్ట్ర,కర్ణాటకప్రాంతాలనుంచి ఆంధ్రాలోని సొంత ఊళ్ళకు వచ్చే వాళ్లతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడు తున్నాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ, రైల్వే ప్రత్యేక సర్వీసులను నడిపిస్తోంది. ఉద్యోగం, ఉపాధి,వ్యాపా రరీత్యా హైదరాబాద్‌లో ఉండేవారు పండగకు తప్ప కుండా సొంతూళ్లకు వెళ్తుంటారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహ దారి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సంక్రాంతి పండగ సమయంలో ఈ రహదారిపై వాహనాలు ఒకదాని వెనుక ఒకటి వరుస కడతాయి. అయితే, ఈ రహదారిపై ప్రయా ణించే వారు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్– విజయవాడ హైవేపై దారి పొడవునా మరమ్మతు పనులు నడుస్తున్నాయి. ఎల్బీనగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వరకు 6 వరుసల విస్తరణ పనులు చేపడు తున్నారు. అలాగే దండుమల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకు బ్లాక్‌స్పాట్స్‌లో (తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో) అండర్‌పాస్‌లు, సర్వీసు రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. దండుమ ల్కాపురం నుంచి నందిగామ మధ్య తరచూ ప్రమాదాలు జరిగే 17 ప్రాంతాల్లో మరమ్మతు పనులను అధికారులు చేపడుతున్నారు. రోడ్డు విస్తరణ పనులు జరిగే చౌటుప్పల్, చిట్యాల తదితర ప్రాంతాల్లో సర్వీసు రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. కాబట్టి, ఆయా ప్రాంతాల్లో వాహనదారులు నిదానంగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. సొంతూళ్లకు వెళ్లే వారికి పోలీసులు కొన్ని సూచనలు చేస్తున్నారు. వీలైతే కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోండి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచండి. పండక్కి సొంతూళ్లో ఎక్కువ రోజులు ఉండేవారు పేపర్, పాల ప్యాకెట్లు వేయవద్దని వారికి చెప్పండి. నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీ ఇంటిని గమనించమని చెప్పండి. తాళం వేసిన తర్వాత కనపడకుండా డోర్ కర్టెన్ తప్పకుండా వేయాలి. ఇంట్లో బంగారం, డబ్బు, విలువైన వస్తువులు ఉంటే ఆ సమాచారాన్ని ఇతరులతో పంచుకో వద్దు. అలాగే పండక్కి సొంతూళ్లు వెళ్లిన వారు అక్కడ చెరువులు, కాలువల్లో ఈత కొట్టడం చేయవద్దు. ఎందుకంటే కొత్తగా వెళ్లి వారికి అక్కడ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదు. కాబట్టి, జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# ఈ నెలలోనే పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం

>> సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ ప్రతినిధులు మాత్రం టీ–5 సమ్మేళనం వైపు మొగ్గు చూపారు. ఈ సమావేశంలోొలుత పోలవరం సీఈ నరసింహామూర్తి ఎజెండాలోని అంశాలను వివరించారు. విదేశీ నిపుణుల అభిప్రాయాలను ఒక్కరోజులోనే లిఖితపూర్వకంగా మెయిల్ చేయాలని పోలవరం అథారిటీ కోరింది. వాటిని క్రోడీకరించి. సీడబ్ల్యూసీకి పంపనుంది. వారు పరిశీలించి తుది నిర్ణయం వెలువరించిన తర్వాత పనులు ప్రారంభమవుతాయి. డయా ఫ్రంవాల్ నిర్మాణం పనులు చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, డీడబ్ల్యూసీ తన నిర్ణయాన్ని వీలైనంత త్వరగా తెలియజేయాలని రాష్ట్ర ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, పోలవరం సీఈ నరసింహామూర్తి కోరారు. బావర్ కంపెనీ ప్రతినిధులు స్పందిస్తూ, రెండు కాంక్రీటు సమ్మేళనాలు నిర్మాణానికి అనువుగానే ఉన్నాయని పేర్కొన్నారు. విదేశీ నిపుణులు వారు ఎందుకు టీ–16 వైపు మొగ్గు చూపుతున్నారో ఒక్కొక్కరు తమ అభిప్రాయాలు వివరించారు. కేవలం సీఎస్ఎంఆర్ఎస్ నిపుణులు మినహా మిగిలిన వారంతా టీ–16 సమ్మేళనమే మంచిదని అభిప్రాయపడ్డారు. దీంతో పాటు డయాఫ్రం వాల్ ట్రెంచి స్థిరత్వంపై చర్చ సాగింది. మరోపక్క డయాఫ్రం వాల్ నిర్మాణంలో వినియోగించాల్సి కాంక్రీటు సమ్మేళనాలపై తిరుపతి ఐఐటీ నిపుణులు ఇప్పటికే అధ్యయనం చేసి నివేదికలు సమర్పించారు. గతంలో నిర్మించిన డి.వాల్‌లో వాడిన సమ్మేళనంతో పాటు మరో రెండు రకాలపై అధ్యయన ఫలితాలను విదేశీ నిపుణులు చార్లెస్ రిచర్డ్ డొన్నెల్లీ, డగ్లస్ హించ్‌బెర్గర్ బ్రియాన్ పాల్, డి.సిస్కోలకు పంపించారు. కేంద్ర సంస్థలు డీడబ్ల్యూసీ పోలవరం అథారిటీకి కూడా అందించారు. కేంద్ర జలవనరుల పార్లమెంటరీ కమిటీ శనివారం పోలవరం ప్రాజెక్టును సందర్శిం చనుంది. ఛైర్మన్ రాజీవ్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలోని 15 మంది ఎంపీలతో పాటు మరో 27 మంది అధికారులు, సహాయకులు వస్తున్నందున జలవనరుల శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో పీపీఏ సభ్యుల పర్యవేక్షణలో వారంతా శుక్రవారం సాయంత్రానికి రాజమహేంద్రవరానికి చేరుకుంటారు. శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ప్రాజెక్టులో పనులను పరిశీలిస్తారు. విదేశీ నిపుణులు ఆయా దేశాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొ న్నారు. పోలవరం అథారిటీ సభ్య కార్యదర్శి రఘురామ్, చీఫ్ ఇంజినీరు రాజీవ్‌కుమార్ కేంద్ర జలసంఘం డిజైన్ అండ్ రీసెర్చి సభ్యులు, డైరెక్టర్లు, సీఎస్ఎంఆర్ఎస్ సభ్యులు, బావర్ కంపెనీ, ఆఫ్రి డిజైన్ కన్సల్టెన్సీ తిరుపతి ఐఐటీ నిపుణులు పాల్గొన్నారు.

# అమరావతికి సాటిలేదు..

>> ల్యాడ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం. టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారు. అవినీతికి పాల్పడ్డవారిని వదలిపెట్టం. అమాయకుల్ని కాపాడతాం. 7 నెలల్లో రాష్ట్రంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి పనులు ప్రారంభిస్తున్నాం. తద్వారా 4 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తాం. ఇది స్వయం ఆధారిత ప్రాజెక్టు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశాం. అది పూర్తయితే గుంటూరు, అమరావతి పట్టణాలు కలిసిపోతాయి. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాం. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తున్నాయి. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చుతాం. వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్‌ను గతంలో గుంటూరులో ఏర్పాటు చేశాం. అది బ్రహ్మాండంగా పని చేస్తోంది. ఇక ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాం ధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అభివృద్ధి, సుపరిపాలన ప్రభుత్వం చేస్తుంది. వాటిని మీరు ముందుకు తీసుకెళ్లాలి. నిర్మాణ రంగంలో మన రాష్ట్రాన్ని మించిన పాలసీ ఉండదు. వీలైనన్ని నిబంధనలు సరళతరం చేశాం. రాబోయే రెండు నెల్లలో డ్యాష్ బోర్డు తెస్తాం. మీరు తెచ్చిన వినతులను త్వరలోనే పరిష్కరిస్తాం. అనుమతులు ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకుంటాం. మీరు కూడా ఎక్కడా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడకుండా ఉండాలి. ఇప్పటిదాకా నిదానించిన నిర్మాణరంగాన్ని నిలబెడుతున్నాం.. ఇంకా మీరే నడవాలి.. పరుగెత్తాలి. గతాన్ని మర్చిపోండి. నిర్మాణ రంగంలోనూ నూతన ఆవిష్కరణలు వచ్చాయి. వాటిని ఉపయోగించుకుంటే రూ.500 సంపాదించేవాళ్లు రూ.1,500 సంపాదించవచ్చు.బిల్డ్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐదేళ్ల విధ్వంస పాలనలో పడకేసిన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందుకే ఈ స్దిరాస్ది సంస్ద ప్రారంభ కార్యక్రమానికి వచ్చా. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మళ్లీ ఊపు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాణం రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చేవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారిస్తాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. 7 నెలల క్రితం వరకూ నిర్వీర్యమైన రాష్ట్రాన్ని చూశాం. అన్ని వ్యవస్థలు పతనమయ్యాయి. నిర్మాణ రంగమైతే గత ఐదేళ్లు అడ్రస్ లేకుండా పోయింది. అందుకే ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చాం.

**ఏపీలో భవన నిర్మాణాల అనుమతులకు నిబంధనలు సులబతరం...ఉత్తర్వులు జారీ:** ఏపీలో భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులు నిబంధనలు సులభతరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ - 2017 ఏపీ ల్యాండ్ డెవలప్‌మెంట్ రూల్స్–2017 లో సవరణలు చేస్తూ వేర్వేరుగా జీవోలు జారీ అయ్యాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో ప్రభుత్వం మార్పులు చేసింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా చేసేందుకు కీలక సంస్కరణలతో ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. లేఅవుట్లలో రోడ్లకు గతంలో ఉన్న 12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదించారు. 500 చ.మీ. పైబడిన స్థలాల్లో నిర్మాణాన్ని సెల్లారుకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ బాండ్ల జారీలో కమిటీలో రెవెన్యూ,సబ్ రిజిస్ట్రార్‌లను తొలగించారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాంక్ నిబంధనల్లో ప్రభుత్వం మార్పులు చేసింది.సంక్రాంతికానుకగా బిల్డర్లు, డెవలపర్లు ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనాల్లో మార్పులు చేస్తూ జీవోలు జారీ అయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు.

# మంటల్లో అమెరికా

## రెండు రాష్ట్రాల్లో మొదలై వ్యాపిస్తున్న కార్చిచ్చు

## లాస్‌ఏంజెల్‌స, కాలిఫోర్నియాలో భారీ నష్టం

## పదికి పెరిగిన మృతులు



కాలిఫోర్నియా కార్చిచ్చులో దగ్ధమవుతున్న వాహనాలు

**లాస్‌ఏంజెల్స్, జనవరి 10:** అమెరికాలోని లాస్ ఏంజెల్స్, కాలిఫోర్నియా రాష్ట్రాల్లో కొనసాగుతున్న కార్చిచ్చుకు భారీనష్టం వాటిల్లుతోంది. పొగ, మంటలు అంతరిక్షంలోని ఉపగ్రహాలకు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. పూర్తిగా కాలి బూడిద అయిన గృహాలతో ఈప్రదేశం మరుభూమిని తలపిస్తోంది. తాజాగా మృతుల సంఖ్య పెరిగి పదికి చేరింది లాస్‌ఏంజెల్స్ కౌంటీ మెడికల్ ఎగ్జామినర్ గణాంకాలను వివరిస్తూ మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. మాక్సర్ సంస్థ విడుదలచేసిన శాటిలైట్ చిత్రాల్లో పాలిసాడ్స్ ఫైర్, ఎటన్‌ఫైర్ సృష్టించిన భీభత్సాన్ని కళ్లకు కట్టాయి. దహనమైన ప్రదేశాలను ఫోటోల్లోప్రత్యేకమైన రంగులో కనిపించేటట్లు ఈసంస్థ రూపొందించింది. చెట్లు,చేమలు ఈ చిరతాల్లో ఎరుపురంగులోకనిపించాయి. నలుపురంగులో దగ్ధం అయిన ప్రాంతాలు కనిపిస్తున్నాయి. మంటలకు కాలిపోయిన దగ్ధమైన ప్రాంతాలు కూడా కనిపించాయి. పాలిసాడ్స్, ఎటన్‌ఫైర్‌లు కలిపి మొత్తం 34 వేల ఎకరాలను కాల్చి బూడి దచేసాయి. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ కారణంగానే అపారనష్టం వాటిల్లిందని కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విమర్శించారు. ఒకచిన్నచేపను కాపాడేందుకు దక్షిణ కాలిఫోర్నియాకు నీటిసరఫరాను తగ్గించి తీవ్రనష్టానికి కారణమయ్యారని ట్రంప్ ఆరోపించారు. న్యూసమ్ రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. తాజాగా ఎలాన్ మస్క్ కూడా ట్రంప్ ఆరోపణల్లో వాస్తవం ఉందన్నట్లు పరోక్ష వ్యాఖ్యలుచేసారు. 2019లో కాలిఫోర్నియాలో అటవీనిర్వహణ విషయంలో న్యాసమ్‌ను ట్రంప్ తప్పుపట్టారు. ఆయన తనను కలిసినపుడు అటవీభూముల్లో ఎండిపోయిన ఆకులు వంటివి తొలగించి శుభ్రంచేయించాలని సూచించారు. ఏటా కాలిఫోర్నియాలో కార్చిచ్చులు వ్యాపించడం ఆయన ఫెడరల్ ప్రభుత్వం వద్దకు నిధులకోసం రావడం షరామామూలయిందని విమర్శించారు. ఇక అది ఎంతమాత్రం అనుమతించమని అన్నారు. ఎటిఎం కార్డుసైజులో ఉండే అరుదైన పప్ ఫిష్ అనే చేపను రక్షించేందుకు కొన్నేళ్లనుంచి కాలిఫోర్నియాకు నీటిసరఫరాలో కోతలు విధించారు. ఈ చేప సంరక్షణ కారణంగా దాదాపు లక్షల ఎకరాల్లో రైతుల పంటలు కూడా ప్రభావితం అవుతున్నాయి. హాలీవుడ్‌సైన్‌కు కూడా ప్రమాదం వచ్చినందన్న వార్తలు వచ్చాయికానీ ఫ్యాక్ట్‌చెక్‌సంస్థ ఒకటి అవేమీ నిజం కాదని తేల్చింది. 8వ తేదీ హాలీవుడ్ హిల్స్‌లో మంటలు వచ్చాయి. తొమ్మిదవ తేదీ ఇవి హాలీవుడ్‌సైన్‌సమీపానికి చేరాయి. కానీ వీటిని అగ్నిమాపకశాఖ ఆర్పివేసింది. ప్రస్తుతానికి హాలీవుడ్‌సైన్ సజావుగానే ఉందని ట్రస్ట్‌ఛైర్మన్ జెఫ్‌జెర్రీనామ్ అన్నారు.

# సంక్రాంతికి 1370 ప్రత్యేక బస్సులు

>> సూచించారు. అవసరమైతే పోలీసు వారి సహకారంతో ప్రవేటు వాహన దారుల దోపిడిని నివారించి ప్రయాణికులకు న్యాయం చేయాలన్నారు. ప్రయాణికుల లగేజిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, బస్ స్టేషన్‌ల వద్ద ఆర్టీసీ కానిస్టేబుళ్లని పెంచి భద్రత పెంచాలన్నారు. డ్రైవర్లు క్రమశిక్షణతో విధులు నిర్వహించేలా వారికి తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుని వారిని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శీతకాలం సమయంలో పొగ మంచు కారణంగా డ్రైవర్లు రోడ్డుని గమనిస్తూ ప్రమాదాలు జరగకుండా బస్సులని నడిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రయాణికుల రద్దీనీ బట్టి అవపరమైన యెడల అద్దె బస్సులని అదనపు ట్రిప్పులు పెంచి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. రవాణా, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో బస్సులను నడపాలన్నారు. 20వ తేదీ వరకు హైదరా బాద్‌కి 621 బస్సులు, రాజమండ్రికి 235 బస్సులు, విశాఖపట్నంకు 122, బెంగుళూరుకు 37, చెన్నైకు 27, ఇతర ప్రాంతాలకు 328 బస్సులతో కలిపి మొత్తం 1370 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఏపిఎస్‌ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తెలిపారు.

**వారం - వర్జ్యం**

తేది : 11-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి ఉ.8.22
రోహిణి మ.12.28
వర్జ్యం : సా.5.49-7.21
దు.ఉ.6.48-8.21
రాహుకాలం – ఉ.9.00-10.30

**వార్తాఫలం**

**మేషం:** సహోద్యోగులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. షేర్లు క్రయ విక్రయాలలో అనుకూలం.

**వృషభం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితిలలో అనుకూలమైన మార్పులు గోచరిస్తున్నాయి. సన్నిహిత వర్గం మరింత చేరువ అవుతుంది.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు కలిగించవచ్చు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**సింహం:** పట్టుదలతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. ఆలోచనలు మాత్రం స్థిరంగా ఉండవు.

**కన్య:** కొత్త వస్తువులు, గృహం, స్థలం కొనుగోలు యత్నాలు వాయిదా వేస్తారు. రుణఒత్తిడులు ఉంటాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు తప్పవు. పండితులు, ప్రముఖులను కలుస్తారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు అంతంతమాత్రంగా ఉంటాయి. కీలక నిర్ణయాలపై ఆచితూచి వ్యవహరించండి.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు ఏర్పడినా ముందుకు సాగి అధిగమిస్తారు. శుభకార్యాలు సానుకూలపడతాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా ఋణాలు చేయాల్సి ఉంటుంది. పనులు పూర్తి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు కొంతమేరకు పరిష్కారం కాగలవు. వాహనాల విషయంలో జాగ్రత్త.

**మీనం:** ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. సోదరుల కలయిక.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైద్య సేవలలోకి మరో 8వేలమంది

>> శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘమైన సమీక్ష చేసి పలు ఆదేశాలు జారీ చేశారు. పలు కేటగిరీల్లో మంజూరైన పోస్టులు, సిబ్బంది లభ్యతను సమీక్షించి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు 7 నుంచి 8 వేల సిబ్బంది నియామకానికి అవకాశాలున్నందున ఆమేరకు ప్రాధాన్యతల ఆధారంగా తక్షణమే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ఆయా పథకాల అమలుకు సంబంధించి నిరంతరం ప్రజలకు సమాచారాన్ని అందించే బాధ్యత సంబంధిత శాఖాధిపతులదని మంత్రి స్పష్టం చేశారు. సిబ్బంది లభ్యత గురించి మాట్లాడుతూ...వైద్య, ఆరోగ్య శాఖ కింద ప్రధాన విభాగాల్లో మొత్తం 1,01,125 పోస్టులు మంజూరై ఉండగా, ప్రస్తుతం వివిధ కేటగిరీల్లో 26,263 ఖాళీలున్నాయని మంత్రి వెల్లడించారు. ఈమేరకు మొత్తం మంజూరైన సిబ్బందిలో 25.97 శాతం కొరత ఉందన్నారు. ఈ వివరాలు...."జీరో వేకెన్సీ" కింద ఆరోగ్య శాఖలో ఎటువంటి ఖాళీలు లేకుండా సిబ్బందిని నియమించామని గత ప్రభుత్వాధినేతలు చేసుకుంటున్న ప్రచారంలో డొల్లతనాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. డాక్టర్ల కొరత 21.41 శాతం ఉందని, ఇతర పేరా మెడికల్ మరియు సహాయక సిబ్బంది కొరత 26.78 శాతముందని మంత్రి వివరించారు. ప్రభుత్వ బోధానాసుపత్రుల్లో సిబ్బంది కొరత 37.04 శాతం ఉండగా, ప్రాథమిక వైద్య సేవలందించే ఆసుపత్రుల్లో ఇది 28.96 శాతం ఉందని, ప్రాంతీయ మరియు జిల్లా ఆసుపత్రుల్లో 14.51 శాతం కొరత ఉందని, ఆయుర్వేద, హోమియోపతి మరియు యునాని ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత అత్యధికంగా 63.40 శాతముందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం హోమియోపతి, ఆయుర్వేద, యునాని వైద్యాల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. .టి.కృష్ణబాబు ఖాళీగా చూపబడిన మొత్తం పోస్టుల్లో కొన్నింటిని రద్దుచేసి సమకాలీన అవసరాల కోసం కొత్త పోస్టుల్ని కల్పించడం జరిగిందని, మరికొన్ని పోస్టుల్ని పదోన్నతుల ఆధారంగా భర్తీ చేయాల్సి ఉంటుందని వివరించారు. సిబ్బంది కొరతను సమగ్రంగా సమీక్షించి ప్రాధాన్యతల ఆధారంగా ఏడెనిమిది వేల పోస్టుల భర్తీకి ప్రణాళిక రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. తరచుగా మంచి నీరు, కీటక జనిత వ్యాధులు ప్రబలడం, ప్రస్తుత జీవన అలవాట్ల ఆధారంగా భారీ స్థాయిలో మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి అసంక్రమిక( నాన్ కమ్యునకబుల్) వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో శుభ్రత, సరైన జీవన విధానం మరియు ఆహారం విషయాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కల్పించడానికి ప్రభావవంతమైన ప్రచార కార్యక్రమాన్ని తక్షణమే రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారుగత ఏడు నెలలుగా వివిధ స్థాయిల్లో వైద్య సిబ్బంది పనితీరును వివరించి కథ నడిస్తే చాలు అన్న వైఖరిని విడనాడి కొత్త ఆలోచనలతో వివిధ పథకాల కింద ప్రజలకందించే వైద్య సేవల నాణ్యతను పెంచి జవాబుదారీతనంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచరించారు. ప్రతి నూతన ప్రభుత్వానికీ లభించే ఆరేడు నెలల హనీమూన్ కాలం ముగిసిందని, ఇకనుండి వైద్య సిబ్బంది పనితీరు, ఫలితాలకు సంబంధించి క్రమానుగతంగా సమీక్షించి ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం, సంబంధిత మంత్రులు మరియు సిబ్బంది ప్రజలకు జవాబు చెప్పుకోవాలని, ఈ సమిష్టి బాధ్యతను వైద్య సిబ్బంది గుర్తించాలని సూచించారు. వివిధ పథకాల అమలు, ఫలితాల్ని సమీక్షించడానికి వీలుగా నెలవారీ నివేదికల్ని సమర్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. . మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ అసంక్రమిక వ్యాధుల బారిన ప్రజలు పడకుండా ఉండేందుకు సమాజంలోని ప్రతిష్టాత్మకమైన వ్యక్తులు, సంస్థల సేవల్ని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.ఏపీ సచివాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వైద్య,ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ మరియు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ వర్చువల్ గా పాల్గొన్నారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ మరియు ఎపిఎంఎస్ ఐడిసి ఎం.డి డాక్టర్ ఎ.సిరి, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

11-01Pg3exHMNWJQEPL.qxd OK:11-01Pg3exHMNWJQEPL.qxd 1/1/02 8:28 AM Page 1



# గేమ్‌ఛేంజర్ ఘటనలో ఇద్దరు మరణించిన ప్రాంతాన్ని పరిశీలించిన డిసిఎం పవన్



జనవరి 10, ప్రభాతవార్త జిల్లాలో పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కడియం మండలం వేమగిరిలో గేమ్ చేంజర్ సినిమా ముందస్తు విడుదల కార్యక్రమానికి హాజరై తిరిగి ఇంటికి వెళుతుండగా ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని, ఎస్టీ రాజపురంలో కల్వర్టు నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. కాకినాడ జిల్లాకు చెందిన చరణ్, మణికంఠ ప్రమాదానికి గురై రంగంపేట మండలం కార్గిల్ ఎదురుగా ఎడిబి రోడ్డు మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రమాదం కారణాలను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్, ఎస్పీ విక్రాంత్ పటేల్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎడిబి రహదారి పనులను పరిశీలించి చాలా కాలంగా రహదారి పనులు చేయక పోవడం వలన ప్రమాదాలు జరుగుతు న్నాయని పవన్ కళ్యాణ్ దృష్టికి జిల్లా కలెక్టర్ తీసుకుని వెళ్ళారు. దీనిలో ఎడిబి రోడ్డు రహదారి విస్తరణ పనులు రూట్ మ్యాప్ తో జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీ సామర్లకోట రాజానగరం ప్రధానంగా నాలుగు వరుసల రహదారి అభివృద్ధి 30 కిలో మీటర్ల లలో 16.29 కీ మి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉందని తెలిపారు. దీని కోసం రూ.189 కోట్ల 87 లక్షల ప్రాజెక్ట్ అంచనాతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. 2017 పనులు అనుమతించగా 2018 లో అక్టోబరు నెలలో పనులు చేపట్టారన్నారు. వీటిని 2021ఫిబ్రవరి లో పూర్తి చేయాలని అయితే పూర్తి కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్ట్ పనులను 2025 ఆగష్టు నాటికి పూర్తి చేసేలా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు వారు అనుమతి ఇవ్వడం జరిగిందని, సకాలంలో పనులు పూర్తి చేస్తామని కలెక్టరు ప్రశాంతి వివరించారు. ఇదేవిధంగా రాజానగరం మండలంలో రాజానగరం ట్రంఫెట్, కానవరం గ్రామాలు, రంగంపేట మండలం లో రంగంపేట , వడీసలేరు , కోటపాడు, పెద రాయవరం , ఎస్టీ రాజ పురం గ్రామాల పరిధిలో ప్రతిపాదించిన పనులు చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి వెంట జిల్లా కలెక్టర్ తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న రూట్ మ్యాప్ ప్రకటనలో గ్రామాల వారీగా పనుల పురోగతి వివరించడం జరిగింది. పరిహారం చెల్లింపుల కు చెందిన బిల్లులు అప్లోడ్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ళ ఉదయ్, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, డిఎస్పీ భవ్య కిశోర్, ఏపి రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు తదితరులు ఉన్నారు .



# పాడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## - మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. మద్దిపాడు గ్రామంలో రైతు మద్దా శివరామకృష్ణ నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమం భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాల్వలు, చెక్ డ్యామ్‌లు, పశువుల షెడ్డుల నిర్మాణం పనులను చేపట్టామన్నారు. ఈ క్రమంలో జిల్లాకు 1131 షెడ్డులు మంజూరు అయ్యాయని చెప్పారు. వీటిలో 1040 షెడ్డులు ప్రారంభించామని, 474 షెడ్డులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవి త్వరగా పూర్తి చేస్తామని, అవసరమైన వారికి కొత్త షెడ్డులను కూడా మంజూరు చేస్తామని ప్రకటించారు. రెండు పశువులు ఉన్న ...ు నాలుగు పశువులు ఉన్న ...ష్లు, ఆరు పశువులు ఉన్న ...ల విలువైన మినీ గోకులం షెడ్డులను 90శాతం రాయితీతో మూడు కేటగిరీలుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా కోళ్ళ, గొర్రెలు, మేకల సంఖ్యను బట్టి వాటి పెంపకందార్లకు కూడా 70శాతం రాయితీతో గోకులం షెడ్డులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులను ప్రోత్సహించి వారికి అవసరమైన షెడ్డుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సంక్రాంతి అంటేనే పశువుల పండుగ అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అందుకే సంక్రాంతిలోపే వీటిని అందుబాటులోకి తెచ్చే చర్యలలో భాగంగా ఈనెల 10,11,12వ తేదీలలో పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు చెప్పారు. పాడి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గతంలోనూ రైతులకు సైలేజ్ గడ్డిని అందించిందని ఆయన గుర్తు చేశారు. పశువుల షెడ్డులు నిర్మించుకునే స్థలం లేని వారికి వాటిని నిలిపి ఉంచేలా పశువుల హాస్టళ్లను ఏర్పాటు చేసే విషయాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. స్వయం శక్తితో ఎదిగేవారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం మద్దిపాడు గ్రామంలోని సైడు కాలువలు అవసరమైన వీధులను మంత్రి బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి అడకా స్వాములు, పశుసంవర్ధకశాఖ జేడీ బేబిరాణి, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, డీపీఓ వెంకట నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, తహశీల్దార్ సుజన్ కుమార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటినుండి ఆర్ద్రోత్సవాలు

ఇంద్రకీలాద్రి, జనవరి 10, ప్రభాతవార్త : దుర్గమ్మ ఆలయంలో ఈనెల 11 నుండి అనగా శనివారం నుండి 13వ తేదీ వరకు ఆర్ధ్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ వెల్లడించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ శివకామసుందరి నటరాజస్వామివార్ల ఉపాలయంలో ఆర్ధ్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ తెలిపారు. 12వ తేదీన లింగోద్భవ కాలంలో రాత్రి 9.30కు మహన్యాసం, అభిషేకాది సేవలు, నిర్వహిస్తామన్నారు. రాత్రి 7గంటలు శ్రీ శివకామసుందరి శ్రీ నటరాజస్వామివార్ల దివ్య కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. రాత్రి 11గంటలకు ఆర్ద్రోత్సవం (అభిషేకం, అన్నాభిషేకం) జరుగుతాయన్నారు. ఈనెల 13న ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం ఉత్సవర్లకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. 12వ తేదీన జరిగే కళ్యాణోత్సవంలో భక్తులు రు.1,116ల టికెట్టు పొంది పాల్గొనవచ్చన్నారు.

- దుర్గమ్మకు నృత్య నీరాజనం:

దుర్గమ్మవారికి శుక్రవారం కామారెడ్డికి చెందిన రంజిత్‌కుమార్, శైలజ ల శిష్యబృందం ఏకదంతాయ, అఖిలాండేశ్వరి, అయిగిరి నందిని నందిత, నవదుర్గానమోస్తుతే, శివాష్టకం, కాలభైరవాష్టకం, ఢమరుకం లను అద్భుతంగా నర్తించి దుర్గమ్మకు నీరాజనం సమర్పించారు. కళాకారులు హాసిని, అశ్విజా, సహస్ర, సహన, చైత్రిక, ఇందుప్రియ, ఐశ్వర్య, సుదీక్ష, హంసిని, లోహిత, భవ్య, నిత్య శాయి, దైవజ్ఞ, శాన్విత, స్వరిక, శ్లోక, హాసిని, రమ్యశ్రీ లు అందించిన నృత్యవైభవాన్ని భక్తులు ఆసాంతం వీక్షించి హర్షధ్వానాలతో అభినందించారు. అనంతరం కళాకారులకు దుర్గమ్మవారి ప్రసాదం, మెమొంటోలను డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు అందించి అభినందించారు.

# నేటి నుంచి సీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గా మధ్య ప్రత్యేక రైళ్లు

## - అదనంగా మరికొన్ని సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే,జనవరి 10,ప్రభాతవార్త ప్రస్తుతం సంక్రాంతి పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ రాయలసీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గా-బెంగళూరులతో పాటు మరికొన్ని సంక్రాంతి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11,12వ తేదీల్లో బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06520ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11,12,13వ తేదీల్లో గుల్బర్గా నుంచి ఉదయం 9.35గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమద్యలో యాలహంక, ధర్మవరం,అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయచూర్, క్రిష్ణ, యాద్గిర్,షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి. అరిసికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07232ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు అరిసికెర నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07233ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12వ తేదీన సాయంత్రం 7.05గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 1గంటకు అరిసికెర చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అరిసికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07234ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు అరిసికెర నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మద్యలో ఈ రైళ్లు లింగంపల్లి, వికారాబాద్, సేడం క్రిష్ణ, రాయచూరు,

మంత్రా లయం, ఆదోని, గుంతకల్లు, అనంత పురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, చిక్‌భ న్వార, తుముకూరు స్టేషన్‌లలో నిలుస్తాయి. వీటితో పాటు విశాఖపట్నం, చర్లపల్లి- విశాఖ పట్నంల మధ్య 16ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు వారు తెలిపారు.



క్షతగాత్రులను గౌరవ ప్రదంగా ఇంటికి పంపుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

### క్షతగాత్రులకు గౌరవ ప్రదంగా

# శ్రీవారి దర్శనం

## - అటు పిమ్మట సొంత ఇళ్లకు పంపిన కలెక్టర్


## - సిఎం చంద్రబాబు, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన క్షతగాత్రులు

తిరుపతి హెల్త్, జనవరి 10 ప్రభాతవార్త : నిన్నటి గురువారం పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు తిరుపతి తొక్కిసలాట ఘటన క్షతగాత్రులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గౌరవ ప్రదంగా శ్రీవారి వైకుంఠ ఏకాదశి దర్శన భాగ్యం కల్పించారు. అటు పిమ్మట వారిని బస్సుల ద్వారా వారి సొంత గ్రామాలకు పంపివేశారు. మిగిలిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అం దించి న యం అయి డిశ్చార్జ్ అయిన తర్వాత వారికి కూడా శ్రీవారి దర్శన భాగ్యం కల్పించి, ఇం టికి పంప డం జరుగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షతగాత్రులను వారి స్వగ్రామాలైనా విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కడప, తిరుపూర్, కోయంబత్తూర్‌లకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి మున్సిపల్ కమిషనర్ నారప్పరెడ్డి మౌర్యతో స్వయంగా వాహనాల దగ్గరకు వచ్చి బాధితుల బాగోగులను తెలుసుకున్నారు. మొత్తం మీద క్షతగాత్రులకు వైద్య సేవలను ప్రభుత్వమే సమకూరుస్తుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అంతే కాకుండా వారి కుటుంబ సభ్యులు అందరితో మాట్లాడి వారికి ధైర్యంగా ఉండాలని తెలిపారు. బస్సు ఏర్పాటుతో పాటు ఒక రెవెన్యూ అధికారిని పంపుతూ నాలుగు ఇన్నోవా వాహనాలను ఏర్పాటు చేసి క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పంపించారు.

# ఇక భవన నిర్మాణం సులభతరం - నిబంధనలు మారుస్తూ జిఒలు జారీ

## సంక్రాంతి కానుకగా డెవలపర్లు, బిల్డర్లు, రాష్ట్ర ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనలు మార్పులు: సిఎం చంద్రబాబు

విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి: భవన నిర్మాణ రంగానికి ఊతమిచ్చే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా చర్యలు తీసుకుంటుందని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. పురపాలకశాఖా మంత్రి పి,నారాయణతో కలిసి ఈ అంశంపై సీఎం చంద్రబాబు కీలక సమీక్షను నిర్వహించారు. చేసింది. ఎన్నికల సమయంలో చేసినట్లు చంద్రబాబు వివరించారు. భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ . ఇళ్లు, రియల్ ఎస్టేట్ రంగానికి ప్రధాన అవరోధంగా మారిన నిబంధనలను సడలించినట్లు తెలిపారు. భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులను మరింత సులభతరం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఏపీ బిల్డింగ్ రూల్స్ 2017, ఏపీ ల్యాండ్ డెవలప్‌మెంట్ రూల్స్ 2017లో సవరణలు చేస్తూ వేరువేరుగా జీవోలు ప్రభుత్వం జారీ చేసింది.



స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు చేశారు లో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశారు. లే అవుట్లలో రోడ్లకు గతంలో ఉన్న 12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ ప్రభుత్వం సవరణ చేసింది. 500 చదరపు మీటర్లు పైబడిన స్థలాల్లో నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ లు తొలగింపు చేశారు. స్టేట్, నేషనల్ హైవేని ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధన తొలగించారు. లకు సెట్ బ్యాక్ నిబంధనల్లో ప్రభుత్వం మార్పులు వీటితో పాటు మరిన్ని నిబంధనలు సరళతరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. రియల్ ఎస్టేట్ అసోసియేషనల ప్రతినిధులతో చర్చించి తుది నిబంధనలు జారీ చేశామన్నారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకుంటుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలు సంస్కరణలు చేసింది. 15 మీటర్ల కంటే ఎత్తైన బిల్డింగ్ లకు సంబంధించి లైసెన్సుడ్ లో పెడితే అనుమతి వచ్చినట్టే అని స్పష్టం చేశారు. ఈ ప్లాన్ లో ఎక్కడ డీవియేషన్లు ఉన్నా సదరు సర్వేయర్ లైసెన్సు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు పెట్టేలా సవరణ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. లేఅవుట్లలో ప్లాన్ అప్రూవల్ కోసం నుంచి నెలల తరబడి వేచి ఉండకూడదు.

# శేషవాహనంపై స్వామి: సింహవాహనంపై దేవేరి దర్శనం

శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పండగలకు నిలయ మైన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నెల నెలా ఒక్కొక్క ఉత్సవం నిర్వ హించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండగకు ముందు వచ్చే ఆరుద్రనక్షత్రంలో స్వామికి వేడి నీళ్ళ అభిషేకాలు, ముక్కోటి ఏకాదశి ఎంతో ప్రధానమైనది. ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి శుక్రవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జాము నుంచి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. శుక్రవారం కావటంతో పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, తెలుగురాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో అతిధులు హాజరయ్యారు. అయితే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని చక్కగా ముస్తాబులు చేశారు. విద్యుత్ దీపాలతో కళ్ళు జిగేలు మనిపించే విధంగా తీర్చి దిద్దారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేశారు. బోయిలు స్వామి అమ్మవార్లను మోసుకుంటూ వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ స్వామి వారిని బంగారు శేష వాహనంపై ప్రతిష్టించారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని బంగారు సింహవాహనంపై ప్రతిష్టించి మేళ తాళాలు మంగళవాయిద్యాలతో గ్రామంలో ఊరేగించారు. ఈ ఉత్సవానికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఆలయ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, దఫేదార్ భద్రయ్య వెంటరాగా గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హోంగార్డులు జీవా, సురేష్‌లు బందోబస్తును పర్యవేక్షించారు. 30వేల మంది దర్శనం: శ్రీకాళహస్తీశ్వరాలయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు అతిధులుమరో వైపు భక్త జనంతో భోళాశంకరుడు వరాలిచ్చాడు. అధికారులు అందిం చిన సమాచారంమేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం ఈ నేపథ్యంలో దేవాదాయశాఖ కొత్తగా విధించిన నిబంధన మేరకు రూ.200, రూ.50 ప్రవేశ టిక్కెట్లును సుమారు 4వేలమంది కొనుగోలు చేసి ప్రవేశించారు. కాగా రాహుకేతుదోషనివారణ పూజలు సుమారు 2500జరిగాయి. ఇక అభిషేకాలు 45, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 16 జరిగినట్లు వివరించారు.




# డా. ప్రభావతి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత




విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి: ఉపసభాపతి, ఒకప్పటి ఎంపీ కనుమూరు రఘురామ రాజుఉ పోలీసు కస్టడీ టార్చర్ కేసులో ప్రభావతికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ డా. ప్రభావతి ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సీఐడీ కస్టడీలో తనపై టార్చర్ జరిగిందని నగరంపాలెం పోలీసులకు రఘురామ ఫిర్యాదు చేశారు. రఘురామ ఫిర్యాదు మేరకు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. రఘురామకృష్ణరాజును సీఐడీ వేధించిన కేసులో ఏ5గా ప్రభావతి ఉన్నారు. ప్రభావతి ఆ నివేదికను మార్చి.. ఆయనకు ఎటువంటి గాయాలు అవలేదని నివేదిక ఇచ్చారని పోలీసులు అభియోగం మోపారు. ఇదే కేసులో అప్పట్లో ఇన్వెస్టిగేషన్ అధికారిగా ఉన్న విజయ్‌పాల్ బెయిల్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. అలాగే ఈ కేసులోనే అప్పట్లో రఘురామ కృష్ణం రాజు గుండెపై కూర్చుని పిడిగుద్దులు గుద్దారని, హత్యాయత్నానికి పాల్పడ్డారని గుడివాడకు చెందిన కామేపల్లి తులసిబాబును విచారణకు పిలిపించిన ఒంగోలు ఎస్పీ.. ఆపై ఆయనను అరెస్ట్ చేశారు.

ఈ కేసులో దర్యాప్తు అధికారిగా ఒంగోలు ఎస్పీ వ్యవహరిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి రఘురామ.. గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేయగా నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# ఉద్యోగ నోటిఫికేషన్ల పరీక్ష తేదీలు ప్రకటించిన ఎపిపిఎస్సీ

విజయవాడ జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి: ?రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షా తేదీలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఇటీవల ఎనిమిది రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ నోటిఫికేషన్లకు సంబంధించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షా తేదీలను తాజాగా ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి నరసింహమూర్తి ప్రకటన జారీ చేశారు. మెత్తం పరీక్షలను ఈ ఏడాది ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఏపీ టౌన్ ప్లానింగ్ కంట్రీ ప్లానింగ్ సర్వీస్ ఉద్యోగాలకు ఏప్రిల్ 28, 29 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. మెడికల్ అండ్ హెల్త్ సబార్డినేట్ సర్వీసుల్లో లైబ్రేరియన్ పోస్టులకు ఏప్రిల్ 27, 28 తారీకుల్లో పరీక్షలు నిర్వహించనున్నారు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ సర్వీసుకు సంబంధించి అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు ఏప్రిల్ 28, 30 తేదీల్లో పరీక్షలు ఉంటాయి. అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబిల్డ్ అండ్ సీనియర్ సిటిజన్స్ సర్వీసుకు ఏప్రిల్ 27, 28 తేదీల్లో, ఏపీ గ్రౌండ్ వాటర్ సర్వీస్ అసిస్టెంట్ కెమిస్ట్ పోస్టుకు ఏప్రిల్ 28, 29 తారీకుల్లో పరీక్షలు ఉండనున్నాయి.

అలాగే ఏపీ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ సర్వీసులో అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ పోస్టుకు ఏప్రిల్ 28న పరీక్షలు నిర్వహించనున్నారు. ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్ సర్వీసుకు సంబంధించి ఏఎస్ఓ పోస్టులకు ఏప్రిల్ 28, 29 తేదీల్లో పరీక్షలు ఉంటాయి. ఏపీ ఫిషరీ సర్వీసులో ఫిసరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ పోస్టుకు ఏప్రిల్ 28, 30 తేదీల్లో పరీక్షలు ఉండనున్నారు. ఈ మేరకు ఏపీపీఎస్సీ కార్యదర్శి నరసింహమూర్తి ప్రకటన జారీ చేశారు.

# నకిలీ పెన్షనర్లకు చెక్

## కొన్ని చోట్ల మృతుల పేర్లు సైతం తొలగించని వైనం

విజయవాడ.జనవరి10, ప్రభాతవార్తప్రతినిధి: లేని జబ్బులను అడ్డుపెట్టుకుని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పెన్షన్‌ను పొందుతున్న పలువురు నకిలీ లబ్దిదారులకు చెక్ పెట్టింది. పక్షవాతం, రోడ్డు ప్రమాద బాధితులకు చేతులు, కాళ్లు పడిపోవడం, దెబ్బతినడం సహజం. మంచానికే పరిమితమైన వీరికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు పింఛన్ అందిస్తోంది. వీరికి రెండేళ్లకోసారి రీఅసెస్‌మెంట్ చేయాలి. రాష్ట్రంలో ఇలాంటివారు దీర్ఘకాల వ్యాధి నుంచి కోలుకున్నప్పటకీ పింఛన్ ను యథావిధిగా పొందుతున్నారు. కొన్నిచోట్ల చనిపోయిన వారి పేర్లను తొలగించలేదు. 2010 నుంచి మంచానికి పరిమితమైన కేసులూ ఉన్నాయి. ఎక్కువ కాలం మంచంలోనే ఉంటే రోగుల కాళ్ల కండరాలు బలహీన పడతాయని, అదే విధంగా వీపు భాగంలో పుండ్లు పుడతాయని వైద్యులు తెలపారు. ఇలాంటి లక్షణాలను సులువుగా గుర్తించవచ్చని, వైద్యబృందాలు నిర్ధారణ పరీక్షలకు వెళ్లినప్పుడు కొందరు తమ ఇంట్లో నడుస్తూ కన్పించారని అన్నారు. పక్షవాతం, రోడ్డు, ఇతర ప్రమాద బాధితులు మందులతో కొన్నాళ్లకు సాధారణ స్థితికి వస్తారని, వీరికి రీ అసెస్‌మెంట్ చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ‸క్షవాతం, రోడ్డు ప్రమాద బాధితులకు చేతులు, కాళ్లు పడిపోవడం, దెబ్బతినడం సహజం. మంచానికే పరిమితమైన వీరికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు పింఛన్ అందిస్తోంది. వీరికి రెండేళ్లకోసారి రీఅసెస్‌మెంట్ చేయాలి. రాష్ట్రంలో ఇలాంటివారు దీర్ఘకాల వ్యాధి నుంచి కోలుకున్నప్పటకీ పింఛన్ ను యథావిధిగా పొందుతున్నారు. కొన్నిచోట్ల చనిపోయిన వారి పేర్లను తొలగించలేదు. 2010 నుంచి మంచానికి పరిమితమైన కేసులూ ఉన్నాయి. ఎక్కువ కాలం మంచంలోనే ఉంటే రోగుల కాళ్ల కండరాలు బలహీన పడతాయని, అదే విధంగా వీపు భాగంలో పుండ్లు పుడతాయని వైద్యులు తెలపారు. ఇలాంటి లక్షణాలను సులువుగా గుర్తించవచ్చని, వైద్యబృందాలు నిర్ధారణ పరీక్షలకు వెళ్లినప్పుడు కొందరు తమ ఇంట్లో నడుస్తూ కన్పించారని అన్నారు. పక్షవాతం, రోడ్డు, ఇతర ప్రమాద బాధితులు మందులతో కొన్నాళ్లకు సాధారణ స్థితికి వస్తారని, వీరికి రీఅసెస్‌మెంట్ చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు. పక్షవాతం, రోడ్డు ప్రమాద బాధితులకు చేతులు, కాళ్లు పడిపోవడం, దెబ్బతినడం సహజం. మంచానికే పరిమితమైన వీరికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు పింఛన్ అందిస్తోంది. వీరికి రెండేళ్లకోసారి రీ అసెస్‌మెంట్ చేయాలి. రాష్ట్రంలో ఇలాంటివారు దీర్ఘకాల వ్యాధి నుంచి కోలుకున్నప్పటకీ పింఛన్ ను యథావిధిగా పొందుతున్నారు. కొన్నిచోట్ల చనిపోయిన వారి పేర్లను తొలగించలేదు. 2010 నుంచి మంచానికి పరిమితమైన కేసులూ ఉన్నాయి. ఎక్కువ కాలం మంచంలోనే ఉంటే రోగుల కాళ్ల కండరాలు బలహీన పడతాయని, అదే విధంగా వీపు భాగంలో పుండ్లు పుడతాయని వైద్యులు తెలపారు. ఇలాంటి లక్షణాలను సులువుగా గుర్తించవచ్చని, వైద్యబృందాలు నిర్ధారణ పరీక్షలకు వెళ్లినప్పుడు కొందరు తమ ఇంట్లో నడుస్తూ కన్పించారని అన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VISAKHAPATNAM
Tender Notice No: 2/2024-25/SE(MECH)/EE(MECH)/DB-II/GVMC DT:10.01.2025
Number of Works: 1, Value of Works: Rs.191.15 Crores
Tender Opening Date: 11.01.2025, Closing Date: 31.01.2025
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o. the EE (Mech) Cell: 9966333342
Note: For any other details required in respect of above Tender Notice, please contact E.E (MECH) @ www.tender.apeprocurement.gov.in website
Sd/- Commissioner, GVMC, Visakhapatnam

వార్త

ఇరవయ్యేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించేవారే యువకులు.

-జార్జ్ వాషింగ్టన్

# కోడి పందాలు

సంక్రాంతివేళ కోడి పందాలకు షరా మామూలే! విశేష ప్రాముఖ్యత ఉంది.అది గ్రామీణ సంప్రదాయానికి ఆటపట్టు. తెలుగు రాష్ట్రాలలో కోడి పందాలు గ్రామీణ సంప్రదాయ మనికకరంటే, ఆ సందర్భంగా జరిగే జూదపు వ్యవహారం చట్టవిరుద్ధమని మరొకరంటారు. ఇలా అనే రెండు వర్గాల వాదనలనూ కాదనలేం. అలా అని ఏ విధంగానూ ఆపలేం. సంక్రాంతి బరిలో కోడి పందాలంటే అదో ఉత్సాహం. ఇలా ఊరికే ఉత్సాహాన్ని ఎవరూ ఆపలేమని ఏనాడో నిర్ధారణ అయిపోయింది. దానిఉనికి కోల్పోకుండా తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుతున్న గ్రామీణ ప్రజానీకానికి కృతజ్ఞతలు చెప్పకుండా ఉండలేము. ప్రధానంగా ఒకప్పుడు గోదావరితీర ప్రాంత ప్రజలకుసంక్రాంతి వేళ ఇది ఓ ఆటవిడుపు సంప్రదా యంగా ఉండేది. కాగా ఇప్పుడు దాదాపు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలకూ విస్తరించింది. గత చరిత్ర చూస్తే 'పందెంకోళ్ల' ఆట కట్టించడం ఎవరికీ వీలుకాలేదు. ప్రభుత్వంలో పాలకులెవరున్నా వాటిని తాము ప్రోత్సహించేది లేదని గట్టిగా చెప్పడమో పోలీసువారి ద్వారా హెచ్చరికలు జారీ చేయడమో తప్ప ఏవిధంగానూ కోడిపందాలు జరుగకుండా నిరోధించలేని పరిస్థితి. ఇదొక సంప్రదాయంలాకాక 'జూద' వ్యసనాన్ని ప్రోత్సహించే విధంగా ఉంటుందని అభియోగాలు, అనుమానాలు తలెత్తినప్పుడల్లా ధర్మాసనాల జోక్యమూ తప్పటం లేదు. ఇదంతా షరామామూలే. ఈ యేడాది ఇంతవరకు తెలుగు రాష్ట్రాలలో తమ పందెం బరులను ముస్తాబు చేసుకుంటున్నారు. అసలు సిసలు కోళ్లను 'పందెం'లోకి పంపాలంటే వాటి పోషణ ఆషామాషీకాదు. వాటిని పోషించడమూ, పందానికి తయారు చేయడానికి ఏ కుక్కుటశాస్త్రమూ అక్కర్లేదు. గ్రామీణులకు వెన్నతో పెట్టిన విద్య. తెలుగునాట ఏగ్రామానికి వెళ్లినా, పందెపు కోళ్ల రెక్కల చప్పుడు వినిపిస్తుంది. సంక్రాంతి తిరునాళ్లంతా ఇదే ముచ్చట. పందెగాళ్ల చేతిలో ఆప్యాయంగా ఒదిగిపోయిన కోళ్లను చూస్తే నిజంగానే ముచ్చటేస్తుంది. సంక్రాంతి వేళ హరిదాసుల కీర్తనలు, భోగి మంటల స్వాగతంతోపాటు పందెంకోళ్ల పిలుపులు మనల్ని అలరిబస్తుంటాయి. ఆనక అవే కోళ్లు పందెం బరిలోకి దిగి నువ్వా!నేనా అని పోటీపడితే దాని పౌరుషాన్ని చూసి ఎగిరిగంతేయడమే గ్రామీణ రైతులకు ఆనందాన్నిస్తుంది. అదో క్రీడేతప్ప. ఆటవిక వ్యవహారం కాదని గ్రామవాసులు నమ్మబట్టే కోడి పందాలకు ఇప్పటికీ ఆదరణ ఉంది. పందెం బరిలో దిగాక ఎదురొచ్చే కోడిపై ఎత్తుకు ఎగిరి తన్నడం పందెంకోడి నైజం. పందెం కోళ్లుగా డేగ, పచ్చకాకి, సితువా వంటి జాతులను ఇందుకోసం వినియోగిస్తారు. నిజానికి కోడి పందాలు ప్రాచీన కాలం నాటి సంప్రదాయమే. కానీ ఇప్పుడది ఆధునికత సంతరించుకొంది. ఈ క్రీడలో ప్రాణనష్టమేదీ ఉండదు.


కానీ పందెంలో పాల్గొన్నవారు కోట్లాది రూపాయలు పందెంకాస్తారు. పందెం సొమ్ము జమ చేయడంలో కూడా వారిలో ఎలాంటి తిరకాసు ఉండదు. 'మాటంటే మాటే'. కానీ కోట్లాది రూపాయలు చేతులు మారే ఈ ఆటలో ఓడిన వారు ఆస్తులు కోల్పోయిన సందర్భాలు తారసపడుతుంటాయి. ఆయేటికాయేడు పందెం నిబంధనలు మారినా పందెం సొమ్ము పెరుగుతుండడమే ఇక్కడ అభ్యంతరకరంగా చెబుతుంటారు. పందెం ఓడిన వాడు కాని, గెలిచినవాడు కాని ఈ ఆటపై ఎలాంటి ఆరోపణలు చేసిన సందర్భాలు లేవనే చెప్పాలి. కనుక ఎవరినీ నిందించలేం. పందెం బరిలున్నచోట మట్కా, జూదాలు, పందాలుపై పందాలు ఉంటాయి. ప్రపంచ దేశాల్లో సైతం అనాది కాలంనాటి ఇలాంటి పోటీలకు అడ్డుకట్ట వేయడం సాధ్యంకాలేదు. గోదావరిజిల్లాల్లో ప్రధానంగా కోనసీమలో కొబ్బరిచెట్ల నడుమ బరులు ఏర్పాటవుతుంటాయి. ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులు కూడా పాల్గొనడం పందాలాడడం ప్రత్యేకత. సంక్రాంతి బరిలోకి తమ కోడి పుంజును దింపాలంటే దాదాపు ఆరు నెలల నుంచే జాతి కోళ్లను మచ్చిక చేసుకొని దానిపై లక్షలాది రూపాయలు పెట్టుబడిపెడ్తారు. వాటిని పందెంకోళ్లుగా మార్చే ప్రక్రియలో పందెగాళ్ల ఎన్నోతిప్పలు పడాల్సివస్తుంది. సాధారణంగా తీసుకునే ఆహారానికి రెట్టింపు ఆహారాన్ని తినిపించాలి. దీనికే భారీఎత్తున ఖర్చవుతుంది. ఒక్కో కోడికి లక్ష రూపాయలు ఖర్చవుతుంది. కోడి పుంజుల ఎంపికలో యజమానులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్రత్యేక మేతగా జీడిపప్పు, బాదం,పిస్తాలను ఆహారంగా ఇస్తారు. కొత్తగా విదేశీ పుంజులనుకూడా బరిలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతికి యువజన చైతన్యం చేకూర్చే కబాడీ, ఖోఖో వంటి ఆటలకు ప్రాధాన్యముంటుంది. కోడి పందాల్లో కొత్త పోకడలు రాకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లున్నా గుండాట,పేకాట,మూడు ముక్కలాట వంటి ఆటలు దారితప్పకుండా పోలీసు నిఘా ఏర్పాటుతో పందెగాళ్లకు అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. చట్టబద్ధత ఏదీలేకున్నా తెలుగునాట ఆబాలగోపాలం పందెం బరిలకు ఒకసారైనా వెళ్లి వద్దా మన్న ఉత్సుకత ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా మహిళలు కూడా పందెంబరులకు వచ్చి గోదాలోకి దిగుతున్నారు. పందాలు కట్టారంటే ఎవరైనాసరే అక్కడికక్కడే సెటిల్‌మెంట్ జరిగిపోతుంది. కనుక ఎలాంటి గొడవలుండవు. తెలుగురాష్ట్రాల్లో ఈ యేడాది కోడిపందాలు దాదాపు 400 కోట్ల రూపాయలమేరకు జరుగుతాయని అంచనా. ఈ నేపథ్యంలో అనుమతులు, నిబంధనలు పెడుతూ వాటిని ఆచరించలేని వారి మీద నియంత్రణ చర్యలు తీసుకుంటూ ఆపైన నిబంధనల ఉల్లంఘన పేరిట కేసులు పెట్టే కన్నా పోలీసులు సంయమనం పాటిస్తే మంచిది.

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



రవీంద్రనాథ్ ఠాగూర్

స్నేహంపై ఆధారపడ్డ వ్యాపారం కన్నా వ్యాపారపరంగా ఏర్పడ్డ స్నేహమే మంచిది.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



### పునరావృతం కాకూడదు

జనవరి 8న తిరుపతి పుణ్యక్షేత్రంలో తొలిసారిగా టికెట్ టోకెన్ల కోసంభక్తులు పరుగులుపెడుతుండగా సంభవించినతొక్కిసలాటలో ఆరుగురు మరణించడం విచారకరం. వీరు నిజంగా భక్తులా?ముమ్మాటికీ కాదు. భక్తులే అయితే సంపూర్ణ క్రమశిక్షణను పాటిస్తారు. వీరి నిర్లక్ష్యం వల్ల మరణాలుజరిగితే వెంటనే దేవస్థానం వారిని, పోలీసులను, ప్రభుత్వాన్ని ఆడిపోస్తారు. ఎందెందు వెతికినా అందందే గలదనికదా మనవేదాలు,ఇతిహాసాలు, పురాణాలు అంతిమంగా బోధించేవి.అందరికి అన్నీతెలుసు. అయినా మనం మూర్ఖత్వాన్ని వీడం. అదే మన దౌర్బల్యం. పుణ్య తిథులలో దైవదర్శనం చేసుకోవాలనుకోవడంలో తప్పు లేదు.రేపుఘనంగా జరగబోయే మహా కుంభమేళ ప్రశాంతంగా ఏ ప్రమాదాలు జరగకుండా ముగియాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ట్రాఫిక్ సమస్యలను తీర్చాలి

శేరిలింగంపల్లి మండలం,గోపనపల్లితండానుండి వట్టినాగులపల్లి వెళ్లే మార్గంలో ఎన్‌టిఆర్ నగర్ చౌరస్తాలో ప్రతి రోజు ఉదయం 7.0గంనుండి 11గం వరకు ట్రాఫిక్ ఇబ్బంది గా మారింది. ప్రతిరోజు పనికోసం ఎదురుచూసే అడ్డా కూలీలతో ప్రధాన రహదారి నిండిపోయి, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. ఈ మార్గం గుండా ప్రతిరోజు ఉదయం 8 గం నుండి 11గం వరకు ఎందరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులు, ఓఆర్ఆర్ ద్వారా విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు, వివిధ పాఠశాలలు, కళాశాలల బస్సులు, ఇతర అత్యవసర పనులపైవెళ్లేవారు ప్రయాణంచేస్తారు.ఎన్‌టిఆర్‌నగర్‌చౌరస్తా దాటటానికి సుమారు10ని. నుండి15ని. సమయం పడుతున్నది. విషయంలో హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీస్ విభాగం తగిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్‌విఆర్. కృష్ణ ప్రసాద్ , గోపనపల్లి

### సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం

చిన్నారులే ఏజాతికైనా జాతిసంపద. అటువంటి చిన్నారుల కోసం ఆస్ట్రేలియా గట్టి నిర్ణయమే తీసుకుంది. 16 ఏళ్ల లోపుపిల్లలకు సోషల్‌మీడియా నిషేధించాలని సంకల్పించింది. విద్యార్థులు రోజూ గంటలకొద్దీ కాలాన్ని సోషల్ మీడియా వేదికలపై గడుపుతున్నారు. ఈప్రభావం విద్యార్థుల చదువులపైనే కాక ఆరోగ్యంపై కూడా పడుతుంది.

-సి. చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా

### ప్రీ రిలీజ్ ఈవెంట్స్‌ని ఓ.టీ.టీకి ఇస్తే?

ఒక అభిమానికి సినిమాపై అభిమానం కంటే తన జీవితం, తన కుటుంబం ముఖ్యం. ఈ మధ్యన మన తెలుగు సినిమాల ప్రీరిలీజ్ ఈవెంట్లలలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఈవెంట్స్‌కి వెళ్లినప్పుడో లేక వచ్చేటప్పుడో అభిమానులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఆతర్వాత ఆ హీరోగానీ, నిర్మాతగానీ బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వటం పరిపాటిగా జరుగుతుంది. అందుకే ఈ సినిమాల ప్రీ రిలీజ్ ఈవెంట్స్‌ని కూడా టాక్ షోలవలే చీఫ్ గెస్ట్‌లతో ముందే షూట్ చేసి ఓ.టీ.టీల్లో రిలీజ్ చెయ్యండి. దీని ద్వారా నిర్మాతకు ఈవెంట్స్ ఖర్చులు తగ్గి ఓ.టి.టీ ద్వారా నిర్మాత ఆదాయం పొందవచ్చు. పైగా మన సినిమా ఇండస్ట్రీకిచెడ్డపేరు తెస్తున్న ఇలాంటి ప్రమాదాలను కూడా నివారించవచ్చు. కావున తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు, బస్సులు నడపాలి

తెలుగు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సంక్రాంతికి స్కూల్ పిల్లలకి, ఉద్యోగులకు వరుస సెలవురావడంతో పండుగకు పట్టణ ప్రాంతాలనుండి సొంతఊర్లకు ప్రయాణమైనారు.ఇప్పటికే బస్టాండ్, రైల్వే స్టేషన్లు జనాలతో రద్దీగా మారాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా రైలు బస్సులు నడపాలి. పండుగవేళ సురక్షితంగాఇంటికి చేరుకునేలా ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సమాచారాన్ని ప్రభుత్వాలకు అందించి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ఆడపిల్లలు జాగ్రత్త

నేడు సోషల్ మీడియా విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఫేస్‌బుక్ ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్ వాడకం అధికమైపోయింది. వీటివల్ల కొత్త స్నేహాలు,పరిచయాలు పెరిగిపోయాయి. మొదట్లో నమ్మకం కలిగించేలా ప్రవర్తిస్తూ తరువాత తమ అసలు రూపాన్ని చూపెడుతున్నారు.ముఖ్యంగా అబ్బాయిలు స్నేహం ముసుగులో ఫోటోలు సంపాదించి ఆపై అమ్మాయిలని వేధిస్తున్నారు, బెదిరిస్తున్నారు. కొందరుఅమ్మాయిలు మానసికక్షోభని అనుభవిస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. కన్నవారికి శోకాన్ని మిగులుస్తున్నారు. ముందుజాగ్రత్తతో వ్యవహరించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మన ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భక్తులను బలిగొన్న పెద్దల నిర్వాకం!

**తిరుమల దేవునికి విఐపిల పోటు రానురాను పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం.సామాన్య భక్తుల కంటే విఐపిల సేవలోనే తరిస్తున్నారనే విమర్శలు న్నాయి. మరొకపక్క టిక్కెట్ల మీద టిక్కెట్లు పెడుతూ దర్శ నాలను సామాన్యులకు దూరం చేస్తున్నారు. ప్రపంచంలోనే సంపన్నుడైన తిరుమల వెంకన్నకు నిధుల కొరత ఉన్నట్లు అంతా వ్యాపారంగా మార్చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి ఒకే రోజు ఉంటుంది. కానీ పదిరోజులపాటు ముక్కోటి ఏకాదశి పర్వ దినం దర్శనాలు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇది ఏ శాస్త్రంలోఉందో? ఆగమశాస్త్ర పండితులు దీనిని ఎలా అంగీకరించారో, ఆమోదముద్ర వేశారో అర్థంకాదు. శ్రీరంగంలో ముందు పది, వెనుకపది రోజులు ముక్కోటి ఏకాదశి పండుగ ఉన్నా ఆ సంప్రదాయ పద్ధతులు వేరు, తిరుమలలో వేరు.**

దామెర్ల సాయిబాబ

'నీ చేతన్ నాచేతన్ వరమడిగిన కుంతిచేతన్ వాసవి చేతన్, ధరచేతన్, శల్యుడిచేతన్, అరయంగా కర్ణుడీల్గే ఆరుగురిచేతన్" అన్నట్లు తిరుపతి వెంకన్న భక్తుల మరణాలకు కారకులెందరో, కారణాలెన్నెనో ఉన్నాయి. ఎవరి పాత్ర ఎంత? ఎవరెవరి నిర్లక్ష్యం పాలెంత? వంటి సందేహాలతో పాపం తమనెత్తిన పడకుండా నెట్టివేసేందుకు ఎవరి వంతు వారు ప్రయత్నం చేస్తున్నారు. తాము భక్తుల సేవలో తరిస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దల మాటలు, చేష్టలు చూసి ఆదేవదేవుడే విస్తుపోతూ ఉండొచ్చు. పవిత్రమైన తిరుమల వెంకన్న సన్నిధిలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలు, మోసాలు, భక్తులపాట్లు గూర్చి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. తమకు పెద్ద పెద్ద సూట్లు, ఏసి గదులు, సౌకర్యాలు కావాలని భక్తులు కోరుకోవడం లేదు. చెట్లకిందైనా ఉంటాం, ఫుట్‌పాత్‌లమీదైనా ఉంటాం కానీ కన్నులారా ఏడుకొండల స్వామిని దర్శించుకొనే అవకాశం కల్పించండి చాలు అదే పదివేలని అభ్యర్థించే సామాన్య భక్తుల విజ్ఞప్తులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. ప్రస్తుతం తిరుపతి వెంకన్నను ముక్కోటి పర్వదినాన దర్శించుకుందామని వచ్చిన భక్తుల్లో ఆరుగురు చనిపోగా, మరో నలభైమంది వరకుగాయపడ్డారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మరి కొందరు మంత్రులు హుటాహుటిన తిరుపతికి వచ్చి బాధితులను పరామర్శించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, కొందరు అధికారులపై చర్యలు తీసుకోవడం కొంతలో కొంత ఊరట. న్యాయవిచారణకు కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు.న్యాయ విచారణతో ఏదో జరుగుతుందని, బాధ్యులపై చర్యలు తీసుకొని, మళ్లీ ఇటువంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా చూస్తారని నమ్మకం ఎవరికీలేదు. అయితే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధైర్యంగా తప్పు జరిగిందని, క్షమించ మని బహిరంగంగానే ప్రకటించడం ఆయన హుందాతనాన్నే స్పష్టం చేస్తున్నది. అంతేకాదు శుక్రవారం పిఠాపురంలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ జరిగిన సంఘటనకు బాధ్యత వహిస్తూ టిటిడి ఛైర్మన్, ఇఒ, జాయింట్ ఇఒలు, ధర్మకర్తలందరూ క్షమాపణ చెప్పాలని కోరారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం ఇది మొదటిది కాదు. ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా ఎన్నో జరిగాయి, జరుగుతున్నాయి. ఎంతోమంది అమాయ కులు ఇలాగే బలైపోయారు. విజయవాడలో గతంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐదుగురు భక్తులను పరలోకానికి పయనం కట్టించారు.కృష్ణాపుష్కరాల సందర్భంలో వంతెన కూలి ఐదుగురు భక్తులు మరణించగా దానిపై విచారణకు ఆదేశించారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆనాటి పాలకులు హామీఇచ్చారు. ఆ చర్యలేమైనాయో, ఎవరిమీద చర్యలు తీసుకున్నారో కృష్ణమ్మ తల్లికే ఎరుక. ఆ తర్వాత తెలుగుదేశం కాలంలో గోదావరి పుష్కరాల సమయంలో కూడా తొక్కిసలాట జరిగి 27 మందికిపైగా మరణించగా గాయపడ్డారు.ఆనాడు కూడా ఇదేపరిస్థితి. విచారణ,దర్యాప్తు పేరుతో కాలం గడిపి చివరకు ఎవరిమీద చర్యలు తీసుకున్నారో గోదావరి తల్లికి కూడా తెలియకపోవచ్చు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి పటిష్టమైన చర్యలు తీసుకుంటే మళ్లీమళ్లీ సంఘటనలు చోటు చేసుకునేవి కాదు.మొన్న బుధవారంసాయంత్రం ఏడుగంటల నుంచి తోపులాటలు మొదలయ్యాయి. జీవన కోన, బైరాగి పట్టెడ, శ్రీనివాసం, అలిపిరి తదితర నాలుగు ప్రాంతాల్లో తొక్కిసలాటలు మొదలయ్యాయని చెప్పవచ్చు.

## ఒక్క మాట

గురువారం ఉదయం నుండి టోకెన్లు ఇస్తామని టిటిడి ప్రకటించడంతో బుధవారం ఉదయం నుండే పెద్దఎత్తునభక్తులు తరలివచ్చారు. సాయంత్రానికే ఆ ప్రదేశాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీనివాసం సముదాయం వద్ద టోకెన్లు తీసుకునేందుకు వేచి ఉన్న భక్తుల్లో సేలంకు చెందిన మల్లిక అనే మహిళ తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆమె ఊపిరాడక అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో క్యూలైన్ నుంచి బయటకు తీసుకువచ్చిన ఆమె భర్త కృష్ణన్ ఆమెను అంబులెన్స్‌లో రుయాఆస్పత్రికి తరలించే సమయంలో ఆమె మార్గమధ్యంలోనే మృతిచెందింది. ఇక ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో బైరాగి పట్టెడలోని రామానాయుడు జెడ్పీఉన్నత పాఠశాలలో మళ్లీ తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఈ తోపులాటలో కింద పడిపోయి అపస్మారక స్థితికిలోకి వెళ్లిన లావణ్యస్వాతిని బయటకు తీసుకువచ్చేక్రమంలో మెయిన్ గేట్‌తీయడంతో ఒక్కసారిగా తీవ్రస్థాయిలో తొక్కిసలాట జరిగింది. వెనుక ఉన్న చిన్నగేటు ద్వారా ఆ మహిళను బయటకు తీసుకువెళ్లి ఉంటే ఈపరిస్థితి వచ్చేది కాదంటున్నారు. కౌంటర్లవద్ద తాగునీరు, పాలు, అల్పాహారం లాంటి ఏర్పాట్లు చేయకపోవడం పెద్ద లోపంగానే చెప్పొచ్చు. ఉదయం నుంచి వారు ఆకలితో అలమటించి నీరసించిపోయినా క్యూలో నుంచి పక్కకు వెళ్లితే వెనుకబడిపోతామనే భయంతో అక్కడినుంచి కదలకపోవడంతో ముఖ్యంగా చంటి పిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు గంటల తరబడి వేచి ఉండడంతో నరకం అనుభవించారనే చెప్పొచ్చు. మహిళలకు కనీసం మొబైల్ టాయిలెట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. టిటిడికి నిధుల కొరతలేదు.దాదాపు పన్నెండువేల మందికిపైగా సిబ్బంది ఉన్నారు. ధర్మకర్తల మండలి ఉంది. ఎవరూ ఈ భక్తులను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ముక్కోటి ఏకాదశి పండుగ ఏదో ఈ ఒక్క ఏడాది వచ్చేది కాదు. ఆకస్మికంగా వచ్చేది కూడా కాదు. ప్రతి సంవత్సరం వస్తున్నదే. అందుకే ఇది ఊహించని పరిణామం కాదు. మొత్తం పదిరోజులపాటు లక్షలాది మంది భక్తులు వస్తారన్నది భక్తులకు తెలియందికాదు. ఏర్పాట్లపై సమీక్షలు సమావేశాలకు కొదవలేదు. ఏకాదశి శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు. ఉత్తరద్వారం ద్వారా ఆ దేవుణ్ని దర్శించుకోవాలన్న తపనతో, ఆర్తితో, భక్తితో ఆకాంక్షతో వచ్చేవారిని ఎన్ని కష్టాలకు గురిచేస్తున్నారో ఒక్కసారి పెద్దలు మనసు పెట్టి ఆలోచించాలి. అన్నింటికంటే మించి జరిగిన సంఘటనకు సంబంధించి అధికారుల మధ్య సమన్వయం లేదనేది స్పష్టంగాకనిపిస్తున్నది. టోకెన్ల కేంద్రాలకు భారీ ఎత్తున భక్తులు చేరుకున్న విషయం టిటిడి పెద్దలు తెలుసుకోలేదా? తెలిసినా నిర్లక్ష్యంచేశారా? టిటిడికే ప్రత్యే కంగా విజిలెన్స్ విభాగంఉంది. లెక్కకుమించిన పోలీసు బలగాన్ని మొహరించారు. అయినా ఎందుకు విఫలమయ్యారు. ఇక తిరుమల దేవునికి విఐపిల పోటు రానురాను పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం.సామాన్య భక్తుల కంటే విఐపిల సేవలోనే తరిస్తున్నారనే విమర్శలు న్నాయి. మరొకపక్క టిక్కెట్ల మీద టిక్కెట్లు పెడుతూ దర్శనాలను సామాన్యులకు దూరం చేస్తున్నారు. ప్రపంచంలోనే సంపన్నుడైన తిరుమల వెంకన్నకు నిధుల కొరత ఉన్నట్లు అంతా వ్యాపారంగా మార్చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి ఒకే రోజు ఉంటుంది. కానీ పదిరోజులపాటు ముక్కోటి ఏకాదశి పర్వదినం దర్శనాలు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇది ఏ శాస్త్రంలో ఉందో? ఆగమశాస్త్ర పండితులు దీనిని ఎలాఅంగీకరించారో, ఆమోదముద్ర వేశారో అర్థంకాదు. శ్రీరంగంలో ముందు పది, వెనుకపది రోజులు ముక్కోటి ఏకాదశి పండుగ ఉన్నా ఆ సంప్రదాయ పద్ధతులు వేరు, తిరుమలలో వేరు. దీనికి తోడు టిటిడిలో అందులో గత నాలుగైదు నెలలుగా టిటిడి ఉన్నతాధికారుల మధ్యఉన్న అభిప్రాయ బేధాలతో మూడు గ్రూపులుగా విడిపోయాయనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. మొన్న ముఖ్యమంత్రి సమీక్షాసమా వేశంలో కూడా ఇవి బయటపడ్డట్టు వార్తలు వెలువడ్డాయి. సమన్వయలోపం స్పష్టంగా బయటపడుతున్నది. ముఖ్యంగా ఈవో కొంత మేరకు నీతిమంతుడయిన అధికారిగా పేరున్నా ఇలాంటి సంఘటనలతో ఆయన సమర్థత ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక పోలీస్ విభాగం అవసరానికి మించిన సిబ్బందిని నియమించినా వారితో సమర్థవంతంగా పని చేయించుకోలేకపోయారు. ఫలితంగా ఆరు నిండు ప్రాణాలు బలైపోయాయి. ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి జాగ్రత్తలు అవసరమో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో గతంలో ఎలా చేసారో? అవన్నీ రికార్డు రూపంలో ఉన్నాయి. ఏదిఏమైనా ఈచావులకు తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు పాలకవర్గంతోపాటు పోలీసులు,టిటిడి అధికారులు బాధ్యులు కాకతప్పదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి సందర్భా లకు సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళికలు తయారు చేసి వాటి అమలుకు త్రికరణ శుద్ధిగా, సమన్వయంతో పని చేయాలి. ●

# జైలు వ్యవస్థలో సంస్కరణలు అవసరం



డా.కోలాహలం రామ్ కిశోర్

నేరం అనేది చట్టాలను ఉల్లంఘించి వ్యక్తిగతులు లేదా సమూహాలు చేసే చర్యలు. ఇవి సమాజానికి లేదా ప్రభుత్వానికి హానికరమవుతాయి. చిన్న చట్టల ఉల్లంఘనల నుంచి ఘోర నేరాల వరకు, ప్రతి చర్యకు న్యాయబద్ధమైన పరిష్కారం అవసరం. నేరాల మూల కారణాలను అర్థం చేసుకోవడం,జైలు వ్యవస్థలను విశ్లేషించడం, అలాగే వాటి సంస్కరణలపై దృష్టి పెట్టడం ద్వారా సమాజాన్ని మరింత న్యాయసమ్మతమైనదిగా తీర్చిదిద్దవచ్చు. నేరాలకు పలు కారణాలున్నాయి. ఆర్థిక అసమానతలు, సామాజిక వివక్ష, పేదరికం, కుటుంబ సమస్యలు, మానసిక ఆరోగ్య సమస్యలు నేరాలకు కారణమవుతాయి. అవినీతి, బలహీన పాలన, ఇతర రాజకీయ, వ్యవస్థాపిత సమస్యలు కూడా దీనికి దోహదం చేస్తాయి. సమాజంలోని ఈ కారణాలను సమర్థవంతంగా పరిష్కరించగలిగితే, నేరాలను దాదాపు తగ్గించవచ్చు. భారతదేశంలో జైలు వ్యవస్థలు ప్రత్యేకమైన విధానాన్ని అనుసరిస్తాయి. సెంట్రల్ జైలు, జిల్లా జైలు, ఉపజిల్లా జైలు, ప్రత్యేక జైలు, ఓపెన్ జైలు వంటి వివిధ రకాలుగా విభజించబడిన జైళ్ల ఖైదీల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి. అయితే, జైళ్లలోని భద్రతా వ్యవస్థలు పకడ్బందీగా ఉండటం అనివార్యం. సీసీటీవీలు, బయోమెట్రిక్ సిస్టమ్లు, సాంకేతిక పరికరాల సహకారంతో భద్రత మెరుగవుతుంది. ఖైదీల వర్గీకరణ కూడా నేరాల తీవ్రత, వయస్సు, ఇతర అంశాల



ఆధారంగా నిర్వహించబడుతుంది. హింసాత్మక నేరస్తులు, ఆస్తినేరస్తులు, తెల్లకోటు నేరస్తులు, భయోద్బోధకులుగా వీరిని వర్గాలుగా విభజించవచ్చు. ఈ విభజన జైలు నిర్వహణకు, పునరావాసానికి అనుకూలంగా ఉంటుంది. అయితే, భారత దేశంలోని జైలు పరిస్థితులు చాలావరకు సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఎక్కువ జనసాంద్రత, పునరావాస కార్యక్రమాల లోపం, వైద్య సదుపాయాల కొరత వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తున్నాయి. సిబ్బంది ప్రవర్తనలో అవినీతి, హింస కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఖైదీలు సాధారణంగా వారి జీవన పరిస్థితులు మెరుగుపర్చాలని, అలాగే న్యాయ సహాయం అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నారు.సహఖైదీల ప్రవర్తన కూడా ఖైదీల జీవితంపై ప్రభావాన్ని చూపుతుంది. కొన్నిసార్లు ఇది మానసిక మద్దతు అందించినప్పటికీ, కొన్ని సందర్భాల్లో చెడు అలవాట్లు ఒత్తిడి పెంచుతుంది. ఖైదీల పునరావాసం కోసం, వారి చుట్టూ సానుకూల వాతావరణాన్ని కల్పించడం అత్యవసరం. జైలువ్యవస్థ సంస్కరణల కోసం కొన్ని ముఖ్యమైన సూచనలు ఉన్నాయి. ఆధునికీకరణ ద్వారా వసతులు మెరుగుపరచడం, వైద్య సేవలు, విద్యా అవకాశాలను పెంపొందించడం, సిబ్బందికి మానవ హక్కులపై శిక్షణ ఇవ్వడం, ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర పర్యవేక్షణను ఏర్పాటు చేయడం ముఖ్యమైన మార్గాలు. ఈ చర్యలు జైలు వ్యవస్థను మరింత సౌకర్యవంతం చేస్తాయి. సమాజంలోని నేరాలు, వాటి మూలకారణాలు, జైలు వ్యవస్థల పనితీరుపై సరైన అవగాహన చర్యలు తీసుకుంటే, న్యాయం పునరావాసాన్ని సమతుల్యం చేయడం సాధ్యమవుతుంది. ఈ మార్గంలో వ్యవస్థల పునర్నిర్మాణం సమాజ పురోగతికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ●

# ఆర్థికాభివృద్ధిలో యువ వనరుల పాత్ర



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారిశాతం పెరగడంయువ శక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశానిస్పృహలతో పనిపాటలేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతినిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లే కదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే అయితే శ్రమ ఒకటే సరిపోదు వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకుముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతి యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురికాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతోకాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీససంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడంలేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం,జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలనయువతకు అనుకూలమైన, కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతతో దేశం మెరిసిపోతుంది.ఎందుకనగా ఇంజనీరింగ్ పట్టభద్రుల కూడా సగానికిపైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతోకొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలో



24శాతం, అమెరికాలో 52శాతం, యునైటెడ్ కింగ్డమ్ 68 శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80శాతం, సౌత్ కొరియాలో 96శాతం శ్రామికులకు పూర్తినైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశంలో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులున్నారు. కావున మనదేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచ దేశాలలో ఎక్కువగా యువత ఉన్నదేశంమనది. 360 మిలియన్ల యువశక్తి దేశంలో ఉన్నదని అంచనా.మేక్ ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్‌ప్రకారం రాబోయే 20 సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మికశక్తినాలుగు శాతం తగ్గుతుండగా, మనదేశంలో మాత్రం 32శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభా ఆర్థిక వ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68శాతం జనాభా దేశంలో 15సంవత్సరాల నుండి 64సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశజనాభా 142.8 కోట్లు మందితో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నాం. నేడు మొత్తం జనాభాలో 54 శాతం కంటే ఎక్కువ మంది 25 సంవత్సరాల లోపలవారే. 25శాతం జనాభా 14 సంవత్సరాలలోపు వారు. 18శాతం జనాభా పది సంవత్సరాల నుండి 19 సంవత్సరాల మధ్య వయసు వారు. 26 శాతం జనాభా 10 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల మధ్యవారే. కేవలం ఏడు శాతం జనాభా వారు మాత్రమే 65 సంవత్సరాల పైబడిన వారు. ఈ విధంగా మన జనాభా ఎక్కువ శ్రామిక శక్తిని కలిగి ఉన్నందున దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించ లేనందువలన ఉపాధిరంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాల అభివృద్ధి శిక్షణపొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి.అప్పుడే మన దేశంమూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు. యునెస్కో లెక్కల ప్రకారం మన దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ కోర్సులు చేస్తున్నవారు ప్రపంచంలోనే ఎక్కువ. సేవల రంగాలకు సంబంధించిన విద్యాసాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్నవారు మనదేశంలో 26 మిలియన్లు దాటారు తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను చేయవచ్చును. అలా చేయకుండా మన ప్రభుత్వం ఈ వస్తువులను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. చైనా ఈ విషయంలో యువతకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ఇలాంటి వస్తు ఉత్పత్తిని విరివిగా తయారు చేసి ప్రపంచ మార్కెట్లో తనదైన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. మన మేకిన్ ఇండియా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మారింది. వాటి ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు పెట్టుబడులుపెడితే మానవ వనరులను ఉపయోగించుకుంటే నిరుద్యోగ సమస్య నిర్మూలించి వివిధ వస్తువులను ఉత్పత్తిని చేయవచ్చును. అప్పుడే యువతకు భవిత ఉంటుంది. జనాభా నిధిని మనం ఇప్పుడైనా దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలి. ●

# భారత్ ఆర్థికవృద్ధి 6.6%

### దక్షిణాసియా వృద్ధి 5.7%
### ఐక్యరాజ్యసమితి ఆర్థిక నివేదిక

**న్యూయార్క్, జనవరి 10:** భారత్ ఆర్థికవ్యవస్థ 2025 ఆర్థిక సంవత్సరంలో 6.6శాతం ఆర్థిక వృద్ధిని నమోదుచేస్తుందని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ప్రైవేటురంగంలో వినియోగ వ్యయం పెరగడం, పెట్టుబడులరాకతో ఆర్థికవృద్ధి ట్రాక్‌లో పడుతుందని సమితి నివేదికలో పొందుపరిచింది. అలాగే దక్షిణాసియాలో ఆర్థికవృద్ధి ఈ ఏడాది పటిష్టమైన పనితీరుతో మరింత ముందుకువెళుతుందన్నారు. ప్రపంచ ఆర్థికపరిస్థితి, ప్రగతి సూచీ 2025పేరిట సమితి విడుదలచేసిన ఆర్థిక నివేదికలో సమీపభవిష్యత్తులో దక్షిణాసియా మరింత ముందుకుపోతుందన్నారు. 2025లో దక్షిణాసియా ఆర్థికవృద్ధి 5.7శాతంగా ఉంటుందని, 2026లో 6శాతంగా ఉంటుందని ప్రకటించింది. భూటాన్,నేపాల్, శ్రీలంకల్లో ఆర్థికరికవరీ కనిపిస్తున్నందున వృద్ధి పెరుగుతుందన్నారు. అదేక్రమంలో భారత్ ఆర్థికవ్యవస్థ2024లో 6.8శాతంగా ఉందని, 2025లో 6.6శాతంగా ఉంటుందని వివరించింది. 2026లో కూడా 6.8శాతం వృద్ధిని సాధించవచ్చని అంచనావేసింది. దక్షిణాసియా ప్రాంతంలో భారత్ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన దేశం అని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రైవేటురంగ వినియోగం, పెట్టుబడులు శరవేగంగా పెరగడంవల్లనే ఆర్థికవృద్ధిపెరుగుతోందని, దీనికితోడు మౌలికవనరుల అభివృద్ధికి వ్యయం కూడా పెరుగుతున్నదని, దీనివల్ల




ఉపాధిరంగం మెరుగుపడి రానున్న కాలంలో మరింత వృద్ధి ఉంటుందన్నారు. కొన్ని కేటగిరీల్లో వృద్ధి ఉందని, ఎగుమతుల్లో కూడా పటిష్టంగా వృద్ధి కనిపిస్తోందని అంచనావేసింది. ఫార్మా రంగం, ఎలక్ట్రానిక్స్ రంగాలు భారత్‌లో ఆర్థిక కార్యకలాపాలకు దిక్సూచిగా నిలిచాయన్నారు. ఇక సరఫరాపరంగా ఉత్పత్తిరంగంలో మరింతగా విస్తరణ కొనసాగుతోంది. సేవలరంగం కూడా రికవరీ అవుతున్నందున భారత్ ఆర్థికవృద్ధి మరింత పెరుగుతుందన్నారు. దీనికితోడు గత ఏడాది రుతుపవనాలు కూడా సకాలంలో వచ్చాయి. వేసవి పంటలు కూడా అన్ని మేజర్ పంటలు కూడా మంచి దిగుబడులు సాధించడంతో వృద్ధి మరింత పెరిగిందని ఐక్యరాజ్య సమితి అంచనావేసింది. ఇక తూర్పు, దక్షిణ ఆసియా దేశాల్లో దేశీయంగా విదేశీ పెట్టుబడులు కొత్త సరఫరాచెయిన్‌లు పెరిగాయి. ప్రత్యేకించి ఇండియా, ఇండోనేసియా, వియత్నాం ప్రాంతాల్లో ఎక్కువ ఉన్నాయి. భారత్‌లో ప్రభుత్వ రంగం కీలకపాత్ర పోషిస్తోంది, భారీస్థాయిలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు ప్రారంభించింది. భౌతికంగాను, డిజిటల్ కనెక్టివిటీ, సామాజిక మౌలికవనరులు, అంటే పారిశుధ్యం మెరుగుదల, మంచినీటిసరఫరాలు వంటివి మెరుగుపడటం వృద్ధికి దోహదంచేసాయి. 2025లో కూడా పటిష్టమైన పెట్టుబడులు వృద్ధి కనిపిస్తుందని అంచనావేసింది. ఇక రిటైల్‌ద్రవ్యోల్బణం భారత్‌లో 2024లో 4.8శాతంగా ఉంది. 2025లో 4.3శాతానికి తగ్గుతుందని ఆచనా. రెండునుంచి ఆరుశాతం మధ్యంతర లక్ష్యంతో రిజర్వుబ్యాంకు లక్ష్యాలకు అనుగుణంగానే ఉంటుందని ఐక్యరాజ్యసమితిప్రకటించింది. ఇంధన ధరలు తగ్గడం కూడా ద్రవ్యోల్బణంపై ప్రభావం పడుతుంది. ప్రతికూల వాతావరణాలు కొంతమేర కూరగాయలు, తృణధాన్యాలు, ఇతర గింజ ధాన్యాలపై ప్రభావంచూపించాయి. దీనివల్ల జూన్, సెప్టెంబరునెలల్లో టోకు ధరలసూచీ ద్రవ్యోల్బణం పెరుగుదలకు బీజం పడింది.

చైనా, భారత్, మెక్సికో వంటి దేశాలు పెట్టుబడుల్లో వృద్ధిని నమోదుచేస్తే ఆఫ్రికా దేశాలు మాత్రం పరిమిత పెట్టుబడులనే సాధించుకోగలిగాయి. దీనివల్ల ఎక్కువ రుణ చెల్లిపుల భారం కూడా వాటిని సతాయిస్తోంది. ఇక పశ్చిమాసియా దేశాల్లో తక్కువ పెట్టుబడుల వృద్ధి ఉంది. చమురు రాబడులు తగ్గడమే దీనికి కారణం. ఇక ప్రపంచ ఆర్థికవృద్ధి 2025లో 2.8శాతం, 2026లో 2.9శాతంగా ఉంటుందని 2023లో 2.8శాతం మాత్రమే నమోదయిందని ప్రకటించింది. యూరోపియన్ యూనియన్‌లో స్వల్ప రికవరీ ఉంటుందని,చైనా, అమెరికాల్లో మాత్రం భారీ వృద్ధి కనిపిస్తుందని తెలిపింది. ఇక బ్రిటన్‌లో మంచి పనితీరు ఉందని, అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో అంటే ఇండియా ఇండోనేసియా వంటి దేశాల్లోకూడా భారీ వృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. 2024లో చైనాలో అయితే 4.9శాం వృద్ధి ఉంటే 2025లో 4.8 శాతం ఉంటుందని తెలిపింది. ఇక పట్టణాల్లో నిరుద్యోగిత 6.6శాతంగా ఉంది. 2023లో 6.7శాతంగా ఉన్న సంగతి తెలిసిందే.

ఇక మహా శాకార్కిక మార్కెట్ భాగస్వామ్యం దేశాల్లో లింగవివక్ష కూడా ఎక్కువ దేశాల్లో ఉన్నట్లు తెలు స్తోంది. వాతావరణ పరిస్థితుల ప్రభావం కూడా దక్షిణాసియాపై ఎక్కువ ఉంది. 2024 మొదటి అర్థభాగంలో ఈ పరిస్థితి కనిపించింది. బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లో వేసవి వడగాడ్పులు, కరువు, అకాల వర్షాలు కొంతమేరపంట దిగుబడులను అక్కడక్కడా దెబ్బతీసాయి. దీనివల్ల ఆహార ఉత్పత్తుల ధరలు పెరిగాయి.



## ఇండియా కూటమి తాత్కాలికం కాదు..శాశ్వతం
### జమ్ముకాశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా

**జమ్ము, జనవరి 10:** విపక్ష పార్టీల ఆధ్వర్యంలో సంఘటితంగా ఏర్పడిన ఇండియా కూటమి కేవలం ఎన్నికలకోసం ఏర్పాటయింది కాదని, విద్వేషానికి వ్యతిరేకంగాను, భారత్‌ను మరింత శక్తివంతంచేసేందుకు ఏర్పాటయిందని మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. జమ్ము కాశ్మీర్‌లోని ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం కేంద్రంతో ఘర్షణ వైఖరితో ఉండబోదని రాష్ట్రసమస్యలు పరిష్కరించుకునేందుకు కేంద్రంతో కలిసి పనిచేస్తుందని ఫరూక్ అన్నారు. కొట్లాటలకు మేం వెళ్లబోమని అది మా వైఖరికూడా కాదని ఎవరైతే కొట్లాటకు దిగాలనుకుంటున్నారో వారు చేసుకోవచ్చని మాజీ సీఎం అన్నారు. పార్టీ లోక్‌సబ ఎంపి ఆగారుల్లా ఒక టివి ఇంటర్వ్యూలో ఒమర్ అబ్దుల్లా జమ్ముకాశ్మీర్‌ప్రజల ఆకాంక్షలనుంచి దూరంగా ఉండకూడదని ఢిల్లీకి ప్రతినిధిగా ఎంతమాత్రం కొనసాగకూడదని చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఇండియాకూటమి శాశ్వత కూటమి అని ప్రతిరోజు, ప్రతి కదలికతోను ముడిపడి ఉంటుందని అన్నారు. ఇండియాబ్లాక్‌లో వస్తున్న అభిప్రాయ బేధాలపైనా స్పందించారు. ఆప్, కాంగ్రెస్ పార్టీలు వేరువేరుగా ఢిల్లీలో పోటీచేయడంపైనా మాట్లాడారు. జమ్ముకాశ్మీర్‌లో ద్వంద్వ పాలన వ్యవస్థ, మహాకుభ్, తిరుపతి తొక్కిసలాట వంటి అన్నింటిపైనా ఫరూక్ స్పందించారు. జమ్ముకాశ్మీర్‌లో నిరుద్యోగంపై ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఈప్రాంతంలో ఇదే పెద్దసమస్య అని అన్నారు. నిరుద్యోగం తీవ్రస్థాయిలో ఉంటే ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్నారు. ఆసుపత్రులు, స్కూల్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయని, మనకు ఉపాధ్యాయులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ఎంతోమంది అవసరమని వీటికి భిన్నంగా అనవసర యుద్ధాలకు దిగడం ఇపుడు శ్రేయస్కరం కాదన్నారు. తననేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ బిజెపితో కొట్లాటకు దిగే దోరణితో లేదని, అయితే కేంద్రం కూడా రాష్ట్రప్రభుత్వానికి మద్దతుగా నిలిచి రాష్ట్ర సమస్యలపై తోడ్పాటునివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా న్యూఢిల్లీ ప్రభావానికి లోనవుతున్నారన్న వ్యాఖ్యలను ఖండించారు. ప్రజలతో ఎన్నుకోబడిన వ్యక్తి ఒమర్ అబ్దుల్లా అని ఎవరి సూచనల మేరకు పనిచేయాల్సిన అవసరం లేదన్నారు. సీఎంగా తన సొంతబాణీతో వెళతారన్నారు. ఎవరికైనా సందేహాలుంటే అలాంటి అపోహలనుంచి బయటికి రావాలన్నారు. పండుగల సమయంలో తొక్కిసలాటలు లేకుండా చర్యలు తీసుకోవాల్సింది అధికార యంత్రాంగం ప్రభుత్వాలేనని ప్రజలకు మరింత భరోసా కల్పించాలని అన్నారు. ప్రార్థనామందిరాలవద్ద ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మహాకుంభ్‌లో కూడా ఎలాంటి అనుచిత సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇండియాకూటమి శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటయిందని, ఎవరికైనా అనుమానాలుంటూ వాటిని వదిలేయాలన్నారు.

## ఎన్జీటీ రూ.760 కోట్ల జరిమానాను నిలిపివేసిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, జనవరి 10:** జాతీయ హరిత ట్రిబ్యునల్ రాజస్థాన్‌ప్రభుత్వంపై వేసిన 760 కోట్ల జరిమానాను సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. పర్యావరణ పరిరక్షణలో రాజస్థాన్‌ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలం అయిందని, శుద్ధిచేయని వృధా పదార్థాలను అలాగే వదిలివేసిందని ఎన్జీటీ ఈ భారీ జరిమానా వేసింది. ఈ ఉత్తర్వులపై సుప్రీంను ఆశ్రయించిన రాజస్థాన్‌కు ఊరటలభించింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, కెవి విశ్వనాథన్‌లుఈ పిటిషన్‌ను విచారించారు. అదనపు అడ్వకేట్ జనరల్ శివ్ మంగల్‌శర్మ తన వాదనలు వినిపిస్తూ ఎన్జీటీ 113.10 కోట్ల జరిమానా వేయడంతోపాటు నెలరోజుల్లోపై చెల్లించాలని చెపుతూ షోకాజ్ నోటీసులు ఇచ్చిందని, ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శిలను ప్రాసిక్యూషన్ చేస్తామని బెదిరిస్తోందని వాదించారు. ఈ భారీ జరిమానా ఏకపక్షంగా విధించిందని, రాష్ట్రప్రభుత్వం దాఖలుచేసిన పత్రాలు పరిగణనలోనికి తీసుకోలేదని వాదించింది. పర్యావరణ మార్గదర్శకాలను సవ్యదిశలోనే పాటిస్తున్నప్పటికీ ఎన్జీటీ భారీ జరిమానాలువేయడం సరికాదన్నారు. రాష్ట్రం ఇప్పటికే 4712.98 కోట్ల రూపాయలు మురుగునీటి వృధా శుద్ధికి వినియోగిస్తోందని, 2872.07కోట్లు ఘన వ్యర్థాల శుద్ధికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. 2018 నుంచి కూడా రాష్ట్రం భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు అడ్వకేట్‌జనరల్‌సుప్రీం బెంచ్ దృష్టికి తెచ్చారు. ఈ జరిమానా గత ఏడాది సెప్టెంబరు 17న విధించింది. సంస్థ రాష్ట్రప్రభుత్వం పర్యావరణ హిత చర్యలు తీసుకోవడంలో గోరంగా విఫలం అయిందన్నారు. దీనివల్లప్రజారోగ్యం, వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని వాదించింది. రాష్ట్రప్రభుత్వం సుమారు 6523 టన్నుల ఘనవ్యర్థాలు నిత్యం సేకరిస్తోందని, 63.19 శాతం మాత్రమే శుద్ధిచేస్తోందని ఎన్జీటీ గుర్తించింది. మున్సిపల్ సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ నిబంధనల చట్టాన్ని అతిక్రమించినందున ఎన్జీటీ ఈ భారీ జరిమానా విధించింది.

## ఆర్జేడీ మాజీ మంత్రి ఇల్లు, కార్యాలయాల్లో ఇడి సోదాలు

### ఏకకాలంలో 19 చోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

**పాట్నా, జనవరి 10:** సహకారబ్యాంకులో రుణాల పంపిణీలో నెలకొన్న అవకతవకలకు సంబంధించి నమోదయిన కేసులో ఈడీ అధికారులు బీహార్‌మాజీ మంత్రి ఆర్జెడి సీనియర్ నాయకుడు అలోక్‌కుమార్‌మెహతాకు సంబంధించి ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. ఉజియార్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఆర్జెడి ఎమ్మెల్యేగా గెలిచిన మెహతా ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్‌కు అత్యంత సన్నిహితంగా మెలుగుతూ వచ్చారు. ఒకదశలో ఆయన పేరు రాష్ట్ర యూనిట్‌చీఫ్‌గా కూడా పరిశీలనకు వచ్చింది. ఈనెల 18వ తేదీ ప్రస్తుత అధ్యక్షుడు జగదానంద్‌సింగ్ పదవీకాలం పూర్తికావడంతో ఆయన దిగిపోఉన్నారు. 18వ తేదీ జరిగే ఎగ్జిక్యూటివ్‌కమిటీ సమావేశంలో మెహతాపేరు ప్రకటిస్తారన్న తరుణంలో ఈడీ దాడులు ఆర్జేడీలో కలవరం పుట్టిస్తున్నాయి. పాట్నా, హాజీపూర్‌లలో ఏకకాలంలో తొమ్మిదిచోట్ల దాడులు జరిగాయి ఢిల్లీలో ఒకచోట, కోల్‌కత్తాలో ఐదుచోట్ల ఉత్తరప్రదేశ్‌లో నాలుగుచోట్ల ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. పాట్నాలో ఎమ్మెల్యే నివాసాన్ని



ఈడీ అధికారులు చుట్టు ముట్టారు. దాడుల సమయంలో మెహతా ఇంట్లోనే ఉన్నారు. కోర్టు ఉత్తర్వులతో ఈడీ అధికారులు మెహతా ఇంట్లో( పవే శించారని సమాచారం.వైశాలి అర్బన్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ బ్యాంక్‌లో రూ.60 కోట్లమేర జరిగిన రుణాలపంపిణీకి సంబంధిం చిన వ్యవహారంలో ఈ సోదాలు చేసారని అం చనా. మెమతా గతంలో ఈబ్యాంకు ఛైర్మన్‌కమ్‌ప్రమోటర్‌గా పనిచేసారు. 2012 వరకూ బ్యాంకు ఛైర్మన్‌గా కొనసాగిన ఆయన హయాంలో అనేక అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదులపై ఈడీ అధికారులు సోదాలు ప్రారంభించారు. మహువా, మిరాజ్‌నగర్‌లలో ఉన్న కోల్డ్‌స్టోరేజి యూనిట్లలోకూడా ఈడీ అధికారులు దాడులు చేసారు. ఫోర్జరీపత్రాల సాయంతో ఈ రుణాలు పొందార్న ఆరోపణలు న్నాయి. బ్యాంకు ఛైర్మన్, సిఇఒ ప్రమోటర్‌గా మెహతా పాత్ర ఎంతో కీలకమని ఈడీ భావి స్తోంది. ప్రస్తుతం వీరితోపాటు బ్యాంకు ఎండి పాత్రపైనా విచారణ జరుగుతోంది. మాజీ మంత్రి మేనల్లుడు సంజీవ్ మమహెతా ప్రస్తుతం వైశాలి అర్బన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఛైర్మన్‌గా ఉన్నారు. దశాబ్దకాలంగా ఈ కేసు పెండింగ్‌లో ఉంది. వైశాలి జిల్లాలోనే మూడు వేరువేరు ఎఫ్ఐఆర్‌లు దాఖలయ్యాయి. రుణపంపిణీలో నిబంధనలు ఉల్లంఘించారని రిజర్వుబ్యాంకు హెచ్చరించింది. ఆర్జేడీ 2015లో అధికారంలోకి వచ్చినతర్వాత ఈ కేసు పక్కకుపోయిందని ఈడీ వాదన. అలోక్‌మెహతా తండ్రి ఆధ్వర్యంలో వైశాలి అర్బన్ డెవలప్‌మెంట్ బ్యాంకును స్థా పించారు. మెహతా తండ్రి తులసీదాస్‌మెహతా వెనుకబడిన తరగతులనుంచి అత్యంత శక్తివంతమైన నాయకునిగా ఉన్నారు. హాజీపూర్, వైశాలిజిల్లాలో గడచిన 35 ఏళ్లుగా ఆయనకు ఎంతోపేరుంది. ఆర్‌బిఐ 1996లో ఈ బ్యాంకుకు లైసెన్స్ మంజూరు చేసింది. అలోక్ మెహతా తండ్రి స్థానాన్ని 1995లో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2012వరకూ కొనసాగారు. ఆ తర్వాత తన తండ్రికి బాధ్యతలు అప్పగించి తను దూరంగా ఉంటూ వచ్చారు. 2015లో ఆర్‌బిఐ రుణాలపంపిణీలో బ్యాంకు కార్యకలాపాల పరంగా ఆర్‌బిఐ కొన్ని లోపాలను పసిగట్టింది. ఆనాడు తులసీదాస్ మెహతాపైనా ఆర్‌బిఐ జరిమానా విధించిందని తెలిసింది.

## అక్రమాస్తుల గుట్టు విప్పేందుకు సిల్వర్ నోటీసులు జారీ చేసిన ఇంటర్‌పోల్!

**న్యూఢిల్లీ, జనవరి 10:** నేర సంబంధిత అంశాల్లో ప్రపంచ దేశాలకు వారధిగా ఉన్న అంతర్జాతీయ పోలీస్ సహకార సంస్థ మరో ముందడుగు వేసింది. మొదటిసారిగా సిల్వర్ నోటీసులు జారీ చేసింది. విదేశాల్లో అక్రమంగా కూడబెట్టిన ఆస్తుల వివరాల గుట్టువిప్పేందుకు వీలుగా ఇంటర్‌పోల్ దీనిని తీసుకువచ్చింది. ఈ క్రమంలో ఓ మాఫియా సభ్యుడి ఆస్తులకు సంబంధించి ఇటలీ నుంచి అభ్యర్థన మేరకు తొలిసారిగా వీటిని జారీ చేసినట్లు ఇంటర్‌పోల్ వెల్లడించింది. ఫ్రాన్స్‌లోని లియోన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇంటర్‌పోల్‌లో ప్రస్తుతం 196 సభనయసభ్య దేశాలున్నాయి. విదేశాలకు పారిపోయిన నేరస్తులు, ఆర్థిక నేరగాళ్లకు సంబంధించి కీలక సమాచారం కోసం ఆయా దేశాల నుంచి వచ్చే విజ్ఞప్తుల మేరకు కొన్ని నోటీసులను జారీ చేస్తుంది. ఇందుకోసం పలు కలర్ కోడ్‌లను వాడుతోన్న ఇంటర్‌పోల్ తాజాగా సిల్వర్‌ను జోడించింది. విదేశాలకు పారిపోయిన వారిని నిర్బంధించాలని కోరేందుకు రెడ్ నోటీసులు ఉపయోగించడం మనకు తెలిసిందే. ఇంటర్‌పోల్‌లో భారత్ కూడా సభ్యదేశమే. దాదాపు 10 మంది ఆర్థిక నేరగాళ్లు మనదేశం నుంచి పారిపోయిన వారి జాబితాలో ఉన్నారు. అయితే విదేశాలకు తరలించిన మొత్తం నల్లధనం ఎంతనే విషయం ఖచ్చితమైన అంచనాలు లేవు. ఈ క్రమంలో నేరస్తులు ఇలా అక్రమంగా సరిహద్దులు దాటించిన సంపదను గుర్తించేందుకు ఈ సిల్వర్ నోటీసులు భారత్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ వ్యవహారంపై అవగాహన ఉన్న ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. నేరస్తుల అక్రమ ఆస్తుల వివరాలకు సంబంధించి సిల్వర్ నోటీసు కోడ్‌తో ఇంటర్‌పోల్ ఇటీవల పైలట్ ప్రాజెక్టు చేపట్టింది.



## ప్రయాగరాజ్‌లో 'మాకి రసోయీ'ప్రారంభం!

**మహాకుంభ్‌నగర్, (యుపి), జనవరి 10:** మహాకుంభ్ మేళా ప్రారంభం అవుతున్న సందర్భంగా వచ్చే లక్షలాది యాత్రీకులకు ఎలాంటి ఇబ్బందులులేకుండా యుపిలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగానే అందుభాటు ధరల్లో అత్యుత్తమ నాణ్యతకలిగిన ఆహార పదార్థాలను అందించాలని నిర్ణయించింది. సీఎం యోగి ఆదిత్యనాథ్ తన రెండోరోజు పర్యటనలో భాగంగా అలహాబాద్‌లోని ఎస్ఆర్ఎన్ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన 'మాకీ రసోయి' పేరిట భోజనశాలలను ప్రారంభించారు. కేవలం తొమ్మిది రూపాయలకే ఇక్కడ ఫుల్‌మీల్స్ లభిస్తుంది. నంది సేవాసంస్థాన్ ఆద్వర్యంలో స్వరూప్ రాణినెహ్రూ ఆసుపత్రివద్ద ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలకోసం ఈ సామూహిక కిచెన్‌ను ప్రారంభించినట్లు యుపి ప్రభుత్వం ప్రకటించింది. మహాకుంభ్ జరిగే ప్రయాగరాజ్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడే ఉన్న మాకి రసోయిని ప్రారంభించి ఏర్పాట్లను తనిఖీచేసారు. అక్కడకు వచ్చినవారికి తనే స్వయంగా అందరికీ వడ్డించారు. ఆర్థికంగా వెనుకబడినతరగతులవారికోసం నందిసేవా సంస్థాన్ ఈ పథకం ప్రారంభించింది. ఈ కిచెన్‌లలో తొమ్మిదిరూపాయలకే ఫుల్‌మీల్స్ ఇస్తోంది.

పప్పు, నాలుగు రొట్టెలు, కూరలు, అన్నం, సలాడ్, పెరుగు వంటివికూడా ఇస్తోంది. పారిశ్రామిక అభివృద్ధి మంత్రి నందగోపాల్ గుప్తా, సామూహిక కిచెన్ వివరాలను అందించారు. ఎస్ఆర్ఎన్ ఆసుపత్రికి చికిత్సకోసం వచ్చేవారికి ఈమాకీ రసోయి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెపుతున్నారు. మాకి రసోయి పూర్తిగా ఎసీ హంగులతో ఉంది. అత్యాధునిక రెస్టారెంట్‌గా ఏర్పాటయింది. నందిసేవా సంస్థన్ ఈ కిచెన్‌ను రెండువేల చదరపు అడుగుల స్థలంలో ఎస్ఆర్ఎన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసింది. ఒకేసారి 150 మందివరకూ అక్కడ కూర్చుని భోజనాలు చేసే వీలుంటుంది.

## కెవెంటర్స్‌లో రాహుల్ గాంధీ కోల్డ్‌కాఫీ తయారీ



**న్యూఢిల్లీ, జనవరి 10:** ఎఐసిసి నాయకుడు, లోక్‌సభలో ఇండియా కూటమి నేత అయిన రాహుల్‌గాంధీ ఢిల్లీలోనిఒక ప్రముఖ కాఫీషాప్ కెవెంటర్స్‌లో కోల్డ్‌కాఫీ తయారుచేసి మీడియాలో వైరల్ అయ్యారు. సంస్థ వ్యవస్థాపకులు, సిబ్బందితో సంభాషించి కొత్త తరం, కొత్త మార్కెట కోసం మీ లెగసీ బ్రాండ్ ఎలాంటటి మార్పులు తెస్తారని అడిగితే కెవెంటర్స్ యువ వ్యవస్థాపకులు కొన్ని విలువైన అంశాలు పంచుకున్నారు. అక్కడున్న అభిమానులతో సెల్ఫీలకు ఫోజులిచ్చిన రాహుల్ తానే స్వయంగా కాఫీ తయారుచేస్తానని కోల్డ్‌కాఫీ తయారు చేసారు. స్టోర్ సిబ్బంది సూచనలతో దాన్ని తయారుచేసి కస్టమర్‌కు అందిస్తున్న విడియో ఒకటి వైరల్ అయింది. కెవెంటర్స్ నిజాయితీగా వ్యాపారం చేస్తున్నారని కితాబునిచ్చారు. తరతరాలుగా మన ఆర్థికవ ృద్ధికి ఊతం ఇస్తున్న ఇలాంటి వారికి మద్దతివ్వాలని రాహుల్ పేర్కొన్నారు. కెవెంటర్స్ సహ వ్యవస్థాపకుడు అమన్ అరోరా, అగస్త్యా దాల్మియాతో వారి వ్యాపారం విస్తరణ ప్రణాళికలపైనా అడిగి తెలుసుకున్నారు. ఇపుడు మేం రెండు,మూడు, నాలుగో శ్రేణి నగరాలపైనా దృష్టిపెట్టామని, విస్తరణ ప్రణాళిక యోచనలో ఉందని రాహుల్‌కు వారు తెలిపారు.

## తుర్కియే నుంచి ట్యాంకుల కొనుగోలుకు బంగ్లా సిద్ధం!



**ఢాకా, జనవరి 10:** తుర్కియే నుంచి ఆయుధాల కొనుగోలుకు బంగ్లాదేశ్ తహత హలాడుతోంది. ఇప్పటికే నిఘా, దాడికి వినియోగించే బేరక్తర్ డ్రోన్లను కొనుగోలు చేసిన ఆ దేశం తాజాగా తుల్పార్ లైట్ ట్యాంక్‌ను తీసుకోవాలని భావిస్తోంది. మొత్తం 26 ట్యాంకుల కొనుగోలుకు రంగం సిద్ధంచేసింది. దీంతో ఢాకా రక్షణ వ్యూహంలో చెప్పుకోదగ్గ మార్పులు చోటుచేసుకొంటున్నాయి. తుర్కియే, ఇటలీకి చెందిన సంస్థలు తుల్పార్ లైట్ ట్యాంక్‌లను అభివృద్ధి చేశాయి. ముఖ్యంగా సవాళ్లతో కూడిన భూములపై వినియో గించేలా దీనిని తయారుచేశారు. బంగ్లాదేశ్‌లోని బురద, వరద ప్రభావిత, పర్వత ప్రాం తాల్లో ఇవి బాగా పనిచేస్తాయి. అత్యాధుని రక్షణ కవచాలు, వేగంగా ప్రయాణించే లక్షణాలు దీనికున్నాయి. సరిహద్దుల్లో బంగ్లాకు ఇది కొంతమేర ఆధిక్యాన్ని అందిస్తాం. ఇక ట్యాంకుల బరువు రకాన్ని బట్టి 25-45 టన్నుల మధ్యలో ఉంటాయి. నాటో ప్రమాణాలతో నిర్మించిన ఈ ట్యాంక్ మైన్స్, ఐఇడిలను కూడా తట్టుకోగలదు. ముఖ్యంగా సైనికపరమైన మార్పుల కంటే.. ఢాకా వ్యూహాత్మక మార్పులను ఈ నిర్ణయం ప్రతిబింబిస్తోంది. ప్రాంతీయ సవాళ్లను ఎదుర్కొనేలా బంగ్లాదేశ్ సిద్ధమవుతోంది.

# అంతరిక్షంలో చైనా 'త్రీ గోర్జెస్ డ్యామ్'!

### ఆకాశానికి నిచ్చెన వేస్తోన్న డ్రాగన్ దేశం

**బీజింగ్, జనవరి 10:** ప్రపంచంలోనే మరో అతిపెద్ద డ్యామ్‌ను నిర్మించడానికి సిద్ధం అవు తోన్న చైనా ఆ దిశగా అడుగులు వేస్తోంది. సౌరశక్తిని సమర్థవంతంగా వినియోగించుకొనేందుకు ప్రయత్నాలు చేస్తోంది. శాస్త్రవేత్తలు దీనిని 'త్రీ గోర్జెస్ డ్యామ్ ఆఫ్ స్పేస్'గా అభివర్ణిస్తున్నారు. త్రీగోర్జెస్ డ్యామ్ చైనాకు కలికితురాయి. మానవులు సృష్టించిన అతిపెద్ద నీటి నిల్వ చేసే కేంద్రం. ఇప్పుడు అదే రకంగా సౌరశక్తిని ఒడిసి పట్టేలా బీజింగ్ ప్లాన్ చేస్తోంది. ఆ దేశానికి చెందిన ప్రముఖ రాకెట్ సైంటిస్ట్ లాంగ్‌లె హావోను ఉటంకిస్తూ సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ దీనిపై ఓ కథనాన్ని రాసుకొచ్చింది. ఈ సరికొత్త సోలార్ ప్రాజెక్టులో భాగంగా భూమికి 32వేల కిలోమీటర్ల ఎత్తులో భూస్థిర కక్ష్యలో కిలోమీటర్ వెడల్పుతో భారీ సౌరశ్రేణిని ఏర్పాటు చేయనున్నారు. దాంతో భూ వాతావరణంలో వచ్చే మార్పులు, రాత్రి పగలుతో సంబంధం లేకుండా నిరంతరం సౌరశక్తిని




సేకరించడానికి వీలు కలుగుతుంది. 'ప్రస్తుతం మేం ఈ ప్రాజెక్టుపై పని చేస్తున్నాం. దీనిని భూస్థిర కక్ష్యలోకి తరలించడం అత్యంత కీలకం. ఇదొక అద్భుతమైన ప్రాజెక్టు. ఈ పద్ధతిలో ఒక యేడాదిలో ఉత్ప త్తయ్యే శక్తి భూమి లోపలి నుంచి తవ్వితీసే మొత్తం చమురు నిల్వల నుంచి ఉత్పత్తయ్యే శక్తితో సమానం' అని పేర్కొన్నారు. లాంగ్‌లెహావో ఈ భారీ ప్రాజెక్టును త్రీగోర్జెస్ డ్యామ్‌తో పోల్చారు.

చైనాలోని యాంగ్జే నదిపై ఉన్న త్రోగోర్జెస్ డ్యామ్ ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్‌కేంద్రం. అంతరిక్షం నుంచి సాధారణ కంటికి కనిపించే అతితక్కువ కట్టడాల్లో ఇది కూడా ఒకటి. ఈ డ్యామ్‌లో ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ 22,500 మెగావాట్లు.. అంటే ప్రపంచంలోనే అతిపెద్దవైన మూడు అణువిద్యుత్ కేంద్రాల ఉత్పత్తికి దాదాపు సమానం. ఇందులో నీటినిల్వ బరువుకు భూపరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకెన్లు తగ్గిందని గతంలో నాసా వెల్లడించింది.

టిబెట్‌లో భార సరిహద్దుకు సమీపంలో యార్లంగ్ జంగ్పోగా ప్రసిద్ధమైన బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద డ్యామ్ నిర్మాణానికి చైనా ఇటీవల ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే. బ్రహ్మపుత్ర నది భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే ప్రదేశంలో ఈ ప్రాజెక్టు నిర్మించాలని తలపెట్టారు. 137 బిలియన్ డాలర్ల ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం ముందు చైనా అతిభారీ ప్రాజెక్టుగా పేర్కొనే త్రీగోర్జెస్ ప్రాజెక్టు కూడా వెలవెలబోనుంది. ఈ ప్రాజెక్టు సాయంతో చైనా బ్రహ్మపుత్ర నదిలో జల ప్రవాహాన్ని నియంత్రించగలుగుతుంది. అంతేకాక భారీ మోతాదులో వరద నీటిని భారత భూభాగంపైకి వదిలి విధ్వంసం సృష్టించగలుగుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

## మహారాష్ట్రలో బిజెపి విజయానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం
### ఎన్‌సిపి (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ప్రశంస

**ముంబై, జనవరి 10:** ఎన్‌సిపి (ఎస్పీ) అధినేత శరద్‌పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఆయన ప్రశంసించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అనూహ్య విజయానికి ఆ సంస్థ ప్రధాన కారణమని అన్నారు. ముంబైలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి శరద్‌పవార్ మాట్లాడారు. గత యేడాది నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు, హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలని తెలిపారు. అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బిజెపి 132 సీట్లు గెలుచుకున్నదని అన్నారు. కాగా , అంకిత భావంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బిజెపి విజయానికి ఒక ఉదాహరణ అని శరద్ పవార్




తెలిపారు. అట్టడుగుస్థాయి వరకు ఆ సంస్థ కీలకంగా పని చేసిందని ఆయన కొనియాడారు. 17కోట్ల కార్పొరేషన్ల ఏర్పాట్లు, ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) ఓటు బ్యాంకు విశ్వాసాన్ని బిజెపి తిరిగి పొందడం కూడా ఎన్డీయే విజయానికి కారణాలని అన్నారు.



- కబ్జాదారుల గుప్పెట్లో... సర్వే నెం..307/3,308,283 భూములు..?
- జిరాయితీ ముసుగులో ఆక్రమణలకు తెర..?
- ప్రహరీలను నిర్మించుకొని... షెడ్లను వేసుకొని... మొక్కలు పెంచుకుంటూ కబ్జాదారులు పాగా..?
- ప్రజా ఫిర్యాదుల సైతం బుట్టదాఖలు..?
- ఆర్టీఐ దరఖాస్తులకు సైతం తప్పుడు నివేధిక..?
- నిర్లక్ష్యం ధోరణిలో 'గాజువాక మండల రెవెన్యూ యంత్రాంగం'
- జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే మరిన్ని వెలుగులోకి.....

# ప్రభుత్వ భూమికి ఎసరు..?



అగ్గిపుల్ల... కుక్క పిల్ల... సబ్బుబిళ్ళ.... కాదేది కవితకు అనర్హం అన్నారు మహాకవి శ్రీ.శ్రీ.... కొండలు... వాగులు... గెడ్డలు.. చెరువులు.. కాదేది కబ్జాకు అనర్హం అంటున్నారు నేటి భూ బాకాసురులు. ఖాళీ జాగా కనబడితే చాలు గెద్దల్లా వాలిపోయి.. తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమణలకు తెరతీస్తున్నారు. జిరాయితీ ముసుగులో పబ్లిక్ గా మొక్కలు పెంచుకొని, షెడ్లను నిర్మించుకొని ప్రవహరీలను కట్టుకొని ప్రభుత్వ భూములను నొక్కేస్తున్నారు. భావి తరాలకు అవసరమైన వేలకోట్ల ప్రభుత్వ భూమికి ఎసరు పెడుతున్నారు. ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించవలసిన రెవెన్యూ యంత్రాంగం 'కంచె చేనును మేసిన చందాన' కళ్ళుండి చూడలేని గాంధారిలా వ్యవహరించి కబ్జాకారులకు కొమ్ము కాస్తున్నారు. రక్షణ కల్పించవలసిన అధికారులు ఫిర్యాదుల సైతం బుట్టదాఖలు చేస్తూ.. అవినీతికి తెరతీస్తున్నారు. ఆర్టీఐ దరఖాస్తుకు సైతం తప్పుడు నివేధికనిచ్చి నాలుగు రాళ్ళు వెనకేసుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి... వివరాలలోకి వెళితే ...

**గాజువాక, జనవరి, 06, ప్రభాతవార్త**

గాజువాక మండలం పరిధి.. జీవీయంసీ 76వ వార్డు కణితి రెవెన్యూ సర్వే నెం 307/3లో సుమారు రెండు ఎకరాల 46 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. దీనిలో ఆక్రమణదారుడు సుమారు ఒక ఎకరా 39 సెంట్లు అక్రమించుకొని అందులో ఎకరా 14 సెంట్లులో కొబ్బరిమొక్కలు వేసి, మిగిలిన 25 సెంట్లులో ప్రహరిని నిర్మించి అందులో షెడ్లను ఏర్పాటు చేసుకున్నాడు. దీంతోపాటు సర్వేనెం.308లో ఉన్న సుమారు ఒక ఎకరా24 సెంట్లులో ఉన్న గెడ్డ స్థలంలో 43 సెంట్లును అక్రమించుకొని కొబ్బరిమొక్కలతో పాగా వేసాడు. అలాగే సర్వేనెం. 283లోని 30 సెంట్లు గెడ్డను సైతం అక్రమించేసాడు. అందులో ఉన్న నీరును సైతం రాత్రికి రాత్రి తొలగించి అందులో రెండు ఏళ్లవయస్సుగల కొబ్బరి మొక్కలు పాతి అక్రమించేసాడు. కొట్ల విలువైన ప్రభుత్వ భూమి అక్రమణకు గురికావడంతో గాజువాక మండల రెవెన్యూ అధికారలుకు ప్రజాసమస్యల పరిష్కారవేదికలో సైతం ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అయినా రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యందోరణితో ఉండడంతో సమాచార హక్కు చట్టాన్ని ఆశ్రియంచిన దానికి గ్రౌండ్ లెవల్ లో ఉన్నది ఉన్నట్లు సమాచారం ఇవ్వవలసిన అధికారులు రెండునెలలు కాలయాపన చేసి ఆదరా బాదరాగా తప్పులు తడకలతో నివేధికను పొందుపర్చారు.

**సర్వే రిపోర్టు భిన్నంగా.....**

సర్వే నెం..307/4లో ఎకర 39 సెంట్లు, 308 లో 43 సెంట్లు.. 283లలో 30 సెంట్లు గెడ్డకు సంబంధించిన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని గాజువాక మండలం ప్రభుత్వ సర్వేయర్ సైతం రిపోర్టు ఇవ్వగా దానిని పక్కదారి పట్టిస్తూ మదర్ డాక్కుమెంట్ లో గయాల్ అని ఉన్నా దానిని దాచిపెట్టి అక్రమణదారునికి అనుకూలంగా డి నోటిఫికేషన్ కోసం అక్రమణదారుడు ధరఖాస్తు చేసుకున్నట్లు నివేధికను అందజేసారు. అంతేకాకుండా అక్రమణదారుడుపై ఎటువంటి ల్యాండ్ గ్రాబింగ్ కేసును నమోదు చేయలేదు. అక్రమణలు జరిగిన చోట కాకుండా మరోకచోట ఆక్రమణదారునిక అనుకూలంగా హెచ్చరిక బోర్డులను వేసి మ...మ.. అనిపించేసారు. కాని కట్టిన అక్రమ నిర్మాణాలను, షెడ్లను తొలగించలేదు. ఇంత పబ్లిక్ ఆక్రమణదారుడు కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని నొక్కేస్తుంటే గాజువాక మండల రెవెన్యూ అధికారులు ఎందుకు మీనమీసాలు లెక్క పెడుతున్నారో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీని వెనుక దళారులద్వారా భారీ ఎత్తున్న చేతులు మారినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పై అధికారులకు అక్రమణదారునికి అనుకూలంగా నివేధికను ఇవ్వడంలో అంతర్యంమేమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒక గజం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిన కఠిన చర్యలు తప్పవని అధికారులకు ఏపీ సి.యం. నారా చంద్రబాబునాయుడు గట్టి వార్నింగ్ ఇచ్చిన రెవెన్యూ యంత్రాంగం పెడచెవిన పెట్టడం వెనుక అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి ప్రమేయం ఉందని పలువురు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టి పెడితే మరిన్ని ప్రభుత్వ భూఆక్రమణలు వెలుగులోకి రావడం ఖాయంఅని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించాలని, గ్రౌండ్ లెవల్ లో సమగ్ర ధర్యాప్తు చేపట్టి విలువైన ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని, అక్రమణదారులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ యంత్రాంగం పై చట్ట పరమైన చర్యలు తీసుకొవాలని పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఇదిలా ఉంటే ఇటీవల గాజువాక మండలం కార్యాలయం హంగులు అక్రమణదారుడి కనుసన్నలలోనే జరిగినట్లు ఆరోపణలు వ్యక్తం కావడం మరో విశేషం. దీనిపై గాజువాక మండల తహసీల్దార్ తోట శ్రీవల్లి ని వివరణ కోరగా......మదర్ డాక్యూమెంట్ లో గయల్ అని ఉంది అయితే డి నోటిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నందున దానిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటాం అని అలాగే ఆక్రమణ దారునిపై చట్ట పరమైన చర్యలు కూడా తీసుకుంటామని వివరణ ఇచ్చారు.



## సకాలంలో వాహనాల పన్ను చెల్లించండి :డి టి సి



**మాధవధార:జనవరి 09 ప్రభాతవార్త**

వాహనాలకు పన్నులు చెల్లించాల్సిన యజమానులు ఈ త్రైమాసిక పన్నులు సకాలంలో చెల్లించాలని విశాఖ జిల్లా ఉప రవాణా కమీషనర్ ఆదినారాయణ తెలిపారు. ఈ త్రైమాసిక నుంచి వాహన్ వెబ్ సైట్ ద్వారా పన్నులు చెల్లించవలసిన కారణంగా ముందుగానే ఆయా వాహన సంబంధిత మండల మెప్పింగ్, ఈకెవైసిలు వెబ్ సైట్ లో నమోదు చేయించుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాలలో మోటార్ వాహన కేసులు బకాయి ఉన్నచో త్వరితగతిన ఆ రాష్ట్రాలలోనే అపరాధ రుసుం చెల్లించాలని సూచించారు. ఆ వాహనాలకు ఏపీలో ఆన్ లైన్ లో టాక్స్ తీసుకోదు అని అన్నారు. ఈ విషయాని దృష్టిలో ఉంచుకుని ఆఖరి రోజు వరుకు ఉండి సాంకేతిక పరమైన సమస్యలతో ఇబ్బంది పడకుండా మోటార్ వాహనాల యజమానులు ముందుగానే పన్నులు చెల్లించడం వలన సమస్యలు పరిష్కరించుకోవచ్చునని ఉప రవాణా కమీషనర్ ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## మన్యంలో కొనసాగుతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

**చింతపల్లి జనవరి 10 ప్రభాతవార్త.**

మన్యంలో కనిష్ట ఉష్ణోగ్రతలు మళ్లీ తగ్గడంతో చలి తీవ్రత బాగా పెరిగింది. అరకు వేలీ 8.2, జి .మాడుగుల9.0, డుంబ్రిగూడ 9.2, అనంతగిరి 9.5, జీకే వీధి 9.8, హుకుంపేట 10.5, చింతపల్లి 10.6, కొయ్యూరు 13.1డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడిఆర్ వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి తీవ్ర చలిగాలులు వీస్తుండడంతో వృద్ధులు, చిన్నారులు అసౌకర్యానికి లోనవుతున్నారు. అలాగే ఉదయం 10 గంటల వరకు మంచు తెరలు వీడటం లేదు. దీంతో తప్పనిసరి ప్రయాణం చేయవలసిన ప్రయాణికులు ఫ్లడ్లైట్లను వేసుకొని నెమ్మదిగా ప్రయాణాలను కొనసాగిస్తున్నారు.

## వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు

**విశాఖపట్నం, జనవరి 10 ప్రభాతవార్త:**

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు తిరుమలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. పవిత్రమైనటువంటి ఏకాదశి పర్వదినాన స్వామి వారి దర్శనం పూర్వ జన్మ సుకృతం అని ఎమ్మెల్యే వంశీ అన్నారు.

## నాగులపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కర్రి సాయికృష్ణ

**ఎలమంచిలి, జనవరి, 10, ప్రభాతవార్త**

ఎలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, నాగులపల్లి గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ గారు. వీరితోపాటు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్ దాడి ప్రకాష్ గారు,కర్రి వాసు, మల్ల అప్పలనాయుడు,మల్ల గోవిందం, కాంద్రేగుల వెంకట్, మొల్లేటి రాంజీ,విల్లూరి సాయిరాం పాల్గొన్నారు..

## సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం పై అవగాహన సదస్సు



**విశాఖపట్నం, జనవరి 10 ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో గల తీరప్రాంత ఫిష్ లాండింగ్ కేంద్రాలు, ఫిషింగ్ హార్బర్, ఫిష్ మార్కెట్స్ నందు " సింగిల్ యూజ్ ప్లాస్టిక్ " వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి. లక్ష్మణ రావు గారు కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో చేరడ వలన మత్స్య సంపద, తాబేళ్లు, ఇతర సముద్ర జీవులపైన, సముద్ర వాతావరణం పై ప్రభావం కలుగుతుంది. విశాఖ అర్బన్ లో గల పెద్దజాలరిపేట బీచ్ ప్రాంతంలో మత్స్యకారుల సహకారంతో "కెన్" ఫౌండేషన్ అధ్వర్యంలో ప్లాస్టిక్ ఫిష్ లాండింగ్ కేంద్రంలో సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకారులకు " లైఫ్ జాకెట్స్" ను "కెన్" ఫౌండేషన్ వారు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అబివృద్ధి అధికారి ఆషాజ్యోతి, కార్పొరేటర్ రాజు, సంఘం ప్రెసిడెంట్ అప్పలరాజు, "కెన్" ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యూట్యూబర్ బకెట్ భాస్కర్‌కి

# 20 ఏళ్ల జైలు శిక్ష

### రూ.4 లక్షల జరిమానా

### ఆ మొత్తాన్ని బాధితురాలికి నష్టపరిహారంగా ఇవ్వాలని ఆదేశం

**విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త :**

మైనర్ బాలిక పై పలు మార్లు అత్యాచారానికి పాల్పడి, గర్భవతిని చేసిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెల్లడించింది నిందితుడికి 20 సం.ల కఠిన కారాగార శిక్ష తో పాటు నాలుగు లక్షల రూపాయల జరిమానా విధించింది. ఈ నాలుగు లక్షల రూపాయలను బాధితురాలికి నష్టపరిహారిగా అందించాలని కూడా ఆదేశించింది. ఈ సంచలన తీర్పుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2021 సంవత్సరంలో పెందుర్తి కి చెందిన నిందితుడు చిప్పాడ భార్గవ్ అలియాస్ ఫన్ బకెట్ భార్గవ్ 14 సంవత్సరాల యువతిని టిక్ టాక్ వీడియోల చిత్రీకరణ సాకుతో తన నివాసానికి తీసుకువెళ్ళి, బాధితురాలు దుస్తులు మార్చుకొనే నగ్న వీడియోలు తన వద్ద ఉన్నాయని ఆమెను బ్లాక్ మెయిల్ చేసి పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం బయటకు చెబితే ఆ వీడియోలను సామాజిక మాధ్యమాలలో బయటపెడతానని బెదిరించాడు. కొన్ని రోజులు తరువాత బాధితురాలికి కడుపు నొప్పి రావడంతో, బాధితురాలి తల్లి ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు బాలిక నాలుగు నెలల గర్భవతి అని తెలియజేశారు. ఈ విషయంపై బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు నగర పోలీస్ అధికారులు తెలియజేశారు. ఈ వ్యవహారంపై స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది విచారించారు. విచారణ ముగిసిన తర్వాత నిందితుడు చిప్పాడ భార్గవ్ అలియాస్ ఫన్ బకెట్ భార్గవ్ (27) నకు 20 సం.ల కఠిన కారాగార శిక్ష, రూ.4,00,000 జరిమానా విధించారు. అంతేకాకుండా ఆ జరిమానా మొత్తాన్ని బాధితురాలికి నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు ఇచ్చారు. కాగా ఈ కేసును నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ప్రయారిటీ కేసుగా తీసుకొని కోర్టులో ట్రయిల్ కు వచ్చి, కన్విక్షన్ పడేంత వరకూ పూర్తిగా మోనటరింగ్ చేయడం గమనార్హం.

## పండగ పేరుతో...

# రేట్లు పెంచేశారు

ఇచ్చింది. ఆరోజు ధర రూ.5,720 వరకూ పెంచారు అంటే, ప్రైవేట్ బస్సు యాజమాన్యం దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. విశాఖ నుంచి విజయవాడ వెళ్లేందుకు ఈనెల ఏడో తేదీ వరకు ఏసీ స్లీపర్ సీటు రూ.1,200, నాన్ ఏసీ స్లీపర్ రూ.900, ఏసీ చైర్ రూ.650 ఉండగా, 16, 17 తేదీల్లో ఏసీ స్లీపర్ రూ.1,500 నుంచి రూ.2,500 వరకూ పెంచేశారు. హైదరాబాద్ వెళ్లేందుకు విశాఖ నుంచి ఈనెల ఏడు వరకు ఏసీ స్లీపర్ రూ.1500 నుంచి రూ.రెండు వేలు, నాన్ ఏసీ రూ.1060-1,500 ఉండగా, వీటి ధరలను 15,16 తేదీల్లో ఏసీ స్లీపర్ రూ.3,200 నుంచి రూ.5,800కి పెంచేశారు. బస్సుల కేటగిరీని బట్టి నాన్ ఏసీ స్లీపర్ రూ.2,500 నుంచి రూ.3,200కి పెంచేశారు. వీటితోపాటు విజయవాడ నుంచి తిరుగు ప్రయాణాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, 16,17 తేదీల్లో ఏసీ స్లీపర్ టిక్కెట్ రూ.1,500 నుంచి 2,500 మధ్య, ఉంది. నాన్ ఏసీ స్లీపర్ రూ.1,500, అదే నాన్ ఏసీ చైర్ అయితే రూ.970 నుంచి రూ.1,100 మధ్య పెంచేశారు. విశాఖ నుంచి ప్రతిరోజూ విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు 54 ట్రావెల్స్ సంస్థలకు చెందిన 110 బస్సులు వెళుతుంటాయి. పండుగ సీజన్‌లో వీటి సంఖ్య కొంతవరకూ పెరుగుతుంది. సంక్రాంతి సీజన్‌లో వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రతిరోజూ మూడు వేల మంది నగరానికి వస్తారు. వీరంతా పండుగ తర్వాత తిరుగు ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. అందరిపైనా టిక్కెట్ పెంపు భారం పడుతుంది. ప్రైవేటు బస్సుల యాజమాన్యాల దందాను నియంత్రించాల్సిన బాధ్యత రవాణా శాఖ అధికారులపై ఎంతైనా ఉంది

## కోడిపందాలు ఆడుతున్న గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి పై కేసు



**అతనితో పాటు మరో 28 మంది పై కూడా..**
**కోడి పందేల స్థావరం పై టాస్క్ ఫోర్స్ దాడి**
**రూ.2.07 లక్షల నగదు స్వాధీనం**

**ఆనందపురం జనవరి 10, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని రామవరంలో భారీ ఎత్తున కోడి పందేలు నిర్వహిస్తున్నారని అందిన సమాచారం మేరకు శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ మేరకు కోడి పందేలు ఆడుతున్న వైసీపీ నేత గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య తో పాటు మరో 28 మంది పై పోలీసులు కేసు నమోదు చేసి ఆనందపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. పందెం రాయుళ్ల వద్ద నుంచి భారీ ఎత్తున నగదు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామవరం శివారు మామిడితోటలో విశాఖ, గాజువాక, పెందుర్తి, ఆనందపురం మండలంలోని పలు ప్రాంతాలు నుంచి వచ్చిన కొంత మంది కోడి పందేలు నిర్వహిస్తున్నారని టాస్క్ ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ ఎ.భాస్కరరావు, ఆనందపురం ఎస్ఐ గంట్యాడ సంతోష్, సిబ్బంది కోడి పందేలు స్థావరం పై నలుమూలలు నుంచి దాడి చేశారు. ఈ సంఘటనలో గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్యతో పాటు మరో 28 మంది పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ.2.07 లక్షల నగదు, 8 కోడి పుంజులు, 20 కోడి కత్తులను స్వాదీనం చేసుకున్నారు. పందెం రాయుళ్లు తో పాటు పట్టుబడిన కోడిపుంజులను ఆనందపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ భాస్కర రావు మాట్లాడుతూ పండగ సందర్భంగా ఎక్కడైనా కోడి పందేలు, పేకాటలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంతటి వారైనా ఉపేక్షించ బోమని స్పష్టం చేశారు.

## నితీష్ కు గంటా అభినందన



**మధురవాడ, జనవరి 10:**

ఆస్ట్రేలియా టెస్టులో అద్భుతమైన సెంచరీతో ప్రపంచవ్యాప్తంగా విశాఖ ఖ్యాతిని చాటిన లోకల్ బాయ్ కె.నితీష్ కుమార్ రెడ్డిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం అభినందించారు. కొడుకుని స్టార్ క్రికెటర్ చేయాలనే ఆశయంతో నితీష్ తండ్రి ముత్యాల రెడ్డి అనేక కష్టాలు చూశారని, ఆయన త్యాగానికి నితీష్ గుర్తింపు లభించేట్టు చేశాడని ప్రశంసించారు. భవిష్యత్ లో మరింతగా రాణించి అంతర్జాతీయ క్రికెట్ లో అత్యుత్తమ ఆటగాడిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. నితీష్ కు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.ప్రశాంత్ కూడా ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆంధ్రకు మరింత పేరు ప్రఖ్యాతలు తెచ్చేలా ప్రతిభ కనబరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సెక్యులరిజం బతికి ఉండాలంటే దేశంలో కాంగ్రెస్ ఉండాలి

**విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త**

పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్ కోసం బిజెపి నాయకులు నీకు ఫోన్ చేసింది పలకలేదు, సెంట్రల్ హోమ్ మినిస్టర్ అమిత్ షా అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ భజన చేస్తుందని ఉన్నారని ఎందుకు అంబేద్కర్ పేరు ఎత్తకూడదు ఆయన చెప్పాలని ఆమె ప్రశ్నించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల దేశంలో ప్రజలంతా కాపాడబడుతున్నారని, ప్రజలకు ఓటు హక్కు వచ్చిందని, అనేక భాషలు మతాలు ఒకటిగా ఉండి స్వేచ్ఛగా బ్రతకగలుగుతున్నారని ఆమె తెలిపారు. అంబేద్కర్ పేరు చెప్తేనే బిజెపికి నచ్చకపోతే వెనుకబడి కులాలకు రిజర్వేషన్లు ఏ విధంగా కాపాడుతారని ఆమె ప్రశ్నించారు. ప్రజలు బిజెపి చేస్తున్న పనులను గమనిస్తున్నారని ఆమె తెలిపారు. పార్లమెంట్లో నిండు సభలో ఇంత జరిగితే కనీసం టిడిపి, వైసిపి ఏమీ మాట్లాడలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి బిజెపితో సక్రమ సంబంధం పెట్టుకుంటే, వైసిపి అక్రమ సంబంధం పెట్టుకుందని ఆమె ఆరోపించారు. ఈమధ్య మోడీ విశాఖ పర్యటనలో విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజశేఖర్ రెడ్డి ఆనాడు బిజెపిని వ్యతిరేకించారని అటువంటి రాజశేఖర్ రెడ్డి కుమారుడు గా బిజెపితో అక్రమ సంబంధం పెట్టుకోవడం ఏమిటని ఆమె దుయ్యబట్టారు. వీరిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసులు అని ఏ విధంగా చెప్పుకుంటామని తెలిపారు. సెక్యులజం బ్రతికి ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలో ఉండాలని ప్రజలను కోరారు. ఘోరంగా అవమానించిన అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని, లేదంటే మోడీ మంత్రివర్గం నుంచి తప్పించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం 11 జనవరి 2025







స్థానిక ఎంపీపీ కాలనీలో ఉన్న శ్రీ సౌభాగ్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు

- మిగతా 6 లో..



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు.







ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలం శ్రీ వరాహ నరసింహస్వామి ఆలయంలో ఉత్సవమూర్తుల ఊరేగింపు సేవలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు.

# పండగ పేరుతో.. రేట్లు పెంచేశారు..

- మొదలైన ప్రైవేట్ ట్రావెల్స్ దందా
- పట్టించుకోని అధికార యంత్రాంగం

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:

**సంక్రాంతి పండుగ వస్తే సొంత ఊళ్ళకు వెళ్లాలన్న తాపత్రయం చాలా మందికి ఉంటుంది. ఆర్టిసి, రైల్వే, విమాన టికెట్లు లభించకపోవడంతో చాలామంది ప్రైవేట్ బస్ సర్వీసులను ఆశ్రయిస్తుంటారు. దీనిని అదునుగా చేసుకుని ప్రైవేట్ బస్సుల యాజమాన్యం భారీగా రేట్లు పెంచి, ప్రయాణికులు జేబులు ఖాళీ చేయిస్తుంది. ఏటా ఈ తంతు జరుగుతున్న అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు మీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ప్రయాణం తప్పనిసరి కావడంతో భారీ మొత్తాన్ని చెల్లించి ప్రైవేట్ బస్సులోనే ప్రయాణం చేయాల్సి వస్తోంది. విశాఖలో జరుగుతున్న ఈ ప్రైవేట్ బస్సు యాజమాన్యాల దందా గురించి ఒకసారి తెలుసుకుందాం.**



ప్రైవేటు బస్సులుకు డిమాండ్ పెరగడంతో వారం రోజుల కిందట ఉన్న ధరల కన్నా, 50 నుంచి 100 శాతం వరకు పెంచేశారు. హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రి తదితర ప్రాంతాల నుంచి విశాఖకు అత్యధిక సంఖ్యలో ప్రయాణికులు వస్తూ ఉంటారు. దీంతో ఈ మార్గాలలో ప్రయాణించే బస్సు చార్జీలను గణనీయంగా పెంచేశారు. ఎక్కువగా ఉండడంతో ఆయా మార్గాల్లో టిక్కెట్ల రేట్లను భారీగా పెంచేశారు. ఈనెల ఒకటిన హైదరాబాద్ నుంచి విశాఖపట్నం రావాలంటే ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో టికెట్ 1500 రూపాయల నుంచి 2000 రూపాయల వరకు ఉండేది. అదే ఈరోజు టికెట్ రేట్లను పరిశీలిస్తే రూ.3,200 రూపాయలు వరకు పెరిగింది. 14వ తేదీకి టికెట్ తీసుకుందామని వెళ్లిన ప్రయాణికులకు ప్రైవేట్ బస్సుల యాజమాన్యం గట్టిగానే షాట్

వివరాలు 6లో..



నాగులపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కర్రి సాయికృష్ణ

వివరాలు 6లో..



సెక్యులరిజం బతికి ఉండాలంటే దేశంలో కాంగ్రెస్ ఉండాలి

6 లో..

## జాతీయ స్థాయిలో గీతం ఎంబిఎ విద్యార్థుల ప్రతిభ



- వార్త 8లో..

## నేడు కూడారై ఉత్సవం

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:



ధనుర్మాసం వ్రత పూజలో భాగంగా గోదా అమ్మవారిచే శ్రీరంగనాథునికి నివేదించ బడిన అత్యంత పవిత్రమైన కూడారై ఉత్సవం శ్రీ శరణ్య వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఉ.5.30 నుండి 12.30 వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగును. భక్తులు విరివిగా పాల్గొని సంపూర్ణ వజ్ర కవచము లో స్వామి, అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించ వలసిందిగా పైడా కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9505840101 ఫోన్ నెంబర్లు సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.



శాంతి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన గండి బాబ్జి

మిగిలింది 8లో..



## మన్యంలో కొనసాగుతున్న కనిష్ట ఉష్ణోగ్రతల

- వార్త 6లో..



## యూట్యూబర్ బకెట్ భాస్కర్‌కి 20 ఏళ్ల జైలు శిక్ష

- వార్త 6లో..

## భోగి మంటలు తారు రోడ్లపై వేయొద్దు



జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్

- వార్త 8లో..



## కోడిపందాలు ఆడుతున్న గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడిపై కేసు

అతనితో పాటు మరో 28 మంది పై కూడా.. కోడి పందేల స్థావరం పై టాస్క్ ఫోర్స్ దాడి రూ.2.07 లక్షల నగదు స్వాధీనం

- వార్త 6లో..






# సత్య డిగ్రీ పీజీ కళాశాలలో ఫోక్సకన్ క్యాంపస్ డ్రైవ్

మాధవధార :జనవరి 10 (ప్రభాతవార్త)



స్థానిక విజయనగరం సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం ఫోక్సకన్ వారిచే క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో బి ఎస్ సి విద్యార్థులు హాజరు అయ్యారు. వారికీ జామ్ మరియు గ్రూప్ డిస్కషన్స్ మరియు ఇంటర్వ్యూ నిర్వహించి 20 మంది విద్యార్థిని,విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఫోక్సకన్ ఆదికృత హెచ్ ఆర్ వారికీ 2.5లక్ష ల ప్యాకేజీ తో కంపెనీలో అపాయింట్మెంట్ లెటర్ అందజేశారు. ఫాక్స్‌కాన్ అనేది ప్రముఖ తైవానీస్ ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీ, ఇది భారత్‌లో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాలలో అనేక యూనిట్లను నిర్వహిస్తుంది. ఇది ఆపిల్ వంటి అంతర్జాతీయ టెక్ దిగ్గజాలకు ప్రధాన సరఫరాదారు, ఐఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ భాగాలను భారతదేశంలో తయారు చేస్తుంది. ఫాక్స్‌కాన్ విస్తరణ భారత ప్రభుత్వ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి అనుగుణంగా ఉండి, దేశీయ ఉత్పత్తిని పెంచడం మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా కొనసాగుతోంది. ఎంపికైన విద్యార్థులను ఉద్దేశించి కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. దానికి తగ్గట్టు వారు ఎల్లప్పుడూ తయారు అయ్యి ఉండాలని విద్యార్థులకు తెలిపారు. సత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ విద్యార్థులకు మరిన్ని అవకాలను కల్పిస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి,ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సురుపునాయుడు,ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్లు షాజీ నాయర్,లెఫ్టినెంట్ ఉదయ్ కిరణ్ ఉన్నారు.

# వైభవంగా సింహాద్రినాధుని వైకుంఠ ద్వార దర్శనం

## తరలి వచ్చిన వేలాది మంది భక్తులు

## తొలి దర్శనం చేసుకున్న అశోక్ గజపతి రాజు కుటుంబ సభ్యులు





సింహాచలం జనవరి 10 ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామి ఉత్తర ద్వార దర్శనం ఘనంగా నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు స్వామివారి దర్శనాన్ని భక్తులు కల్పించారు. 10 .30 వరకు భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. ఒంటిగంట నుంచి వైది కార్యక్రమాలు పంచరాత్ర ఆగమ శాస్త్రాన్ని అనుసరించి ఆలయ అర్చకులు శుక్రవారం తెల్లవారుజామున ఒంటిగంటకు స్వామిని సుప్రభాత సేవతో మేల్కొల్పి ఆరాధన నిర్వహిస్తారు అనంతరం సోము వారి ఉత్సవ మూర్తి గోవింద రాజు స్వామి కి వైకుంఠనాధుని అలంకరణ చేసి శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల తో సహా పల్లెకిలో అధిష్టింప చేశారు. ఆలయ బేడ మండపంలో 3.30 నుంచి 4. గంటల కు స్వామి ప్రధాన ఆలయ ఉత్తర ద్వారం వద్దకు తీసుకువచ్చి ఆయనపై ఉండే మేలిముసుకుని తొలగించి. సాంప్రదాయం మేరకు అక్కడ దేవస్థానం అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం స్వామిని ఉత్తర రాజగోపురంలో కొలువుంచారు. ఉదయం 10:30 వరకు అక్కడే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు 10:30 నుంచి 11:30 వరకు సింహగిరి మడ వీధిలో తిరుపతి నిర్వహించారు. స్వామివారిని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పిజివియర్ నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీనివాసరావు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు

## అనంతపద్మనాభస్వామి సన్నిధిలో

# అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

## భక్తులతో కళకళలాడిన ఆలయం





పద్మనాభం,జనవరి 10, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి గాంచిన అనంత పద్మనాభస్వామి సన్నిధిలో ఉన్న కుంతీమాధవస్వామి ఆలయంలో ఈ.ఓ.ఎస్.నానాజీబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవ వేడుకలు ఉత్సవ కమిటీ సహాయంతో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కళకళలాడింది. అయితే వేకువ జామున ఆలయ ప్రధాన అర్చకుడు సీతారామాంజనేయస్వామి అర్చక బృందం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తులతో స్వామివారిని హంస వాహనంపై ఊరేగింపు సేవ నిర్వహించారు. అలాగే ఎనిమిది గంటలకు ఆలయంలో ప్రత్యేకంగా పూలపందిరిలో ఏర్పాటు చేసిన హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతంగా అనంతుడు భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. ముందుగా ఎంపీపీ కె.రాంబాబు, సర్పంచ్ పాప,ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, నాయకులు ఎర్రినాయుడు, పద్దు, పైడిరాజు,సన్నిబాబు,రమణలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు స్వామికి విశేష పూజలు చేసారు. అనంతరం కుంతీమాధవస్వామిని దర్శించుకొని పూజలు చేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గొర్రుపోటు లక్ష్మి, పి.చిన్నారావు, నాయకులు దామోదరరావు, లక్ష్మణరావు,సన్యాసినాయుడు, సత్యనారాయణ, ఎర్రిబాబు పాల్గొన్నారు.

## బిహెచ్ పివి పూర్వపు ఎంప్లాయిస్ సన్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



గాజువాక,జనవరి 10,ప్రభాతవార్త:

బిహెచ్ పివి పూర్వపు ఎంప్లాయిస్ సన్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ 2025 ప్రారంభమయ్యింది. సంక్రాంతి సందర్భంగా బి హెచ్ పి వి క్రీడా మైదానం లో శుక్రవారం ప్రారంభమైన ఈ టోర్నమెంట్ ను 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 2025 సంక్రాంతి కానుకగా ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిహెచ్పివి పూర్వపు ఎంప్లాయి సన్స్ బ్యాచ్ ఆర్గనైజర్స్ రాము, డాన్సర్ రమేష్ ,రవి, ఎస్ఎస్ఎస్ రవి పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో గీతం

## ఎంబిఎ విద్యార్థుల ప్రతిభ

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:

ప్రముఖ మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఇ4 దవలప్‌మెంట్ జాతీయ స్థాయిలో ఎంబిఎ విద్యార్థులకు నిర్వహించిన అంతర్‌కళాశాలల సమ్మర్ ప్రాజెక్టు పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన ఐదుగురు ఎంబిఎ విద్యార్థులు ఉత్తమ ప్రాజెక్టు నివేదికకు గాను సమ్మర్‌ట్రైనీ అవార్డులను సాధించారు. గత ఏడాది వేసవిలో ఎంబిఎ విద్యార్థులు తమ ఆఖరి సంవత్సరం నిర్వహించే ప్రాజెక్టులపై జాతీయ స్థాయిలో ఇ4 దవలప్‌మెంట్ సంస్థ ఈ పోటీలను నిర్వహించింది. ఆన్‌లైన్ విధానంలో జరిగిని ఈ పోటీలకు దేశంలోని 60 నగరాలలోని 250 బిజినెస్ స్కూల్స్‌కు చెందిన 13 వేల మంది విద్యార్థులు పోటీ పడ్డారు. విద్యార్థుల ప్రాజెక్టుకు గల ప్రాధాన్యత, వ్యక్తి గత ఇంటర్వ్యూలో కనబరిచిన ప్రతిభ, మేనేజ్‌మెంట్ అంశాలపై విశ్లేషనాత్మక పరిణతి, విద్యార్థులకు మెంటార్‌గా వ్యవహరించే అధ్యాపకుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఈ అవార్డులను శుక్రవారం తేది:10%-01-%2025న ప్రకటించారు. గీతం ఎంబిఎ విద్యార్థులు చెరుకూరి సితార, జి.వి.విజయరత్న ప్రవల్లిక, పి.అంకిత, ఎస్.జ్యోత్స్న, అలీఘలీ దేశంలోని 100 మంది నైపుణ్యం గల ఎంబిఎ విద్యార్థుల జాబితాలో ఎంబిఎ సమ్మర్ ట్రైనీ అవార్డుకు ఎంపికయ్యారని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు వెల్లడిరచారు. గీతం లోని యుజి, పిజి కోర్సులను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్నామని, హార్వర్డ్ కేస్ స్టడి సిలబస్‌లో భాగంగా చేశామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను, వారికి మెంటార్‌గా వెనక ఉండి మార్గదర్శకం వహించిన అధ్యాపకులను ఆయన అభినందించారు. జాతీయ స్థాయి గుర్తింపు ద్వారా ప్రముఖ కార్పోరేట్ సంస్థలలో విద్యార్థులకు అవకాశాలు లభించగలవన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు ఒక చరిత్ర

## భీమిలి ఎమ్మెల్యే గంటా



ఆనందపురం, జనవరి 10 ప్రభాతవార్త

ఒకేరోజు రూ.2.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడం చరిత్రగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. తన 30 ఏళ్ల రాజకీయ అనుభవంలో ఇంత భారీ పెట్టుబడులకు శ్రీకారం చుట్టడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. బోయపాలెం పైడా కాలేజీలో శ్రీ శరణ్య వెంకటేశ్వర స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయడంలో భాగంగానే ఎన్నడూ లేనంత స్థాయిలో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దీని వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి ఎంతగానో ఉందన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు 2026 జూన్ లో అందుబాటులోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం ముఖచిత్రమే మారిపోతుందని చెప్పారు. తిరుపతిలో జరిగిన ఘటన దురదృష్టకరమని, అందరినీ బాధతో కలచి వేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్ని విషయాలను స్వయంగా సమీక్షిస్తున్నారని, బాధ్యులపై ఇప్పటికే ప్రాథమిక చర్యలు తీసుకున్నారని వివరించారు. జ్యుడీషియల్ విచారణలో మరిన్ని అంశాలు బయటకు వస్తాయన్నారు. పర్వదినాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకునే సింహాచలంలో పటిష్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## సింహాచలం వైకుంఠ ఏకాదశి ఉత్సవంలో

# ఉక్కు ఉద్యోగి మోడేకుర్తి సేవలు

గాజువాక,జనవరి 10,ప్రభాతవార్త :



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఎమ్ ఎమ్ ఎస్ ఎమ్ విభాగం, ఈ సి ఆర్-3 సెక్షన్ లో జెనరల్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న మోడేకుర్తి వీరవెంకట సత్యనారాయణ పలుస్వచ్ఛందసేవా కార్యక్రమాలలో అంకితభావంతో చురుకుగా పాల్గొంటూ వుంటారు. ఈ నేపధ్యంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా సింహాచలం దేవస్థానం శ్రీవరాహాలక్ష్మీ నృసింహస్వామివారి కొండపై ఉత్తరద్వార దర్శనం సందర్భంగా దేవస్థానం పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ కంట్రోల్ రూమ్ నుండి భక్తులకు మైక్ లో పలు సూచనలు చేస్తూ తన స్వచ్ఛంద సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. శుక్రవారం తెల్లవారు ఝామునుంచి మధ్యాహ్నం ఉత్తర ద్వార దర్శనం పూర్తయ్యేవరకు నిరాఘాటంగా మైక్ అనౌన్స్మెంట్ చేయడం పట్ల దేవస్థానం అధికారులు సత్యనారాయణ ను అభినందించారు. కాగా, మోడేకుర్తి సత్యనారాయణ గత నాలుగు సంవత్సరాలుగా సింహాచలం దేవస్థానం లో చందనోత్సవం, గిరిప్రదక్షిణ,వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వచ్ఛందంగా దేవస్థానం,పోలీస్ డిపార్టు మెంట్ తరపున మైక్ అనౌన్స్మెంట్ ద్వారా భక్తులకు సూచనలు చేసి అధికారుల ప్రశంసలు పొందారు.

# సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు







ఆనందపురం జనవరి 10, ప్రభాతవార్త

సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆనందపురంలో గల ది హైస్కూల్ ప్లే స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి గంగరాజు, డిగ్రీ కాలేజి విశ్రాంత ప్రిన్సిపల్ దాలిగురువులు, వైద్యులు చందక త్రినాధ్ నాయుడు, బద్దపు బంగార్రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ సంక్రాంతి లాంటి పండుగలు పూర్వికులు నుంచి వారసత్వంగా లభించాయని తర్వాత తరాలకు కూడా వాటిని అందించడానికి అందరూ కృషి చేయాలని చెప్పారు. హరిదాసుల, ముత్తైదువల వేషధారణలు రంగు రంగుల పతాంగాలు ఎగురవేయటం, భోగిమంటలు, డూ డూ బసవన్న వంటి వాటిని ప్రదర్శించారు. సంక్రాంతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన నృత్యం ఆకట్టుకుంది. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కాకర సురేష్ కుమార్, ప్రిన్సిపల్ కుప్పల లహరి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న వైకుంఠ ఏకాదశి వైభవోత్సవం

జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త



ఆర్కేబీచ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ పాండురంగ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో నాట్యం స్కూల్ ఆఫ్ కూచిపూడి వారి ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా నిర్వహించిన వైకుంఠ ఏకాదశి వైభవోత్సం అందరినీ ఆకట్టుకుంది . ఈ కార్యక్రమాన్ని పారిశ్రామికవేత్త కె.కుమార్ రాజా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మట్టపల్లి హనుమంతరావు హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతీయ కళలు సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచాయిన్నారు. కళాకారులు ప్రదర్శించిన శ్రీ వెంకటేశ్వర కళ్యాణం నృత్యరూపకం , శ్రీ గోదాదేవి వైభవం ప్రత్యేకతను సంతరించుకుంది . అతిథుల చేతుల మీదుగా కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ సభాధ్యక్షులుగా వ్యవహరించగా ఆలయ ఈవో ఏ దేవుళ్ళు , పారిశ్రామికవేత్త ఎం హనుమంతరావు , నాట్యగురువు భానురేఖ తదితరులు పాల్గొన్నారు . సంస్థ కళాకారులు ప్రదర్శించిన వివిధ నృత్యాంశాలు అందర్నీ ఆకట్టుకున్నాయి .

## శాంతి భౌతిక కాయానికి

# నివాళులు అర్పించిన గండి బాబ్జి

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:

తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన కంచరపాలెం ఇందిరానగర్ చెందిన శాంతి భౌతిక కాయానికి రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . కూటమి ప్రభుత్వం ఆమె కుటుంబానికి అండగా నిలబడుతుందని చెప్పారు .

# జీ తెలుగులో సంక్రాంతి వినోదం

ఆరిలోవ , జనవరి 10, ప్రభాతవార్త

జీ తెలుగులో ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రమాలతో వినోదం పంచేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. నూతన సంవత్సరాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో ప్రారంభించిన జీ తెలుగు తాజాగా కాకినాడలో వ్యక్తి అతిథిగా సంక్రాంతి సంబరాలను సంక్రాంతి సంబరానికి వస్తున్నాం ఈవెంట్ లో వైభవంగా నిర్వహించిందని ఈ కార్యక్రమాన్ని జనవరి 11 శనివారం సాయంత్రం 6 గంటలకు పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్ బాస్టర్ కల్కి 2898 ఏడి సినిమాను ఓల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా, జనవరి 12 ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు సంక్రాంతి సంబరాలు ఫైర్ వైస్ వైల్డ్ ఫైర్ ప్రత్యేక కార్యక్రమ, జనవరి 13, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుందని అన్నారు. కాకినాడ వేదికగా జరిగిన సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం కార్యక్రమంలో జీ తెలుగు తారలతో పాటు సంక్రాంతికి వస్తున్నాం సినిమా నుండి విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి హీరోయిన్ల ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, నటులు రాజేంద్ర ప్రసాద్, గౌతమి, శ్రీ లక్ష్మి శివ పార్వతి కమెడియన్ శ్రీనివాస్ రెడ్డి, నిర్మాత శిరీష్ పాల్గొని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారని, యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యతలుగా వ్యవహరించినట్లు తెలిపారు.

## కుంతీమాధవస్వామి ఆలయంలో

# ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు.





పద్మనాభం, జనవరి 10, ప్రభాతవార్త:

పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న కుంతీమాధవస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకల సందర్భంగా శుక్రవారం ఆనందపురం మండలం గుడిలోవ సరస్వతీ విద్యావిహార్ పాఠశాల విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలకు తర్పణాలు ఇవ్వడం, రైతులు ఎద్దులు తోలడం, పులివేశాలు, కోడిపందేలు, సాంప్రదాయ పిండివంటలు, హరదాసులు తదితర పిల్లలు వేషదారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇటువంటి తెలుగువారి సాంప్రదాయ పండుగలను కనుమరుగు కాకుండా చూడాల్సిన భాద్యత అందరిపైనా ఉందని ఎంపీపీ రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఒ నానాజీబాబు, నాయకులు పద్మనాభం, ఎర్రినాయుడు, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

# అనంతపద్మనాభస్వామికి భక్తి శ్రద్ధలతో పుష్ప యాగం

పద్మనాభం, జనవరి 10, ప్రభాతవార్త :



పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం రాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పుష్పయాగంను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సూచినలు మేరకు ఆలయంలో సహస్ర దీపాలంకరణ చేసారు. అలాగే 12 రకాల పుష్పాలను కోలాటం, సన్నాయి మేళాలతో అధిక సంఖ్యలో భక్తులు గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆలయానికి చేరుకున్న పుష్పాలతో అర్చకులు స్వామివారికి వేదమంత్రాలతో పుష్పయాగం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ తాలాడ పాప, నాయకులు ఎర్రినాయుడు, పద్మనాభం, పైడిరాజు,సన్నిబాబు, పాల్గొన్నారు.

# 48 గంటల్లో జనన ధ్రువీకరణ పత్రాల జారీ కేంద్రం ప్రారంభం

## ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం



జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సిపిసిఆర్)ఆదేశాల మేరకు వన్ టౌన్ లోని గవర్నమెంట్ విక్టోరియా ఆసుపత్రిలో దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో తప్పులు సరిచేసి నూతన జనన ధ్రువీకరణ పత్రాలు జారీ కేంద్రం ప్రారంభిస్తుండడం హర్ష ణీయమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో శుక్రవారం పిల్లల జనన ధ్రువీకరణ పత్రాల్లో తల్లిదండ్రుల పేర్లు సవరణలతో 48 గంటల్లో జారీ కేంద్రం ప్రారంభమైంది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం,గవర్నమెంట్ విక్టోరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.ఉష,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉప్పాడ జీవన్ సంతోష్ కుమార్ ల చేతులు మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ 31 న ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సమీక్ష సమావేశంలో ఎన్నో ఏళ్లుగా పిల్లల జన్మ దిన నమోదులో తప్పులు సరిచేయడంలొ జరుగుతున్న తాత్సారం,ఇబ్బందులపై చర్చించామని అన్నారు,రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో ఇదే మాదిరి ప్రత్యేక కేంద్రాల ఏర్పాటుకు తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ఉన్నతాధికారులకు అదేశాలిచ్చినట్టు సీతారాం చెప్పారు. గవర్నమెంట్ విక్టోరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో త్వరిత గతిన ఈ ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభించామన్నారు, ఈ కార్యక్రమంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్లు ఎం.వి.రమణ కుమారి,జి.శ్రీలత,ఆసుపత్రి హెడ్ నర్స్ జి.చంద్ర కళ,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు టీజేఎఫ్ తోనే సాకారం కావాలి

## సంస్కృతి, సంప్రదాయాలు చాటిచెప్పడం అభినందనీయం

## నగర పోలీసు కమిషనర్ - శంఖబ్రత బాగ్చీ వెల్లడి

## ఘనంగా తెలుగు జర్నలిస్టుల ఫోరమ్ సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం, జనవరి 10) ప్రభాతవార్త



జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించాలన్న కోరిక నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. ఆ కల టీజేఎఫ్ తోనే సాకారం కావాలని ఆకాంక్షించారు. టీజేఎఫ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. తెలుగు జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ, గతంలో టీజేఎఫ్ జర్నలిస్టుల భద్రత కోసం హెల్మెట్ల ను పంపిణీ చేసిన కార్యక్రమం తనకు ఎంతో నచ్చిందని, ఇది ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనంందంగా ఉందన్నారు. పాత్రికేయులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఉపకార్ ట్రస్టు ద్వారా చేయూతను అందిస్తామని సినీ హీరో కంచర్ల ఉపేంద్ర అభయమిచ్చారు. ఇలాంటి కార్యక్రమానికి తనను ఆహ్వానించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, తెలుగు జర్నలిస్టుల ఫోరమ్ సంక్రాంతి వేడుకల్లో తన సొంత కుటుంబంతో పాల్గొన్నంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. జర్నలిస్టులకు ఎటువంటి సమస్య వచ్చినా ఎలాంటి పోరాటానికైనా సరే చేయడానికి సిద్ధంగా ఉన్నానని బీజేపీ అరకు పార్లమెంట్ ఇన్ చార్జి పరశురామ రాజు తెలిపారు. పని ఒత్తిడిలో అలసిపోయే జర్నలిస్టులు ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం తెలుగు జర్నలిస్టుల ఫోరమ్ చాలాకాలంగా అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగానే సంక్రాంతి సంబరాలు నిర్వహించామని తెలుగు జర్నలిస్టు ఫోరమ్ (టీజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఈశ్వర చౌదరీ వెల్లడించారు. ఈ సందర్భంగా వేడుకల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. సంక్రాంతి సంబరాల వేడుకల్లో భాగంగా సంక్రాంతి కానుకలను జర్నలిస్టులకు ముఖ్య అథిధులు చేతులు మీదుగా అందచేసారు. ఈ వేడుకల్లో తెలుగు జర్నలిస్టు ఫోరమ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. జార్జ్, విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రావు, కార్యదర్శి పీటర్ ప్రదీప్, వైస్ ప్రెసిడెంట్ వెంకట్ తో పాటుగా గౌరవ సలహాదారు ముళ్లపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# భోగి మంటలు తారు రోడ్లపై వేయొద్దు

## జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త :

నగరంలో ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగలలో భోగి పండుగ ప్రత్యేకమని, దాన్ని నగర ప్రజలు తారు రోడ్లపై వేయరాదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జివిఎంసి నిధులతో నగర ప్రజల సౌకర్యార్థం వేసిన రోడ్లపై భోగిమంటలు వేయడం ద్వారా రోడ్లపై తారు కరిగి రోడ్లపై గుంతలు ఏర్పడడం వలన నగర సుందరీకరణ కోల్పోవడమే కాకుండా, జివిఎంసికి ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, అందువలన రోడ్లపై భోగిమంటలు వేయకుండా మైదానం లేదా ఖాళీ ప్రదేశాలలో ప్రజలు భోగిమంటలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భోగిమంటలు రోడ్లపై వేయడం వలన వాహనదారులకు అసౌకర్యం కలగడమే కాకుండా ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. భోగి మంటలు తారు రోడ్డుపై వేసే వారిపై జరిమానా విధించడమే కాకుండా చట్టపరమైన చర్యలు చేపడతామని కమిషనర్ హెచ్చరించారు. భోగి మంటలు తారు రోడ్ల పైన, పార్కులలో ఏర్పాటు చేయకుండా ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోలు సహకరించి రోడ్లను పాడుచేయకుండా ఔత్సాహికులకు అవగాహన కల్పించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న బుద్ధ



అనకాపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవుని గుమ్మం దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉత్తర ద్వారం ద్వారా మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం మండపంలో దేవస్థానం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు నాగ జగదీష్‌కు శాలువాతో సత్కరించారు. అలాగే శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం అధ్యక్షులు కర్రీ సన్యాసిరావు బిజెపి నాయకులు కొణతాల అప్పలరాజు, కొణతాల వాసు కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల ముకుంద, కల్లూరి శ్రీనివాసరావు, విల్లూరి పరమేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎంపీ కప్ క్రికెట్లో విజేతగా నిలిచిన అనకాపల్లి జర్నలిస్ట్ టీం

అనకాపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కప్ పేరిట నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడ పోటీల్లో అనకాపల్లి జర్నలిస్ట్ టీం విజయం సాధించింది. శుక్రవారం అరవింద్ టీం లెవెన్ టీంతో జరిగిన మ్యాచ్లో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన అరవింద్ టీం 8 ఓవర్లకు 89 రన్స్ చేశారు. జర్నలిస్ట్ టీం 6 ఓవర్లలో రన్స్ కొట్టి విజయం సాధించింది. విజయం పట్ల క్రీడాభిమానులు, జర్నలిస్ట్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నరేష్ ఎంపికయ్యాడు. ఈయనకు మాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును కమిటీ సభ్యులు అందజేయడం జరిగింది.



## 8 మందిపై కేసు నమోదు..!

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

విధుల్లో ఉన్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన ఎనిమిది మంది వ్యక్తులపై కేసు నమోదు చేశామని సీఐ కె.కుమార్ స్వామి చెప్పారు. గురువారం సాయంత్రం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా వచువల్ ద్వారా బల్క్ డ్రగ్స్ శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా, శంకుస్థాపనకు వ్యతిరేకంగా రాజయ్యపేట గ్రామంలో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, గ్రామస్తులను అడ్డుకొనే సందర్భంలో, అక్కడ విధుల్లో ఉన్న పోలీస్‌లకు ఇబ్బంది కలిగించడమే కాకుండా, పోలీస్ పై దాడికి పాల్పడిన నాయకులు రాజయ్యపేట గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులపై కేసు నమోదు చేశామని తెలిపారు. వారిలో 8 మంది సిపిఎం నాయకులతో పాటు కొంతమంది గ్రామస్తులు కూడా ఉన్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు ఎస్సై సన్నిబాబు ఉన్నారు.

## సంక్రాంతి సంతోషంగా జరుపుకుందాం : సీఐ కే.కుమార్ స్వామి

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు బంధువులు మధ్య సరదాగా జరుపుకోవాల ని నక్కపల్లి సిఐ కె.కుమార్ స్వామి గ్రామ స్తులకు పిలుపునిచ్చారు. మండలంలోని వేంపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామస్తులతో సమావేశం అయ్యారు. సంక్రాంతి పండుగ అంటే మన పూర్వీకులు ఏ పద్ధతిలో ఆశ్చర్యాలు సాంప్రదాయాలు అనుగుణంగా జరుపుకున్నాము ఆ విధంగా జరుపుకోవాలని కోరారు. సంక్రాంతి పండుగ అంటే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం మంచిది కాదని కోడిపందాలకు పేకాటలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించి అనుమతులు లేకుండా కోడిపందాలు పేకాట గుండాటలు వంటి కార్యకర్తలు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గ్రామ పెద్దలతో సమావేశమైన ఆయన పలు విషయాలు చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఐ సన్నీ బాబు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, రవిరాజు, రామరాజు, కల్లేపల్లి వెంకటపతి రాజు, పళ్ళ రాంబాబు, తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి సంబరాలతో కళకళలాడిన పాఠశాలలు..



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

సంక్రాంతి సెలవులు ముందు రోజు మం డలాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న సంక్రాంతి సంబ రాలు సందర్భంగా కళకళ లా డాయి. ఆటపాటలతో సరదాగా గడిపారు ముందుగా భోగి మంట వేసి సాంప్రదా య పద్ధతిని కొన సాగించారు. అనంతరం పాఠశాలలో ఆట పాటలతో అలరించారు. పిండి వంటలు వండి సంక్రాం తి కార్యక్రమాలు నిర్వ హించారు. నక్కపల్లి కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ సలీం ఆధ్వర్యంలో పలు సాం స్కృతిక కార్యక్రమాలను నిర్వహించగా మిగతా పాఠశాలలో అనేకమైన కార్యక్రమాలను నిర్వహించారు.

## ముస్తాబైన హోం మంత్రి నివాసం

### సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటేలా ఏర్పాట్లు



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో సంక్రాం తి సంబరాలు అంబరాన్ని అంటనున్నా యి. అందుకు హోం మంత్రి నివాసం పెద్ద ఎత్తున ముస్తాబయింది. ఈ నెల 13 తేది సోమవారం ఉదయం భోగి మంటలతో ఈ సంక్రాంతి సంబరాలను హోం మంత్రి అనిత చేతుల మీదుగా ప్రారంభించనున్నారని టిడిపి నక్కపల్లి మండలపార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. ఈ సంబరాల్లో భాగంగా ఉదయం తొమ్మిది గంటలకు నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీలు జరగనున్నాయని పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి (20,000),ద్వితీయ బహుమతి (15,000) తృతీయ బహుమతి (10,000) అందజేయనుందామని మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రా సంప్రాదాయాలు ఉట్టిపడేలా కోలాహలంగా కోలాటాలు, తప్పుడుగుళ్ళు కళాకారుల ప్రదర్శనలు జరగనున్నాయన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అనితమ్మ సంక్రాంతి సంబరాల్లో పాల్గొవాలని కోరారు. పాయకరావుపేట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, యస్ రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అమలం కంటి అబద్ధం, పాయకరావుపేట నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు రమాకుమారి, కొప్పిశెట్టి బుజ్జి,గుర్రం రామకృష్ణ,గోసల శ్రీకాంత్, వైబోయిన రమణ,వెలగా శ్రీను, సిహెచ్ పద్దు, కట్టా శ్రీను, సీనియర్ నాయకులు పేకేటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి ఆరుగురు అరెస్ట్

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలోని రేబాక తోటల్లో పేకాట ఆడుతున్న శిబిరంపై సిఐ కె.కుమార్ స్వామికి అందిన సమాచారం మేరకు ఎస్సై సన్నీ బాబుతో పాటు సిబ్బంది శుక్రవారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 24,550 నగదు స్వాధీనపరచుకొని ఆరుగురుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా నిషేధం..



అనకాపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా నిషేధమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. సంక్రాంతి పండుగ సమయంలో కోడిపందేలు, పేకాట, ఇతర జూదక్రీడల నిర్వహణపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల జీవితాలకు, సమాజ శాంతికి భంగం కలిగించే ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని అన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వహణ పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోడిపందేలు నిర్వహకులు, కోడి కత్తుల తయారీదారులు, పేకాట శిబిరాల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేసి, నిఘా కొనసాగిస్తున్నామన్నారు. కోడిపందేలు నిర్వహణకు స్థలాలు, భూములు అందించిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. పండుగ రోజుల్లో కోడిపందేలు, పేకాట నిర్వహణ అడ్డుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేసామని, డ్రోన్ కెమెరాలు, సీక్రెట్ స్క్వాడ్ బృందాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రధాన గ్రామాలు, మండలాల్లో సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఎవరైనా కోడిపందేలు లేదా పేకాట నిర్వహిస్తే వెంటనే డయల్ 100/112 కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని జిల్లా ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని అన్నారు.

## తిరువీధులలో మెరసే దేవ, దేవుడు -8 వాహనాల్లో తిరువీధి సేవ

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం సాయంత్రం స్వామివారి తిరువీధి సేవ కన్నులపండువగా జరిగింది. ప్రపంచం లో ఏ క్షేత్రంలోనూ జరగని విధంగా ఒకే రోజు 8 వాహనాలపై తిరువీధి సేవ జరగడం ఉపమాక క్షేత్రంలోనే కావడం విశేషం. ఈ మేరకు పుణ్యకోటి వాహనంపై ఉభయదేవేరులతో కూడి, శ్రీరంగనాధుడిగా శ్రీవారు దర్శనమివ్వగా, వెనుక రాజాధిరాజ వాహనంపై గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తి భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా పొన్న వాహనంపై రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, గజ వాహనంపై ప్రాకార పెరుమాళ్లు, అశ్వ వాహనంపై శయన పెరుమాళ్లు, హంస వాహనంపై బుల్లి కృష్ణుడు, ఆంజనేయ వాహనంపై సీతారామలు, చిన్నపల్లకీలో బుల్లిరాముడు ఉత్సవమూర్తులను అలంకరించి మాఢవీధుల్లో మంగళవాద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ మధ్య కన్నుల పండువగా తిరువీధి సేవను నిర్వహించారు. సీఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామ పెద్దలు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## అన్న సమారాధనకు తరలివచ్చిన భక్తులు



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన భక్తుల కోసం ఎస్ కృష్ణ దంపతులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు అన్న ప్రసాదాలను స్వీకరించారు సిఐ కుమారస్వామితో పాటు మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ ఎంపిటిసి హరిబాబు, వెలగా శ్రీనివాసరావు, తోట బాబ్జి తదితరులు చేతుల మీదుగా భక్తులు అందజేశారు. ముందుగా ఏకాదశి సందర్భంగా వేలాది మంది భక్తులు నక్కపల్లి మండలం కాగిత, చిన దొడ్డిగల్లు గ్రామముల నుంచి ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం కాలినడకన జాతీయ రహదారిపై గోవింద నామస్మరణతో భక్తులు తరలివచ్చారు. వారితోపాటు నక్కపల్లిలో వీసం రామకృష్ణ, వీసం నానాజీ, కొప్పిశెట్టి వెంకటేష్, కోసూరి శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ తదితరులు ఎదురు వెళ్లి వారితోపాటు ఆలయానికి చేరుకున్నారు.

## డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివయ్య ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అధ్యాపకులు విద్యార్థులు అందరూ కూడా సాంప్ర దాయ వస్త్రధారణలో భోగిమంట వెలిగించి, విద్యార్థులు రకాల సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలతో కాలేజీ ఆవరణ అలంకరించారు. ముగ్గులు పోటీల్లో విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. విద్యార్థులు అధ్యాపకులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.

## ప్రతి ఒక్కరూ సంపూర్ణమైన ఆరోగ్యంతో బాగుండాలి

### ఇదే చైర్మన్ ఆశయం: హెటిరో ప్రతినిధులు-గ్రామస్తులలో ఆనందం



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని చైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ప్రధాన ఆశయమని సంస్థ ప్రతినిధులు ఎస్. కుల్లయ్య రెడ్డి, ఎం. సుబ్బారెడ్డి, ఎం.వి సత్యనారాయణ రెడ్డి, ఎం రాజారెడ్డి, పీవీ శ్రీనివాసరెడ్డిలు అన్నారు. మండలంలోని కాగిత గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా రూ.10 లక్షలతో నిర్మించిన ఆర్ఓ ప్లాంట్ ను శుక్రవారం ఉదయం సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉందని ఇంత పెద్ద ప్రాజెక్టు మా గ్రామానికి ఎటిరో చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. వారి రుణం మా గ్రామస్తులు తీర్చుకోలేర ని చెబుతూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు సహకరించాలని కోరారు. ఈ మేరకు సుబ్బారెడ్డి, కుల్లయ్య రెడ్డి లు మాట్లాడుతూ చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి మనతోపాటు మన చుట్టూ ఉన్న పదిమంది బాగుండాలనే ఏకైక లక్ష్యంతో ఆలోచిస్తుంటారని అందులో భాగమే నక్కపల్లి మండలం లో పలు గ్రామాల్లో విద్య వైద్యం త్రాగునీరు గ్రామీణ రహదారులు పేద విద్యార్థులకు సహాయం వారికి అవసరమైన విద్యకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నామని చెప్పారు.




నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని దత్తత తీసుకొని సుమారు కోటి రూపాయలు పైబడి అభివృద్ధి చేయడం జరిగిందని మిగతా రంగాలతో పాటు క్రీడా రంగాన్ని కూడా అధిక ప్రాధాన్యతరిస్తూ రానున్న కాలంలో మంచి క్రీడాకారులు తయారై విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుం దని అన్నారు. మొట్టమొదటిగా డిఎల్ పురంతో మొదలైన ఆర్ఓ ప్లాంట్లు రాజయ్యపేట, జానకయ్యపేట, వేంపాడు, పెద్ద తీనార్ల ,నక్కపల్లి ఇలా పలు గ్రామాల్లో కోట్లాది రూపాయలు హెచ్చించి చేపట్టడం జరిగిందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని అన్నారు. ఉత్తమ పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునేందుకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఎటిరో సంస్థ చేపట్టే సిఎస్ఆర్ కార్యక్రమాలకు మండలంలో ఉన్న ప్రజలు ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నందుకు అభినందనలు చెప్పారు. ఉప సర్పంచ్ సూరిబాబు సిఎస్ఆర్ అరుణ్ కుమార్, శ్రీనివాస్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు ఉన్నారు.




## స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రజా ప్రతినిధులు



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి వారిని మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకున్నారు. నర్సీపట్నం డిఎస్పి మోహన్‌తో పాటు సిఐ కె. కుమార్ స్వామి, ఎల్.రామకృష్ణ, ఎస్సై సన్నీ బాబు, వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జడ్పిటిసి కురుందాసు నూకరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ, కక్కిరాల సురేష్‌లతోపాటు పలువురు దర్శించుకున్నారు.



## తుప్పల తొలగింపు

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలోని బోయపాడు గ్రామంలో వచ్చే సముద్ర తీర్థ యాత్రలు కొరకు భక్తులు వెళ్లే మార్గం అనుకూలంగా లేదని భావించిన హెటోరో కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో జెసిబి జెసిబితో ఇరువైపున తుప్పలను తొలగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి మాజీ ఉప సర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు, రాజయ్యపేట ఉప సర్పంచ్ పిక్కి కొండలరావు. బొంది దారలు. మల్లె అప్పారావు. బొంది సూర్యారావు పర్యవేక్షణలో తొలగించారు.

## మానవ హక్కుల కౌన్సిల్ ప్రాంతీయ చైర్మన్‌గా దేవరపల్లి నవకుమార్



చోడవరం, జనవరి 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం, మాడుగుల నియోజకవర్గాల జాతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (భారత ప్రభుత్వం ఆమోదించిన సంస్థ)లో ప్రాంతీయ చైర్మన్ గా దేవరపల్లి నవకుమార్ ను నియమించినట్లు జాతీయ మానవహక్కుల కౌన్సిల్ చైర్మన్ పి.సంపత్ కుమార్ తెలిపారు. శుక్రవారం చోడవరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిలో చోడవరం మాడుగుల నియోజకవర్గ పరిధి అయిన చోడవరం, బుచ్చయ్య పేట రావికమతం, రోలుగుంట అలాగే మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాలకు ఎన్‌హెచ్ఆర్‌సి చైర్మన్‌గా నవకుమార్ వ్యవహరిస్తారని సంపత్ కుమార్ తెలిపారు. రెండు సంవత్సరాలు పాటు ఈ పదవిలో కొనసాగుతారన్నారు. ఇందులో మానవహక్కులు కాపాడుతూ, నిరుపేదలకు కూలీ సంఘాలకు అండగా వుంటూ సక్రమముగా పనిచేసే విధముగా ఉంటుందన్నారు. మహిళా సాధికారిత, సామాజిక న్యాయం చిల్డ్రన్ కేర్ ప్రొటెక్షన్, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు కాపాడుతూ చట్ట పరిధిలో అందరూ సమానమే అనే నినాదం ను అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నాణ్యత గల విద్య ఆహరం ఆరోగ్యం అందించడం, హింస నేర ప్రవృత్తి ని ప్రోత్సహించకుండా, స్వేచ్ఛగా జీవించే హక్కులను కాపాడుతూ యువత ను చక్కటి మార్గాల్లో నడిపించడం, జంతువుల పట్ల కృరత్వం అరికట్టే విధముగా వ్యవహరించడం, సమాజవిలువల ను పెంపు కొరకు కౌన్సెలింగ్ ఇవ్వడం, ప్రకృతిసాధికారిత కాపాడడం అందరి బాధ్యతగా చాటి చెప్పడం,ప్రభుత్వం ప్రభుత్వాయేతర ఉద్యోగుల హక్కుల కాపాడు విషయాలల్లో ప్రతి ఒక్కరి ప్రాధమిక హక్కులు సాధించే దిశగా ఈ సంస్థ పని చేస్తుందన్నారు. రాజ్యాంగ విరుద్ధముగా, చట్ట విరుద్ధముగా పని చేసేవారిపై పోరాటధోరణి ఉంటుందన్నారు. సంస్థ చేపడు తున్న ఉద్దేశ్యాలు, లక్ష్యాలు కొరకు సహకరించాలని పిలుపు నిచ్చారు. సేవ సహకారాలు అందించడంలో అందరికి అందుబాటులో ఉంటామన్నారు.

## అగ్నికి ఆహుతైన వరికుప్పలు - రూ,1లక్ష ఆస్తి నష్టం



మాకవరపాలెం, జనవరి 10, ప్రభాతవార్త

అగ్నికి ఆహుతై ఆరుగాలం రైతు కష్టించి పండించిన వరి కుప్పలు కాలి బూడిద అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పిపి అగ్రహారంలో అగ్నికిలాలు పడి వరికుప్పల పూర్తిగా దగ్ధమైన సంఘటనలో లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగింది. పి పి అగ్రహారానికి చెందిన రొంగల బాబులు చెందిన మూడు ఎకరాల భూములో వరి పంట మూడు కుప్పలు అగ్నికి ఆహుతై బూడిదగా మారాయి. రొంగల బాబులు అనే రైతు తనకున్న ఎకరం పొలంతో పాటు సుమారు రెండు ఎకరాలు పొలం కౌలుకు తీసుకున్నాడు. ఏడాది కాలం పాటు కుటుంబమంతా కష్టించి పండించిన పంట కాస్త కళ్ళ ఎదుటే తగలబడుతుంటే రైతు కుటుంబం కన్నీరు మున్నీరయింది. మూడెకరాల భూమిలోని వరి పంట మూడు కుప్పలుగా వేసి నూర్పుకు సిద్ధమవుతున్న తరుణంలో దుర్ఘటన సంభవించి పంట దగ్ధమైందని రైతు బాబులు వాపోతున్నాడు. అందరూ చూస్తుండగానే కుప్పలు దగ్ధమవుతుంటే రైతులు బిందెలతో నీళ్లు తెచ్చి ఆర్పి ప్రయత్నం చేశారు. అప్పటికే అగ్నికీలాలు ఎగిసిపడి మూడుకుప్పలు పూర్తిగా దగ్ధమయ్యాయి. మూడు ఎకరాల పొలములో సుమారు 100 బస్తాలు వస్తాయని దీని నష్టం లక్ష రూపాయలు దాటి ఉంటుందని స్థానిక రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఏడాది పాటు కుటుంబమంతా కష్టించి పండించిన పంట కాస్త చేదుకు అందుకునే సమయంలో కళ్ళ ఎదుటే కాలీ బూడిదైపోతే ఆ కుటుంబం పడే బాధ వర్ణనాతీతం. సంఘటన స్థలాన్ని వీఆర్వో శాంతి కుమారి పోలీస్ సిబ్బంది చేరుకొని పరిశీలించారు.

## శ్రీ ప్రకాష్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### సంప్రదాయ భోగి మంటలు గొబ్బెమ్మలు రంగుల ముగ్గులతో అలరించిన విద్యార్థినులు

పాయకరావుపేట, జనవరి 10, ప్రభాతవార్త

స్థానిక శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు చూపరులను ఆకట్టుకున్నాయి. తెలుగింట సాంప్రదాయ భోగి మంటలు, వంటకాలు,గొబ్బెమ్మలు రంగుల ముగ్గులు, హరిదాసుల కీర్తనల నడుమ విద్యార్థినుల ఆట పాటలతో సంక్రాంతి సంబరాలు మారుమ్రోగాయి. కళాశాల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు ఆద్యంతం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భానుమూర్తి, అకడమిక్ ఇంచార్జి శ్రీ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### రాజ్యాంగపర ఆదివాసీ చట్టాలు, జీవోలు అమలు పరిస్తే
## ఆదివాసులు, ఆదివాసీ ప్రాంతం అభివృద్ధి చెందినట్టే!

పాడేరు,జనవరి10,ప్రభాతవార్త



దండకారణ్య విమోచన సమితి దాని అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు గురువారం జిల్లా కలెక్టర్‌తో సమావేశమై ఏమాత్రం అమలుకు నోచుకోని ఆదివాసీ చట్టాలు, 1959, 1/70, పేసా-96 వంటి ముఖ్యమైన చట్టాలు, రెవిన్యూశాఖ తీరు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల మరణాల విషయంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు అవలంబిస్తున్న తీరు పట్ల కలెక్టర్ దినేష్ కుమార్‌కు ఆధారాలతో నివేదించినట్టు దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్రకమిటి ప్రతినిధి సమారెడ్డి మాణిక్యం పేర్కొన్నారు.ఈ సందర్భంగా దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్రకమిటి ప్రతినిధి సమారెడ్డి మాణిక్యం,సలహా దారులు చెండా కేశవరావు మాట్లాడుతూ భారతరాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసులకు ఉన్న బలమైన భూ చట్టాలు 1959, 1/70, పేసా-96 వంటి ముఖ్యమైన చట్టాలు వాటికనుగుణంగా తయారైనా జీవోలు ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చెయ్యాలని, అమలు చేస్తే ఆదివాసులు, ఆదివాసీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని దండకారణ్య విమోచన సమితి, దండకారణ్య ఉద్యోగ సమితి, దండకారణ్య విద్యార్థి సమితి జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశామన్నారు. దీనికి ఉదాహరణ. జీవో నెం.3 అని ఈ జీవో అమలు చేయటం వలన అనేక మంది ఆదివాసులు ఉపాధ్యాయులు కాగలిగారనిఅన్నారు. జీవో నెంబర్ 3 ఫలాలు అందుకొనే సరైన సమయంలో ఆ జీవోను సుప్రీంకోర్టు రద్దుచేసిందన్నారు. 1959, 1/70 భూ చట్టాలు, వంటి స్వయంపాలన నిర్దేశించే చట్టాలు అమలు చేయకపోవడం వలన, బినామీలు, ఆదివాసేతరా వలస వాదులు విపరీతంగా పెరిగిపోవడం వలన ఆదివాసి భూభాగం రోజు రోజుకు అన్యాక్రాంతమవుతుందని అన్నారు. అనంతగిరి మండలంలో ఆదివాసీ భూబాగాన్ని ఖబ్జా చేస్తున్న ఆదివాసేరుడు నగేష్‌ని అడ్డుకున్న గిరిజన సంఘం నాయకుడు జ్యేష్ఠ వెంకటరమనపై ఏకంగా దాడి చేశారు. ఇది ఆదివాసీ హక్కుల ఉల్లంగనన్నారు. సంఘాల అభిప్రాయపడుతూ సదరు విషయం రాష్ట్ర గవర్నరుకు పంపించాలని కలెక్టర్ని కోరారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు నూటికి నూరు శాతం ఉద్యోగ నియామక చట్టం ఆవశ్యకతను రాష్ట్ర గవర్నరుకు తెలియజేయాలనీ కలెక్టర్ని కోరారు. ఆదివాసీ చట్టాల విషయం ఇలా ఉండగా ఎన్నడూ లేనివిదంగా కేవలం ఆదివాసుల కోసం వెలిసిన ఐ.టీ.డి.ఏ ఆశ్రమ పాఠశాలల్లో ఆదివాసీ విద్యార్దులు వందల సంఖ్యలో మరణిస్తున్నారని, విద్యార్థుల మరణాలను అరికట్టుటకు ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, మరణించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి నష్టపరిహారం కూడ చెల్లించకపోవడం దారుణమని కలెక్టర్ తో చర్చించటం జరిగిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల మరణాలకు సంబంధించి డి.ఎల్.ఓ, పౌరహక్కుల సంఘం సంయుక్తంగా నిర్వహించిన నిజనిర్ధారణ కమిటీ అంశాలను, మరణాలకు కారణాలను వాటి నివారణకు తీసుకోవలసిన అంశాల నివేదికను కలెక్టర్ కు నివేదించమన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే మెస్ చార్జిల్లో ఇరవై ఐదు శాతం పైబడి ఐటిడీఏ రాజకీయ నాయుకుల పేరు చెప్పి నొక్కెయడం, 15 శాతం, ఇతరులు మొత్తం కలిపి 40శాతం విద్యార్థుల నోటి కూడు లాగేసుకుంటూ ఐటిడిఎ అధికారులు, డిప్యూటీ వార్డున్లు నాణ్యమైన మెను పాటించలేకపోవడం జరుగుతుందనీ. కేవలం సరైన తిండి భోజన సౌకర్యం లేకపోవడం, వందలాది మంది విద్యార్థులుండే పాఠశాలల్లో కనీస వైద్య సిబ్బంది లేకపోవడం మరణాలకు ప్రధానంగా గుర్తించామని ఇవన్నీ తగు చర్యలకొరకు కలెక్టర్కి నివేదించామనిమన్నారు. ఆదివాసీ విద్యార్థులు పాఠశాలలకు జాయినింగ్ ఐనా మరుక్షణమే విద్యార్థి భీమా(ఇన్సూరెన్స్) సౌకర్యం నమోదు చెయ్యాలని, వీటి ద్వారా మరణించిన ఆదివాసీ విద్యార్థుల తల్లిదండ్రుల కుటుంబాలకు కాస్తా భరోసా కల్పించే వీలుంటుందన్నారు. అంతేకాకుండా 2022 నుండి ఇప్పటి వరకు ఆశ్రమ పాఠశాలల్లో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు పది లక్షలు నష్టపరిహారమిచ్చి ఆదుకోవాలని వారు కోరారు. విద్యార్థుల మరణాలకు మరో ప్రధాన కారణం గత రెండేళ్లుగా పూర్తిస్తాయి డిడీలు లేకపోవడమేనని చౌకబారుగా వ్యవహరించే ఇంచార్జీ డిడీ వలనే నని కనుక ఐటిడిఏల్లో కొనసాగుతున్న ఇంచార్జీ డిడీలను తొలగించాలని, ఫుల్ టైమ్ డిడీలను నియమించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమానికి డి.ఎల్.ఓ సలహా దారులు చెండా కేశవరావు, కేంద్రకమిటి ప్రతినిధి సమారెడ్డి మాణిక్యం, డి.ఎల్.ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతు బాలకృష్ణ, ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోడా ఆనందరావు,రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మెల్లకి రాజబాబు, రాష్ట్ర చీఫ్ కోర్డినేటర్ ధనంజయ గంపదొర, చీఫ్ కోర్డినేటర్ కుడుముల శేఖర్,కార్యదర్శి కవడం కాసులమ్మ డి.ఎల్.ఓ జిల్లా అధ్యక్షులు కొండపల్లి కాంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, డీఎస్‌ఓ నాయకులు మామిడి ప్రసాద్, తగ్గి అజయ్, డి.ఎల్.ఓ, డి.ఇ.ఓ,డి.ఎస్.ఓ బృందం నాయకులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండ అమ్మవారి ఆలయంలో అన్నసమారాధన..

పాడేరు, జనవరి 10, ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండ అమ్మవారి ఆలయంలో వంజంగి శ్రీ బోలింగమ్మ తల్లి, మేఘాలకొండ డెవలప్మెంట్ సొసైటీ గౌరవ అధ్యక్షురాలు మాజీ జెడ్పీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, సర్పంచ్ బూంది బాబు, చైర్మన్ వంజంగి రమేష్ నాయుడు, వైస్ చైర్మన్ మాతే సుబ్బా రావు, సెక్రెటరీ కావేరి రాజారావు, మాత వరప్రసాద్ వారి ఆర్థిక సహాయం మరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్న ప్రసాద్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు సల్ల రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, గన్నేటి పలాసి రాము,లకే రత్న బాయ్, కిల్లు చంద్రమోహన్, ఎమ్మెస్ టైలర్ రాము, పలాసి రవణమ్మ, కిల్లు వరలక్ష్మి మరియు వంజంగి సొసైటీ సభ్యులు కుర్ర రామారావు, వంజంగి సాగర్ నాయుడు, వైజ్ఞాని రాజారావు, వంజంగి ఈశ్వర నాయుడు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రంజాన్ సొసైటీ సభ్యులు సిల్వర్ బకెట్లు కమిటీకి అందజేశారు. సంక్రాంతి పండగ ఉన్నందున పాడేరు శ్రీ మోద కొండమ్మ ఆలయం వద్ద ఆదివారం, మంగళవారం శుక్రవారం రోజున అన్నదాన ప్రసాద కార్యక్రమం నిలుపుదల చేస్తున్నామని భక్తులు గమనించాలని కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 53 అర్జీలు

పాడేరు, జనవరి 10, ప్రభాతవార్త



పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో (ఐటిడీఏ) శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 63 అర్జీలు అందాయి. వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డి.ఆర్.ఓ. కె.పద్మలత అర్జీలను స్వీకరించారు. తాగునీటి సమస్యలు, భూ సమస్యలు, రహదారులు, ప్రధాన మంత్రి జన్‌మన్ ఇళ్లు మంజూరు, గృహ నిర్మాణాల బిల్లులు చెల్లింపులు కోసం వినతులు పెదబయలు మండలం ఇంజరి గ్రామ పంచాయతీ జమధంగి, బంగారం కొండ గ్రామాలకు రోడ్లు నిర్మించాలని పంతాల జాన్‌బాబు, పంతాల కోటేశ్వరరావు తదితరులు వినతిపత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం శరభన్నపాలెం పంచాయతీ దద్దుగుల, శరమండ గ్రామస్తులు కె.చిన్నారావు, జి.బంగారు తదితర తొమ్మిది మంది ప్రధాన మంత్రి జన్ మన్ పథకంలో ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అందాయ్ని. పెదబయలు మండలం గోమంగి పంచాయతీ పంగళము, సంపంగిబంద గ్రామాలకు రోడ్లు నిర్మించాలని పి.జగదీష్, ఎస్.రమేష్ వినతిపత్రం సమర్పించారు. జి.కె.వీధి మండలం జి.కె.వీధి పంచాయతీ లంకపాకలు గ్రామస్థులు 15 కిలో మీటర్లు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవలసి వస్తోందని గ్రామంలో మినీ డిపో ఏర్పాటు చేచేయాలని గెల్లిలి రఘునాథ్, కొర్రా రాంబాబు వినతి పత్రం సమర్పించారు.పాడేరు మండలం మినుములూరు పంచాయతీ గాలిపాడు, బొర్రగొంది, కాంగెడ్డ గ్రామస్తులు కొర్రా బుజ్జిబాబు, కె.సన్యాసిరావు ప్రధాన మంత్రి జన్‌మన్ పథకంలో ఇళ్ల పునాదులు నిర్మించామని పునాదు బిల్లులు విడుదల చేయాలని కోరారు. గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం.హేమలత, పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు నరసింహులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ బాషా, డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు, పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు విడుదల

పాడేరు, జనవరి 10, ప్రభాతవార్త

ఈ నెల 24,25, 26వ తేదీలలో విశాఖపట్నంలో జరిగే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) దీనబందు చేతుల మీదుగా శుక్రవారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పాటిబోయి సూర్యారావు మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే మూడు రోజుల రాష్ట్ర మహాసభలలో రాష్ట్రములో ఉన్న పలు విద్యారంగ సమస్యలపైన తీర్మానాలు ప్రవేశం పెట్టడం జరుగుతుందని, అలాగే వివిధ జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలపైన చర్చించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అనేకమంది పెద్దలు పాల్గొని విద్యార్థుల ప్రస్తుత దేశ సమాజ పరిస్థితులపైన మార్గ నిర్దేశం చేస్తారన్నారు. ఈ రాష్ట్ర మహాసభలలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్, గిరిజన విద్యార్థుల రాష్ట్ర కన్వీనర్ గేమ్మెలి కల్యాణ్, స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్ బిడియ సంజయ్ కుమార్, ఎం.వెంకట్, నవీన్ పాల్గొన్నారు.



## గోపూజ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం



పాడేరు, జనవరి10, ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి పురస్కరించు కొని శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులతో తిరుమల తిరుపతి దేవస్థానము లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ అల్లూరి జిల్లా వారి సౌజన్యంతో ఈ నెల 15వ తేదీ బుధవారం ఉదయం 9గంటలకు నిర్వహించు "గోపూజ కార్యక్రమానికి సంబంధించి. ప్రచార చిత్రాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు డాక్టర్ తమర్భ నర్సింగరావు, ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి (రామం పంతులు), ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, ఉపాధ్యక్షులు కొమ్మజి వెంకటరమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటగిరి పోతురాజు, అల్లాడ నగేష్, అశోక్, మహిళా సేవా బృంద సభ్యులు, ఉప్పల వైదేహి, కొట్టగుల్లి రమాదేవి, జ్యోతి, భక్తులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ గోల్డెన్ జూబ్లీ స్థూపం ప్రారంభించిన పిఓ

పాడేరు,జనవరి10,ప్రభాతవార్త



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గోల్డెన్ జూబ్లీ స్థూపాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ఆధ్వర్యంలో అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్విని చేసుకొని గిరిజనులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. ఐటిడిఏ కార్యాలయం గిరిజన అభివృద్ధికి 50 ఏళ్లు కృషి చేసిందని అన్నారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర్‌రావు, ఎం.వెంకటేశ్వరరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం.హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ జి.డేవిడ్ రాజు, ఉపసంచాలకులు ఎల్.రజిని తదితరులు పాల్గొన్నారు.

## పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే ఎం.శిరీషాదేవి



రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

పశుసంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, విజయ భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలో రెండు రహ దారుల పనులకు ఎమ్మెల్యే దంపతులు శంఖుస్థాపన పూజలను చేశారు. ప్రారంభించారు. జడ్డంగి గ్రామ వేంకటే శ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకా దశి సందర్భంగా నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని పండితులు ఆశీస్సులను పొందారు. వట్టిగెడ్డ గ్రామంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఇదే గ్రామంలో సర్పంచ్ ఆగురి సుబ్బలక్ష్మి అధ్యక్షతన ఉపాధిహామీ రూ.2.30 లక్షలు నిధులతో నిర్మించిన గోశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రతీ మండలానికి 30 గోసాలను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఉపాధి హామీలో మేట్లును మార్చుకొనే అవకాశం వచ్చిందని, ప్రజలకు నచ్చిన వారిని ఎంపిక చేసుకోవాల న్నారు. వెలుగు వి.ఓ ఏ జీతాలు సమస్యపై ఎమ్మెల్యేకు తెలిపారు. సమస్య ఉన్నతస్థాయి అధికారులు దృష్టిలో ఉందని ఎమ్మెల్యే అన్నారు. బడదనాంపల్లి పంచాయితీ కిమ్మలగడ్డ..ముర్ల వారి వీధి వరకూ మంజూరైన బి.టి.రహదారి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కిమ్మలగడ్డలో ఉపాధి హామీలో ద్రవ రూప ఎరువులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. లోదొడ్డి నుండి కిండంగి మంజూరైన రహదారి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే శిరీషాదేవి, విజయ్‌భాస్కర్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, కార్యదర్శి ముప్పన కేశవ్, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, జనసేన కొచ్చా లోకేష్, సర్పంచులు ఆగూరి సుబ్బలక్ష్మి, గొల్లపూడి లక్ష్మీదుర్గ, లోతా రామారావు, గొల్లపూడి రమణి, ఎంపిటీసీలు నల్లా సత్తిబాబు, సుంద్రు లోవలక్ష్మి, తహసీల్దారు ఏ.సత్య నారాయణ, ఇంజనీరింగ్ శాఖ డి.ఇ గౌతమి, ఏ.పి.యం రామాంజనేయులు, ఏ.పి.ఓ సురేష్‌కుమార్, పశువైద్యాధికారి. డా.తరుణ్ కుమార్, ఏ.ఓచక్రధర్, ఇంచార్జ్ ఇ.ఓ.పి.ఆర్డీ కోటేశ్వరరావు, ఆర్.ఐ చెల్ల య్యమ్మ, విఆర్వో భారతి, రామదాసు, విశ్వయ్య, టిడిపి నాయకులు లోతా లక్ష్మమనరావు, కొంగర సావిత్రి, జెట్టి మధు, బారంగి అనుదీప్, సత్యనారాయణ, అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి, జడ్డంగి ఎస్.ఐలు నరసింహమూర్తి, చిన్నబాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## దోనెలపాలెంలో సీసీ రోడ్డు పనులు

రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త



దోనెలపాలెం గ్రామంలో రూ.5 లక్షలు వ్యయంతో 100 మీటర్లు సీసీ రోడ్డు పనులు జరుగుతున్నట్లు సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. సడెల చిన్నారావు ఇంటి నుండి మిరియాల వెంకటరమణ ఇంటి వరకూ చేస్తున్న ఈ వీధి రోడ్డు వలన 150 కుటుంబాలకు ఉపయోగమని సర్పంచ్ చంద్రుడు వెల్లడించారు. మైలబోయిన వెంకటరమణ, ప్రసాద్, కేదారి పోతురాజు, పడాల రాంబాబు, దాని రాంబాబు, కేదారి నానిబాబు, కుంజం నానిబాబు, సుంకర రాజబాబు, కుంజం లక్ష్మి, బీరబోయిన బుల్లమ్మ, ఆదినారాయణ, ఎలిశెట్టి భద్రం పాల్గొన్నారు.

### మరలా పీసా కమిటీ ఎన్నికల గ్రామసభలు వాయిదా

శుక్రవారం జరగాల్సిన వాతంగి, చెరుకుంపాలెం పీసా కమిటీల ఎన్నికల గ్రామసభలు మరలా వాయిదా పడ్డాయని డా.తరుణ్ కుమార్, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తెలిపారు.

## సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో వైభవంగా ఉత్తర ద్వార దర్శనం

వి.ఆర్.పురం,జనవరి 10, ప్రభాతవార్త



రామ భక్తులు రెండవ భద్రాద్రి రామునిగా కొలిచే, శ్రీరామగిరి లోని చారిత్రాత్మక శ్రీ సుందర సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో, శుక్రవారం వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను పురస్కరించుకొని, రామ నామ స్మరణలతో తెల్లవారు జామున 5.గంట లకు ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు వేద మంత్రోచ్చారాణల నడుమ వైభవంగా ఉత్తర ద్వారా దర్శనం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని గ్రామంలో ఊరేగించి, కొండ క్రింద గల కళ్యాణ మండపంలో అసీనులను చేశారు. అర్చకులు ముక్కోటి విశిష్టతను వివరించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్దానిక సర్పంచ్ పులి సంతోష కుమార్, ఎంపిపి కారం.లక్ష్మి, జడ్.పి.టి.సి వాళ్ళ.రంగారెడ్డి, ఆలయ అధికారులు, ఉత్సవ కమిటి అద్యక్షులు పెందుర్తి.సుదర్శన్ రావు సుధ), కమిటి సభ్యులు, తహసీల్దార్ సరస్వతి, ఎస్ఐ.సంతోష కుమార్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, అశేష భక్త జనులు పాల్గొన్నారు.




## ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాలలో ప్రదానోపాధ్యాయులు రాజు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు రంగుల తో రకరకాల ముగ్గులను వేశారు. భోగి మంటలను వేసి గాలిపాటాలను ఎగురవేశారు. రకరకాల పిండి వంట లను విద్యార్థులు తెచ్చుకొని వాటిని ప్రదర్శించి బోజనాల్లో వాటిని అందరూ తినడం జరిగింది. హరిదాసు వేషధారణ ఆకర్షణీయంగా నిలిచింది. సంక్రాంతి పండుగలో మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాల విశిష్టతను విద్యార్థులుకు హెచ్.ఎం. వివరించారు. పండుగలు సెలవుల్లో కొంత సమయాన్ని చదువు కేటాయించాలని సూచించారు. ఈరోజు ఏకరూప దుస్తులకు స్వస్తి చెప్పి నూతన వస్త్రాలతో సందడి చేసారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం.రాజు, విద్యాకమిటీ చైర్మన్ అడపా మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పిఐటి చిన్నారావు, దేవుడమ్మ, సింహాద్రి రావు, బాలబ్బాయి, భగవాన్ మూర్తి, సత్య నారాయణ, వెంకన్న దొర, వసంత, పద్మావతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 12న పాడేరు శ్రీ అక్షర హైస్కూల్‌లో నవోదయ మోడల్ పరీక్ష

పాడేరు,జనవరి10,ప్రభాతవార్త

పీఆర్‌టియు ఆద్వర్యంలో ఈ నెల 12వ తేదీ ఆదివారం నవోదయ మోడల్ పరీక్ష అల్లూరి జిల్లా పాడేరు లోచలిపుట్టులో ఉన్న శ్రీ అక్షర హైస్కూల్ నందు నిర్వహించనున్నామని పీఆర్‌టియు ప్రెసిడెంట్ వంజంగి హేమలత,సెక్రటరీ రేగం సత్యారావు, జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంటు బి.సన్యాసమ్మ శుక్రవారం పేర్కొన్నారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12గంటల వరకు జరగ నుందని అయితే అభ్యర్థులు ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలని వారు సూచించారు. పీఆర్‌టియు ఆద్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో విశాఖపట్నం, గోపాలపట్నం, అరకు, నర్సీపట్నం, చోడవరం, అనకాపల్లి కేంద్రాల్లో నవోదయ మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌లో ఇదుగురును ఎంపికచేసి బహుమతులు అందజేయనున్నట్లు ప్రెసిడెంట్ హేమలత తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు 30 రూపాయలు చెల్లించాలని ఆమె తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్దులు ఒరిజినల్ ఓఎంఆర్ షీట్ 24 పేజీల బుక్లెట్‌తో పరీక్ష నిర్వహించనున్నామన్నారు.

## ఆర్టీసీ బస్‌లో ప్రయాణించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



పాడేరు,జనవరి10,ప్రభాతవార్త

పాడేరు నుండి విశాఖపట్నం వరకు ఆర్టీసీ బస్‌లో ఒక సాధారణ వ్యక్తి లా పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ప్రయాణం చేశారు. పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్న ప్రయాణికులతో శాసన సభ్యులు వాళ్లతో ఆప్యాయంగా పలకరించి ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు తన సొంత వాహనం లేని యెడల వేరే వాహనం బుక్ చేసుకుని ప్రయాణిస్తారు. కానీ పాడేరు శాసన సభ్యులు ఒక సాధారణ వ్యక్తి లా బస్‌లో ప్రయాణించడం ప్రయాణికులు అందరికీ ఆశ్చర్యపరిచారు.

## బొంతువలస ఘాటీలో ఆటో బోల్తా.. ఏడుగురికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు

గూడెంకొత్తవీధి, జనవరి 10, ప్రభాతవార్త



మండలంలో పెదవలస పంచాయితీ పరిధి బొంతువలస ఘాటి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది.తరచూ ప్రమాదాలు సంభవిస్తూ ప్రయాణికుల కంటిలో కునుకు లేకుండా చేస్తుంది.ఆ గుండ ప్రయాణించాలంటే బెంబేలెత్తాల్సిన పరిస్థితి ఏర్పడింది.శుక్రవారం ఘాటీ రోడ్డు గుండా ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడడంతో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి.ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన విషయాన్ని మరవకముందే మరో ప్రమాదం బొంతువలస ఘాటీలో సంభవించడం భయబ్రాంతులకు గురిచేస్తుంది.కొయ్యూరు మండలానికి చెందిన నల్లబెల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు ఆటోలో బూదరాల వైపు వెళుతూ ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో జి మోహన్ రావు(25). జి.అప్పారావు(29). జి.నాగేశ్వరరావు (31). సిందరి సంజీవరావు(28).జి రాజుబాబు(26)లకు గాయాలు కావడంతో గమనించిన స్థానికులు ఫీడర్ అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో క్షతగాత్రులను పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించారు. తరచుగా బొంతువలస ఘాటీలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ ఉండటంతో ఈ మార్గంలో ప్రయాణించడానికి ప్రయాణికులు హడలిపోతున్నారు. అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## అరుకు సంతలో దొంగల బీభత్సం

డుంబ్రిగుడ రూరల్, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలో అరుకు సంతలో దొంగలు భీభత్సాన్ని సృష్టించారు. వ్యాపారులను బెదిరించి నగదును దొంగలు అపహరించిన సంఘటన దీనికి సంబంధించి స్థానిక ఎస్సై పాపినాయుడు శుక్రవారం తెలిపిన వివరాలు ప్రకారం విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలానికి చెందిన కాపుగంటి రామచంద్రరావు అనే వ్యాపారుడు తన సహచరులతో కలిసి కాఫీ పంట కొనుగోలుకు ఉదయం ఆరు గంటలకు అద్దెకు తీసుకున్న గోడౌన్లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు వారి వద్దకెళ్లి రెండు బ్యాగులను లాక్కొని పారిపోయారని చెప్పారు. బ్యాగుల్లో రూ.19లక్షల76,300నగదు ను దొంగలు అపహరించుకు పోయారని అన్నారు. బాధిత వ్యాపారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి జిల్లా ఎస్పీ ఉత్తర్వులతో మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## పాఠశాల అభివృద్ధికై ఉపాధ్యాయుని విరాళం

కొయ్యూరు, జనవరి10, ప్రభాతవార్త



గ్రామంలోని పాఠశాలలో అభివృద్ధి పనులు చేయడానికి ఓ ఉపాధ్యాయుడు తనవంతుగా విరాళం అందజేసిన అరుదైన విషయం ఇది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పాత బాలారం గ్రామంలోని ఎంపీపీ పాఠశాల అభివృద్ధి కొరకు ఆ పాఠశాలలో పనిచేస్తున్న వేంపాటి తలుపులు రూ.5వేలు విరాళముగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుడుముల వరహాలు, పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ గాదిరాజు నాగ వెంకట సత్యవతి, వైస్ చైర్మన్ గాదిరాజు రమణ,పాఠశాల మాజీ చైర్మన్ గాదిరాజు భువనేశ్వరి, విద్యాకమిటీ సభ్యులు పాల్గొని, పాఠశాల అభివృద్ధి పట్ల ఉపాధ్యాయుడు, మండల పిఆర్టియు నేత వేంపాటి తలుపులు యొక్క ప్రత్యేక శ్రద్ధను, ఉదారతాభావాన్ని కొనియాడారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

చింతపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

నూతన సంవత్సర క్యాలెండర్ను చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షక వైద్యురాలు సూపరిండెంట్ డాక్టర్ ప్రభావతి ఆవిష్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (హంస) ఆధ్వర్యంలో 20 25వ సంవత్సర వార్షిక క్యాలెండర్ను శుక్రవారం ఆవిష్కరించారు. హంస చింతపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షుడు కుడుముల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జాన్సన్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, గూడెం కొత్త వీధి మండలం సబ్ యూనిట్ అధికారి కన్నబాబు సిబ్బంది పాల్గొన్నారు


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. M/s ఐ పవర్ గ్లోబల్ లిమిటెడ్, డి.నెం. 39-22-18/5, 1వ అంతస్తు ...

తేది: 09-01-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

(1) M/s. యమ్.యస్.రామయ్య కన్స్ట్రక్షన్స్ (ప్రైవేట్ లిమిటెడ్ ...) "SUNRMITT" ...

తేది: 09-01-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న చంద్రబాబు

### రూ.5కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



మధురవాడ, జనవరి 10, ప్రభాతవార్త

వైసీపీ పాలనలో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రాన్ని తనకున్న అపారమైన రాజకీయ అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిన పెడుతున్నారని భీమలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 7వ వార్డులో రూ. 5కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు డ్రెయన్లు పార్కు పనులకి శుక్రవారం శంకుస్దాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 5ఏళ్ల జగన్ హయాంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టిన దాఖలాలు లేవని విమర్శించారు. 2014%×%19లో తాను మంత్రిగా ఉన్నప్పుడు నియెఆజకవర్గంలో రికార్డు స్థాయిలో రూ.4,500 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు.ఎంతో నమ్మకంతో తనను భారీ మెజారిటీతో గెలపించారని ప్రజలు ఆకాంక్షలకు తగ్గట్టు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలను అమలు చేయడంపై దృష్టి సారించామని ఉగాది నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాలు అమలు చేయనున్నామని వెల్లడిరచారు. చంద్రంపాలెం ఫుట్ఓవర్ బ్రిడ్జి పనులు తొందర్లోనే మెఉదలవుతాయని మాస్టర్ ప్లాన్ రోడ్లు కూడా త్వరితగతిన చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భీమిలి రోడ్లు విస్తరణ పనులు మంచినీటీ సరఫరా ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో చేపట్టనున్నట్లు తెలిపారు. వార్డులో హౌసింగ్ ప్రతిపాదనలు చేస్తున్నామని అర్హులందరికీ సొంతంటి కల నెరవేరుస్తామన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత దుస్తులను గంటా చేతుల మీదుగా టీడీపీ సీనియర్ నాయుడు నాగోతి సత్యనారాయణ అందజేశారు. 7వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు కూటమి నాయులు మెఉల్లి లక్ష్మణరావు పిల్లా వెంకట్రావు వాంద్రాసి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, గరే గుర్నాధ్ పాసి త్రినాద్ పిల్లా నరసింగరావు, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విమానం నగర్లో వేంచేసి యున్న శ్రీ వైకుంఠ వేంకటేశ్వర స్వామి గుడిలో ముక్కోటి ఏకాదశీ సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం నిర్వహించారు. గౌతం కుమార్ ఆచార్యులు, కమిటీ ప్రెసిడెంట్.. డి.భిమరావు, సెక్రటరీ పి.రాజు, పి.రవి, బి.శ్రీనివాసు, వి.శ్రీకాంత్, రాజు, బి డి.రాజు, అనితా, కుమారి, శ్రీదేవి ధనుర్మాసం జరిపిస్తున్న వారు పి నాగు, లలిత కుమారి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## కాఫీ సేకరణలో లక్ష్యాలను చేరుకోవాలి..

### ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వరరావు

చింతపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

ఐటీడీఏ ఆధ్వర్యంలో మ్యాక్స్ ద్వారా ఈ ఏడాది లక్ష్యానికి మించి కాఫీని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని పాడేరు ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన చింతపల్లిలోని ఎకో కాఫీ పల్పింగ్ పరిశ్రమలో చింతపల్లి ,జికె వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన కాఫీ అధికారులు సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏడాది చింతపల్లి కేంద్రంగా 2000 టన్నుల కాఫీ పండ్ల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ లక్ష్యాలను కాఫీ సిబ్బంది సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాఫీ సేకరణతో పాటు నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లక్ష్యాలను ఛేదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎకో కాఫీ పరిశ్రమ ఇన్చార్జి అప్పుల నాయుడు పాల్గొన్నారు.

## కిక్కిరిసిన అరుకు సంత

డుంబ్రిగుడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ నేపథ్యంలో వారపు సంతల్లో గిరిజనులు బారులు తీరుతున్నారు. అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించిన గిరిజనులు వస్త్ర దుకాణాల్లో కుటుంబ సమేతంగా బారులు తీరారు. మండలంలోని అరుకు సంతబయలులో పక్రవారం జరిగిన సంతలో గిరిజనులు కిక్కిరిసి పోయారు వస్త్రాలను కొనుగోలు చేశారు. వారం రోజులపాటు జరుపుకునే ప్రధాన పండగ కావడంతో వస్తదుకాణాలతోపాటు మట్టి కుండలు, గిరిజన సంప్రదాయ వాయిద్యాల దుకాణాల్లో చేరి కొనుగోలు చేశారు. మట్టి కుండలు, డప్పు వాయిద్యాలకు గిరాకీ ఏర్పడింది. మేకలు, కోళ్లు అధిక సంఖ్యలో అమ్ముడు పోయాయి. కోటి రూపాయలకు పైగా వ్యాపారాలు జరిగే సంతలో గిరిజనులతో కిటకిటలాడింది. గిరిజన గ్రామాలకు ముందే సంక్రాంతి పండగ సంతరించుకోవడంతో సంతలో పేరు బుడియాలు సందడి చేశారు కిక్కిరిసిన సంతలో ట్రాఫిక్ ఏర్పడింది. ఎస్ ఐ పాపినాయుడు పర్యవేక్షణలో పోలీసులు ట్రాఫిక్ నియంత్రించారు. సంతలో సంక్రాంతి శోభ సంతరించుకుంది.

## చేయి చేయి కలిపారు - రహదారి నిర్మించారు..

### కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ వేడుకోలు

గూడెంకొత్తవీధి, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలో అమ్మవారి దారకొండ పంచాయితీ పరిధిలో సువ్వపల్లి గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో రాకపోకలకు అత్యవసర అనారోగ్య పరిస్థితులలో ఆసుపత్రికి చేరాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సుమారు 30 కుటుంబాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు రహదారి సమస్యను విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో ఎవరో వస్తారు ఏదో చేస్తారని కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసిచూసి అలసిపోయారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో చేయి చేయి కలిపి చందాలు వేసుకుని కొంత నగదును కూడగట్టుకొని నాలుగు కిలోమీటర్ల రహదారిని జెసిబి సహాయంతో బాగు చేసుకున్నారు.30 పివిటిజి కుటుంబాలు ఉన్నప్పటికీ ఎటువంటి మౌలిక సదుపాయాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పివిటీజీలకు ప్రత్యేకంగా మంజూరైన పీఎం జన్ మన్ గృహాలు తమకు మంజూరు కాలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి చొరవ తీసుకొని గ్రామానికి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు.

## మండల కేంద్రంలో చెత్తబుట్టల ఏర్పాటు

చింతపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

చింతపల్లి మండల కేంద్రంలో పారిశుద్ధ్యనికి అధిక ప్రాచీస్తూ చెత్తబుట్టలను ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం స్థానిక సర్పంచ్ పుష్పలత ఆధ్వర్యంలో ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు చెత్త బుట్టలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన కోడళ్ళలో, రహదారులు, వీధులలో చెత్త ఎక్కువగా పేరు పోతుండడంతో చెత్తబుట్టలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చెత్త బుట్టలు చెత్త వేస్తే పారిశుద్ధ్య కార్మికులు వచ్చి దానిని తీసివేస్తారన్నారు. హనుమాన్ జంక్షన్ నుండి మార్కెట్ వరకు 8 చెత్త బుట్టలు, వీధుల్లో 12 చెత్తబుట్టలు మొత్తం మండల కేంద్రంలో 20 చెత్త బుట్టలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెత్త బుట్టలను మండల కేంద్ర ప్రజలు వినియోగించుకోవానీ, పారిశుద్ధ్యనీకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పరువేయకుండా చెత్తబుట్టలో మాత్రమే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, తోడు సేవ స్వచ్ఛంద సంస్థ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చిట్టివలస బ్రాంచ్ (కోడ్ : 02704)
తాతా థియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం

అమ్మకం కొరకు ముందస్తు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(5) & (6) నిబంధనల ప్రకారము జారీచేయడమైనది

టు, ఋణగ్రహీతల పేరు & చిరునామా : 1) శ్రీ అరిసం మోహన వెంకట సురేష్, తండ్రి. ఎ. జై సూర్య, డి.నెం.9-7-54/1, హై స్కూల్ రోడ్డు, గాజువాక, విశాఖపట్నం-530026.
Account Nos : 1) Home Loan-37908497826, Suraksha-37933629220

తేది : 10.01.2025, ప్రదేశం : చిట్టివలస — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు..!

కొయ్యూరు, జనవరి10, ప్రభాతవార్త

మండలంలో అతి మారుమూల పంచాయతీ యు ఛీడిపాలెం పంచాయతీలో శుక్రవారం అధికారులు రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూఇన్స్పెక్టర్ రాజన్న దొర అధ్యక్షతన స్థానిక సర్పంచ్ దడాల రమేష్ ఆధ్వర్యంలో, రెవెన్యూ సదస్సు ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి పర్యవేక్షణలో ఈ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో దాదాపుగా 119 దరఖాస్తులు రాగా, ఇందులో మ్యుటేషన్ 31, ఎఫ్ లైన్ 3, ఆర్ వై ఎఫ్ ఆర్ బి66, డిస్ప్యూట్ 1 రీప్లేస్మెంట్ -3 వెబ్ ల్యాండ్ 14 అప్లికేషన్లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, స్థానిక సర్పంచ్ దడాల రమేష్, కూటమి నాయకులు మాట్లాడుతూ- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సదస్సును లబ్ధిదారులందరూ సద్వినియోగ పరచుకోవాలని తద్వారా అన్ని రకాల పథకాలకు అర్హులవుతారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దడాల రమేష్, ఎంపీటీసీ మాధవరావు, పీసా కమిటీ వైస్ ప్రెసిడెంట్లు సెక్రెటరీలు, రెవెన్యూ సదస్సు ప్రత్యేక అధికారి కుమారస్వామి రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజన్న దొర,కూటమి నాయకులు, అబ్బాయి రెడ్డి, వీఆర్వో సావిత్రి విలేజ్ సర్వేయర్ చిన్నబాబు, అశ్విన్, శివరాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్లోన్ సెంటర్ -2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమాస్ ట్విన్టిన్స్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

స్వాధీనత ప్రకటన
(రూల్-8(1) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము భారతీయ స్టేట్ బ్యాంక్, హోమ్లోన్ సెంటర్-2, ...

తేది : 06-01-2025, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-2, విశాఖపట్నం



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భీమునిపట్నం బ్రాంచ్ (01007)
కోర్టు ప్రాంగణం ఎదురుగా, పాత బస్టాండ్, భీమునిపట్నం, విశాఖపట్నం-531163.

అమ్మకం కొరకు ముందస్తు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్స్ 8(5) & (6) నిబంధనల ప్రకారము జారీచేయడమైనది

(Housing Loan : 39528679437, Suraksha Loan : 39651857932)

తేది : 10.01.2025, ప్రదేశం : భీమునిపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఆర్గానిక్ ఉత్పత్తులు ఆరోగ్యకరం

### ఆర్గానిక్ పంటలకు ప్రోత్సాహం - జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

### -కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ సంతకు అనూహ్య స్పందన

విజయనగరం, జనవరి 10, ప్రభాతవార్త

ఆర్గానిక్ ఉత్పత్తులు ఆరోగ్యానికి మంచి చేస్తాయని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ప్రకృతి సహజ సిద్ధంగా రైతులు పండించిన ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను జిల్లా కలెక్టర్ అంబేద్కర్, జే.సి సేతు మాధవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడి ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారు, ఎంత పెట్టుబడి పెడుతున్నారు, ఎంత లాభం వస్తోంది, అందులో సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన రైతులు ఈ సంత లో పలు రకాల ఆకు కూరలు, కూరగాయలు, చిరు ధాన్యాలు, ఆర్గానిక్ బెల్లం, పలు వెరైటీల కొత్త బియ్యం, ఆర్గానిక్ వంటకాలు, తిను బండారాలు, అరిసెలు, ఇతర మిటాయిలు, భోగి పిడకలు, అరటి, జామ పండ్లు తదితర ఉత్పత్తులను ప్రదర్శించారు. మధ్యాహ్నం 1 గంట వరకు విక్రయించగా కలెక్టరేట్, చుట్టూ పక్కల శాఖల నుండి విచ్చేసిన ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై కొనుగోళ్ళు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున ఆర్గానిక్ పంటలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 12 వేల ఎకరాల్లో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నారని, ప్రజలు కూడా ఈ ఉత్పత్తులపై ఆసక్తి కనబరుస్తున్నారని, ఈ సాగును పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తారక రామారావు, ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## గజపతినగరంలో వెజిటబుల్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు

గజపతినగరం, జనవరి 10, ప్రభాతవార్త

రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాలు శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ 11న శనివారం ఉదయం 9 గంటలకు గజపతినగరంలో వెజిటబుల్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు విజయనగరంలో సెంచూరియన్ యునివేర్సిటీలో సూపర్బ్ ఎరోనాటిక్స్ ప్రైవేటు లిమిటెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు

## భూసమస్యలపై స్పందించిన రెవెన్యూ యంత్రాంగం

### మంత్రి నారా లోకేష్‌కు ప్రజావాణిలో వచ్చిన అర్జీపై చర్యలు -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ సమక్షంలో యజమానికి భూమి అప్పగింత -రీసర్వేలో తక్కువ విస్తీర్ణం వచ్చిందని భోగాపురం నుంచి అందిన ఫిర్యాదు

విజయనగరం(భోగాపురం), జనవరి 10, ప్రభాతవార్త

భూముల రీసర్వే సందర్భంగా తనకు భూహక్కు పత్రాల్లో పేర్కొన్న భూమి కంటే తక్కువ విస్తీర్ణాన్ని చూపించారని భోగాపురం మండలం లక్ష్మీపురంకు చెందిన భూహక్కుదారు అల్లాడ జయశ్రీ, ఆమె భర్త కోటేశ్వరరావు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్‌కు చేసిన ఫిర్యాదుపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆమె భూసమస్యను శుక్రవారం పరిష్కరించారు. తనకు సర్వే నెంబరు 68లో 41 సెంట్ల విస్తీర్ణం గల భూమిపై హక్కు వుండగా 35 సెంట్లు మాత్రమే రీసర్వేలో చూపించారని వారు మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. మంత్రి కార్యాలయం నుంచి వచ్చిన సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తానే స్వయంగా రెవిన్యూ డివిజనల్ అధికారి దాట్ల కీర్తి, భోగాపురం తహశీల్దార్ సురేష్ లతో కలసి శుక్రవారం భోగాపురం లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించి పిటిషనర్లతో కలసి ఫిర్యాదులో పేర్కొన్న భూమిని పరిశీలించారు. వెబ్‌ల్యాండ్, 1-బి రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. అనంతరం వారు ఫిర్యాదులో పేర్కొన్న విధంగా సర్వే నెంబరు 68/2లో గల భూమిని సర్వే చేయించారు. ఆ సర్వే నెంబరులో ఫిర్యాదు దారులు తమకు హక్కు వున్నట్లుగా పేర్కొన్న 41 సెంట్ల భూమిని సర్వే సిబ్బందితో కొలతలు వేయించి, హద్దులు చూపించి ఫిర్యాదుదారు అల్లాడ జయశ్రీకి అందజేశారు. దీనికి ఫిర్యాదు దారు జయశ్రీ అంగీకరించారు.

## ముందుస్తు కొలతలు తప్పనిసరిగా ఇవ్వాలి : ఏపి డి శ్రీనివాస్

తెర్లాం, జనవరి 10, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టే టప్పుడు, తప్పనిసరిగా ముందుస్తు కొలతలు ఇవ్వాలని రాజాం క్లస్టర్ ఏపిడి మీసాల శ్రీనివాస్ రావు కోరారు. శుక్రవారం మండలంలో గోపాలవలస పంచాయతీలో, తెర్లాం, రాజాం, రేగిడి ఆముదాలవలస, వంగరనాలుగు మండలాల సిబ్బందికి క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో సరాసరి వేతనం రూ.300 వచ్చేటట్టు, ముందస్తు కొలతలు ఇవ్వాలన్నారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో వ్యవసాయసంబంధిత పనులను గుర్తించలన్నారు. ఫార్మపాండ్స్, మెట్టు భూముల్లో సరిహద్దు కంధకాలు, రింగ్ ట్రెంచ్ లు, చేపల చెరువులు, గురంచాలన్నారు. అలాగే వేతనదారుల విధులు, క్షేత్ర సహాయకుల బాధ్యతలు వివరించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పనికలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కో ఆర్డినేటర్ చిన్నం నాయుడు, ఈసీ బుజ్జి, ఏపిఓలు సుశీల, సత్యవతి, సాయిరాం, హరనాథ్, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతిలో ప్రత్యేక పూజలు : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, జనవరి 10, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర తిరుపతిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించు కొన్నారు. నియోజవర్గ ప్రజలకు కొత్త సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని శ్రీ వేంకటేశ్వరుని కోరుకున్నారు. రైతులు పాడి పంటలతో పుష్కలంగా సంతోషంగా ఉండాలని, విద్యార్థులు మంచి ఉన్నత విద్యా ప్రమాణాలు అందుకోవాలని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలతో స్వయం ఉపాధితో సంతోషంగా ఉండాలని దేవదేవుని ప్రార్థించారు ఇతర అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేలా కరుణించాలని స్నేహభావంతో అంతా కలిసిమెలిసి ఉండి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అందుకు స్థాయిశక్తులు ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు

## గోవులతో రైతులకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ, జనవరి 10 ప్రభాతవార్త

గోవులతోనే రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఓవిపేట, ఓపివాడ గ్రామాల్లో గోవుల శాలలను (మినీ గోపురాలు) అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, వాటర్ ప్లాంట్‌ను, తాగునీటి బోరును ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేను స్థానిక ప్రజలు, రైతులు, టీడీపీ జనసేన పార్టీ నాయకులు తప్పెటగుళ్ల నృత్యాలతో మేళతాళాలతో గ్రామ పొలిమేరల నుంచి స్వాగతం పలికారు. నుదట కుంకుమ దిద్ది హారతుల్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువులైన పెరుగు, వెన్న, నెయ్యి తయారై పాలకు మంచి గిరాకీ ఉందన్నారు. ఆవులు పెంపకం ద్వారా పాల ఉత్పత్తిని పెంచినట్లయితే రైతులు ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. పంటలు నష్టపోయిన సమయంలో ఆవులే రైతులకు అధిక ఆదాయాన్నిచ్చి ఆదుకుంటాయన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం గోవులను రక్షించేందుకు 100% రాయితీపై నిధులు మంజూరు చేసిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని రైతులు అభివృద్ధి పథకంలో ముందుకు సాగాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రతి మారుమూల ప్రాంతంలో ఉన్న పల్లెలకు కూడా సీసీ రోడ్లు, కాలువల నిర్మాణాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలోనే జరిగిందన్నారు. త్వరలోనే బూర్జ మండలంలో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణనాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వావిలపల్లి రాంజీ, పశువైద్య శాఖ జాయింట్ డైరెక్టర్ రాజగోపాల్, ఏ.డీ సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ నాయకులు బుడుమూరు సత్యనారాయణ, పైడి సత్యప్రసాద్, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, బుడుమూరు శ్రీరామ్మూర్తి, రాజు, మురళి, తహశీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ తిరుపతిరావు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం

### రామతీర్థం దేవస్థానానికి పోటెత్తిన భక్త జనం -అట్టహాసంగా గిరి ప్రదక్షిణ, మెట్ల ఉత్సవం



నెల్లిమర్ల, జనవరి 10 ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారిదేవస్థానం భక్తులతో కిట కిటలాడింది. దేవస్థానం అర్చకులు, అధికారులు ఉదయం 5 గంటలకే ఉత్తర ద్వారం తెరిచి సీతారాములను పల్లకిలో ఉంచడంతో ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు భక్తులు ఎగబడ్డారు. ఉదయం నుంచి మద్యాహ్నం 2 గంటల వరకు భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానానికి చేరుకుని సీతారాములను,పక్కనే ఉన్న ఉమాసదాశివ స్వామిని దర్శించుకున్నారు. భక్తులరద్దీ ఎక్కువ కావడంతో గంటల కొలదీభక్తులు క్యూలైన్‌లలో నిల్చుని ఉన్నారు. భక్తులు దేవస్థానం ముఖ ద్వారంమెట్ల వద్ద, మహా క్రతు స్థంభం వద్ద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించారు. అలాగే మొక్కులు చెల్లించుకున్నారు.దేవస్థానం ఇఓ వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లును పగడ్బందీగా చేశారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని జనసేన నాయకుడు లోకం ప్రసాద్‌తో పాటు టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, ఎం.ఎం.నాయుడు, నవుగట్ల పైడిరాజు , ఎల్లంకి శ్రీహరి, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, శ్రీరాములునాయుడు దంపతులు ,పలువురు అధికారులు దర్శించుకున్నారు.

### అట్టహాసంగా 'గిరి ప్రదక్షిణ'

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రామతీర్థం బోడికొండ చుట్టూ గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జరిగింది.సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి,



జనసేన నాయకుడు లోకం ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమాన్ని బోడికొండ మెట్ల వద్ద లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం భక్తులు మెట్ల వద్ద నుంచి రామతీర్థం ఎస్‌టి కాలనీ, మెయిన్ రోడ్డు, ప్రధాన ఆలయం, సీతారామునిపేట జంక్షన్, గొర్లెపేట కాలనీ ప్రాంతాల మీదుగా గిరి ప్రదక్షిణ నిర్వహించారు. గిరి ప్రదక్షిణ మార్గం బాగోలేకపోవడంతో సగం నుంచి మళ్లీ బోడికొండపైకి చేరుకుని కోదండరామాలయాన్ని సందర్శించి తిరుగు ముఖంలో మెట్ల మార్గం గుండా ప్రార ంభ స్థానానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసానంద సరస్వతితో పాటు ,రామతీర్థం సేవా సమితి వ్యవస్థాపకుడు వివిఎస్ఆర్ ప్రసాద్, సభ్యుడు తిరుమరెడ్డి శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సుమారు 8 కిలోమీటర్ల దూరం గల ఈ గిరి ప్రదక్షిణ ఆద్యంతం జైశ్రీరామ్ నినాదాలతో సాగింది. భజన కళాకారులు, కోలాట కళాకారులు పాటలతో ఈ కార్యక్రమాని న్ ఉత్తేజం చేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ వై.శ్రీనివాసరావుతో పాటు అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు తదితరులు మెట్ల వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.


### ఘనంగా మెట్ల ఉత్సవం

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఏటా నిర్వహిస్తున్నట్లుగానే బోడి కొండ మెట్ల వద్ద దేవస్థానం ఇఓ వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెట్ల ఉత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మెట్లను రంగుల ముగ్గులతో అలంకరించి శనివారం ఉదయాన్నేఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులుతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సిపురంలో వ్యక్తి హత్య

### విచారణ చేపడుతున్న పోలీసులు

వీరఘట్టం, జనవరి 10 ప్రభాతవార్త



మండలం సంత నర్సిపురం గ్రామంలో చింత రామకృష్ణ (58) అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన బంద లుప్పి కిరణ్ హత్య చేసి చంపినట్లు శుక్రవారం గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చింత రామకృష్ణ బందులుప్పి కిరణ్‌కు కొద్ది రోజుల కిందట కొంత నగదు ఇచ్చాడని, ఇచ్చిన నగదు ఇవ్వాలని, రామకృష్ణ కిరణ్‌కు అడగగా ఇద్దరి మధ్య మాట మాట పెరిగి కోట్లాటకు దారి తీసిందని గురువారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకోవడంతో కిరణ్ అనే వ్యక్తి రామకృష్ణకు బలంగా కొట్టడంతో రామకృష్ణ స్పృహ లేక కోల్పోయి పడిపోవడం ఉండడం గమనించిన సమీప వ్యక్తులు విషయాన్ని కుటుంబ సభ్యులకు చేరవేయడంతో కుటుంబ సభ్యులు పడి ఉన్న రామకృష్ణ వద్దకు వచ్చి చూడడంతో కొన ఊపిరితో ఉన్న రామకృష్ణను గృహానికి తీసుకు వెళ్లి గ్రామంలో ఉన్న ప్రైవేటు వైద్యున్ని తీసుకొచ్చి పరిశీలించారని, అంతే కాకుండా మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతానికి తరలించేందుకు 108 వాహనం వచ్చినప్పటికీ అప్పటికే రామకృష్ణ మృతి చెందాడని తెలిపారు. విషయం తెలుసుకున్న పాలకొండ సీఐ ఎం.చంద్రమౌళి గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి ఘటన స్థలాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. అదే విధంగా పాలకొండ నుంచి క్లూస్ టీం కూడా గ్రామానికి చేరుకుని పరిశీలన జరిగినఘటన స్థలంలో పరిశీలన జరిపారు. కొంత మంది వ్యక్తులు నుంచి వివరాలు సేకరించి నమోదు చేశారు. మృతుని భార్య ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుని భార్య ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పంచనామా అనంతరం మృతదేహాన్ని పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. హత్యకు సంబంధించి విచారణ కొనసాగుతున్నట్లు ఎస్సై జి.కళాధర్ తెలిపారు.

## డివిజన్‌లో 227 పంచాయతీల్లో రీసర్వే

వీరఘట్టం, జనవరి 10 ప్రభాతవార్త



పాలకొండ డివిజన్‌లోని 227 పంచాయతీల్లో గ్రామ కంఠాల్లో రీ సర్వేను నిర్వహిస్తున్నామని పాలకొండ డివిజనల్ పంచాయతీ అధికారి జయంతి రామప్రసాదరావు తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఇప్పిటికే సీతంపేట తప్ప మిగిలినపంచాయతీల్లో డ్రోన్ సర్వేను నిర్వహించడం జరిగిందని ఆయన చెబుతూ ఇందుకు సంబంధించిన మ్యాపులు రావాల్సి ఉందని ఆయన అన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించిన అనంతరం పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఆక్రమణకు గురైతే వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం నవంబర్ 13 నోటీసులు జారీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం ప్రాపర్టీ సర్టిఫికేట్లును రెవెన్యూశాఖ ద్వారా కార్యదర్శికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రీసర్వేలో 36 కాలమ్స్ ఉన్న వాటిలో కార్యదర్శులు ఆధారాలతో నింపడం జరుగుతుందన్నారు. ఈ సర్వే జరిగినప్పుడే ఆక్రమణలకు గురైంది లేనిది స్పష్టంగా తెలుస్తోందని ఆయన అన్నారు. ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈయనతో పాటు పంచాయతీ ఈఓ రవి, జూనియర్ అసిస్టెంట్ నర్సింగరావులు ఉన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఘనంగా సంక్రాంతి సంబరాలు



గజపతినగరం, జనవరి 10 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ ఆద్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్దులు అంతా ఒకే చోట చేరి బోగి పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి విశిష్టతను వివరిస్తూ, సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ మాధవరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, డబ్ల్యుఇసి కోఆర్డినేటర్ డాక్టర్ జి.విజయదుర్గ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఎన్.శ్రీనివాసరావు, భాను ప్రసాద్ , అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు

## కొండవెలగాడ పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్ఓ జీవనరాణి



నెల్లిమర్ల, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని కొండవెలగాడ ప్రాదమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా నూతన డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.జీవన రాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులతోనూ, సిబ్బందితోనూ మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల అమలు గురించి ఆరా తీశారు. ఐఎల్ఆర్, టెంపరేచర్ రిజిష్టర్‌లను తనిఖీ చేసి వాక్సిన్ నిర్వహణ గురించి ఆదేశించారు. పిహెచ్‌సికి వచ్చిన గర్భిణీలతో కూడా మాట్లాడారు ఆశ కార్యకర్తలతో మాట్లాడి కిల్కరీ యాప్ వినియోగం గురించి ఆరా తీశారు. ఫార్మసి గదిని తనిఖీ చేసి నిల్వలపై ఆరా తీశారు. యు-విన్ పోర్టల్‌ను, ఇహెచ్ఆర్, టెంపరేచర్ రిజిష్టర్, ఇ-ఔషది యాప్‌లపై దృష్టి పెట్టాల్సిందిగా ఫార్మసిస్టుకు సూచించారు.100 రోజుల టిబి కార్యక్రమం గురించి, ఎన్‌సిడిసిడి 3.0, ఆర్‌బిఎస్‌కె ల గురించి దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూరిఅప్పారావు, అనిల్ ప్రేమ్‌కుమార్, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ధనుంజయ్,డాక్టర్ పివి శిరీష తదితరులు పాల్గొన్నారు.అలాగే నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట యుపిహెచ్‌సిని కూడా సందర్శించారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



జలుమూరు, జనవరి 10 ప్రభాతవార్త

స్థానిక ఎల్‌విఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు రంగోలి, కోలాట మరియు విత్‌ఔట్ ఫైర్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి సంస్కృతి సంప్రదాయాలను మరియు ఆచారాలను పాటించాలని వాటికి కట్టుబడి ఉండాలని చెప్పారు. ఇవి విద్యార్థులు వ్యక్తిత్వాన్ని రూపుదిద్దడంలో ముఖ్యపాత్రను పోషిస్తాయని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ జి.వి.జగన్నాథరావు, ఎన్ఎస్ఎస్ పీఓ పి.మోహనరావు, డి.కోటేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ క్లారిట్‌లో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

జలుమూరు/నరసన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త

నరసన్నపేటలోని జమ్ము జంక్షన్‌లో ఉన్న సెయింట్ క్లారెట్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఫాదర్ బాలకుమార్ శుక్రవారం పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. మొదటి రోజు భోగి పండుగను, రెండవ రోజు మకర సంక్రాంతి పండుగను, మూడవ రోజు కనుమ పండుగను, కొన్ని ప్రాంతాల్లో నాలుగవ రోజు ముక్కనుమ పండుగను జరుపుకుంటారు. ఈ మూడు రోజుల్లో మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు పిండి వంటలు, పితృదేవతలు, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు గోవు పూజలతో, నాలుగో రోజు పిండి వంటలతో పండగను జరుపుకుంటారు. ఈ కార్యక్రమం బాగా సక్సెస్ అవ్వడానికి ప్రధానంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహంనకు ప్రిన్సిపాల్ బాలకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ జేమ్స్, అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ సిబు, పీఈటీ ఉపాధ్యాయ బృందం, ఇతర ఉపాధ్యాయులకు,సిబ్బందికి సంస్థ తరపున అభినందనలు తెలిపారు.





# శ్రీకాకుళం వార్త

## ప్రజలకు ఎస్సై అవగాహన



కంచిలి, జనవరి 10 ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా శుక్రవారం కంచిలిలో ఎస్సై పారినాయుడు ప్రజలకు పలు సూచనలు చేశారు. పండుగకు కుటుంబంతో ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులు, నగదు, బంగారం పట్ల జాగ్రత్త వహించాలని ఎస్సై తెలిపారు. బంగారు నగలు ధరించేవారు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇందులో భాగంగా మండలంలోని ఎంఎస్‌పల్లి, బూరగాం, కంచిలిలో ఆటోప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.

## వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కోత



సంతబొమ్మాళి, జనవరి 10 ప్రభాతవార్త

వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ పరిశోధన, విస్తరణ కౌన్సిల్ మెంబర్ కోత మధుసూదనరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుసూదనరావు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా వెలుగులోకి తెచ్చి ప్రజల పక్షాన నిలిచేది వార్త పత్రిక అని ఆయన అన్నారు. 28 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వార్త పత్రిక ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కోత హేమలత, కోత అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జ్ఞాపకశక్తిని పెంచేది విద్యాబోధన సామాగ్రిలే

కంచిలి, జనవరి 10 ప్రభాతవార్త



విద్యార్థుల జ్ఞాపకశక్తిని పెంచేది టీఎల్ఎం విద్యాబోధన సామాగ్రిలే అని భాషా ప్రచారకులు నిరంజన్ ఖడంగ అన్నారు. విశ్వ హిందీ దివస్ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంచిలిలో 10వ తరగతి విద్యార్థులకు హిందీ భాషపై అవగాహన కల్పించి హిందీ పట్ల భయాన్ని తొలగించేందుకు తన వంతు కృషి చేశారు. అలాగే కవి కాలాలు వ్యాకరణాంశములు పట్ల మెలకువలు ఉపయోగించి జవాబు రాసే పద్ధతులను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసే దిశలో బోధన సామాగ్రిని ఉపయోగించి వాళ్లకు ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగిరి శరత్, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగిరి శరత్, తెలుకల కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్మోగిన గోవింద నామస్మరణ

కంచిలి, జనవరి 10 ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవ దేవాలయాల్లో గోవింద గోవింద నామస్మరణ మార్మోగింది. మండలంలో ఆయా గ్రామాల్లో గల వైష్ణవ మందిరాల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని హరినామస్మరణతో దైవ పూజల్లో పాల్గొన్నారు. కంచిలిలో గల రాధాకృష్ణ మందిరం, వెంకటేశ్వర స్వామి మందిరం, జగన్నాథస్వామి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఉంజల్ సేవ, తిరువీధులు వందలాది భక్తులచే జరిపించారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

ఆముదాలవలస, జనవరి 10 ప్రభాతవార్త



పట్టణంలో వెలసిన లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) సందర్భంగా శుక్రవారం స్వామి వారికి విశేషపూజలు చేపట్టారు. వైకుంఠ ద్వార దర్శనం అవకాశం కల్పించడంతో భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. స్వామి వారి మూల విరాట్‌కు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ చేపట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా తిరుపల్లిళ్లిచ్చి తిరుప్పావై సేవా కాలం నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం (ఉత్తర ద్వార దర్శనం) భక్తులకు కల్పించారు. గోదామాతకు నీరాట్టు ఉత్సవం చేపట్టి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ స్వాములను మాడ వీధుల్లో తిరువీధి మహా నివేదన చేపట్టి నక్షత్ర హారతి ఇచ్చారు. పండితులు అంపోలు రామాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా ప్రధాన అర్చకులు నారాయణరావు, ఉపాధ్యాయులు ప్రశాంత్‌తో పాటుగా పలువురు శ్రీమన్నారాయణ భక్తులు పాల్గొన్నారు.

## చిన్న కథల పోటీలో విజేత బెందాళం సిద్దార్ద్



కవిటి, జనవరి 10 ప్రభాతవార్త

విద్యార్థి వికాస వాహిని విజయవాడ కేంద్రంగా 6వ ప్రపంచ తెలుగు మహాసభలలో రచయితల సమ్మేళనం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో హైస్కూల్ స్థాయి విద్యార్థులకు చిన్న కథల పోటీ నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రాసి పంపించిన 'మూఢ నమ్మకాలు' అనే కథ ప్రథమ బహుమతి సాధించింది. కవిటి మండలం విద్యార్థి రాష్ట్రస్థాయి చిన్నకథల పోటీలో ప్రథమ బహుమతి సాధించినందుకు మండల విద్యాశాఖాధికారి 1 ధనుంజయ మజ్జి, ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు ఆర్.చిరంజీవమ్మ, గ్రామపెద్దలు పండి సత్యనారాయణ, పాతిన చంద్రశేఖరరావు, జల్లు రవి, ఆరంగి వెంకటరావు, పాతిన వెంకటరావు, ఉపాధ్యాయులు బల్లెడ లక్ష్మణమూర్తి, ఆనింగి నాగేశ్వరరావు, కింజరాపు రామకృష్ణ, సింహాచలం, అప్పలరాజు, నాగమణి, శ్రీరాం మొర్రి గోపి అభినందించారు.

## కోదండరామ ఆలయంలో 2వేలు మందికి అన్నదానం

కోటబొమ్మాళి, జనవరి 10 ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలం పెద్దహరిశ్చంద్రపురం శ్రీకోదండరామ ఆలయంలో శుక్రవారం 2వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఇదే గ్రామానికి చెందిన దుంపల కృష్ణారావు, సావిత్రి దంపతులు రూ.50వేలు విరాళంగా అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు పూజారి సత్యనారాయణ తెలిపారు. అలాగే మండలం గుంజిలోవ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు వేకువజాము నుంచి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్త పేడాడ చిరంజీవులు అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే మండలం ఊడికలపాడు గ్రామ శ్రీరామ మందిరంలో భగవద్గీత ప్రవచనకారులు సనపల కరుణ్‌కుమార్, రమణమ్మలు భగవద్గీత పారాయణం చేశారు. అలాగే పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆడపిల్లకు చదువు రక్షణ కవచం లాంటిది

కొత్తూరు, జనవరి 10 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఇప్పగూడ, రేగులగూడ గిరిజన ప్రాంతాల్లో శ్రీకాకుళం జిల్లా ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ పొందూరు సచివాలయం 1 మహిళా పోలీస్ లావణ్య శుక్రవారం తన బృందంతో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజన వాసులతో ఆమె మమేకం అయ్యారు. ఎన్నో కిలోమీటర్లు నడిచి గిరిజన ప్రాంతానికి చేరుకుని ఆదివాసీల జీవన విధానాలను, వారి ఆర్థిక స్థితిగతులను ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ సవర ఎలెస్విని చేతుల మీదుగా రాము, హేమ దంపతుల సహకారంతో పాటు తమ ఫౌండేషన్ తరపున ఆదివాసీలకు బట్టలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్య జీవన విధానాలను మెరుగుపరిచే అంశాలపై అవగాహన కల్పించారు. నేటి సమాజంలో ఆడపిల్లకు విద్య అనేది అత్యంత అవసరమని, విద్య అనేది అత్యంత అవసరమని, విద్య అనేది ఆడపిల్లకు ఒక రక్షణ కవచం వంటిదని లావణ్య సూచించారు. ప్రతి ఒక్క ఆడపిల్ల చదువుకు దూరం కాకూడదని ఆమె సూచించారు. గిరిజనులు పండించే అటవీ ఉత్పత్తులకు దళారుల బెడద వెంటాడుతుండడంతో సరైన గిట్టుబాటు ధర లేక ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నా రన్నారు. నేటి వరకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అక్షరాస్యతకు దూరంగా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆదివాసీ ప్రాంతంలో నివశించే ప్రజలకు వైద్య, విద్య పరంగా ఏ అవసరాలు ఉన్నా తమ ఫౌండేషన్‌కు తెలియజేస్తే తమ సంస్థ తరపున తప్పకుండా సహాయ సహకారాలు అందజేస్తామని ఎం.లావణ్య తెలిపారు.

## క్రీడా స్ఫూర్తిని చాటండి

### ఐకమత్యంతో మెలిగి అందరి మన్ననలు పొందండి -యువత చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలి -ఐపిఎల్ టోర్నీని ప్రారంభించిన జనసేన నాయకులు : ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్

ఆముదాలవలస, జనవరి 10 ప్రభాతవార్త:



యువత క్రీడా స్ఫూర్తితో మెలిగి, గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని జనసేన నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆమదాలవలస జూనియర్‌కాలేజీలో ప్రారంభించిన ఏపిఎల్ 2025 టోర్నమెంట్‌ను డాక్టర్ దానేటి శ్రీధర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో మెలిగి స్నేహ సంబంధాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులు క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. యువతకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని యువత తప్పనిసరిగా ఆటలాడాలన్నారు. డ్రగ్స్, ఇతర చెడు వ్యసనాల బారిన పడి యువత తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల తమ ఒక్కరి జీవితమే కాకుండా తన కుటుంబం, పరిసరాల్లో ఉండే స్నేహితులు అందరి జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు. విద్యార్థి దశలో చదువు, లక్ష్యం పట్ల దృష్టి కేంద్రీకరిస్తే భవిష్యత్తు ఎంతో గొప్పగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, విద్యాసాగర్ సనపల మోహన్ సురేష్, పొన్నాడ శ్రీధర్, నేతాజీ మరియు రాజకీయ నాయకులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టుపురంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

కోటబొమ్మాళి, జనవరి 10 ప్రభాతవార్త



మండలంలో గల పట్టుపురం పంచాయతీ పరిధిలో గల ఎండపేట, పట్టుపురం తదితర గ్రామాల్లో శుక్రవారం ముమ్మరంగా పారిశుధ్య పనులు మండల విస్తరణ అధికారి జే.ఆనందరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లుపై ఉన్న చెత్తా చెదారంను తొలగించి డ్రైనేజీలలో పూడికలను తీసి శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాలకు బంధువులు, వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులు, వలస కూలీలు వస్తారని అందుకే గ్రామస్తులు రోడ్డుపై చెత్తను వేయకుండా చూసుకోవాలని ఈఓపిఆర్‌డి గ్రామస్తులకు వివరించారు.

## ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు రైతుల గోడు వినండి

సోంపేట, జనవరి 10 ప్రభాతవార్త



ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు తమ పట్ల శత్రువుల్లా తయారయ్యారని సోంపేట ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి గల కారణాన్ని ఆ రైతు మాటల్లోనే విందాం. మా రైతుల మీద మీకెందుకు ఇంత కోపం సుమారు నెల రోజులు వర్షంతో ఇబ్బంది పడ్డాం, కళ్లాల్లో తడిసిపోయిన ధాన్యం, తడిసిన వరికుప్పలు ఇంకా అలాగే ఉన్నాయి. చాలా దగ్గర నూర్పులు కాలేదు. ఇలాంటి సమయంలో మీరు ఉపాధిహామీ పనులు ప్రారంభిస్తే లేబర్ ఎక్కడ దొరుకుతుంది. అసలే అంతంత మాత్రంగా కూలి పనులకు వస్తున్నారు. వారిని మీరు తీసుకుపోతే మా పరిస్థితి దారుణంగా తయారవుతుంది. కనీసం పండగ వరకైనా దయచేసి ఆగండి కొన్ని చోట్ల ధాన్యం తడిసి మొలకలు కూడా వచ్చాయి. వాటిని ఎండ వేసుకోవడమే కష్టంగా తయారైంది. మిల్లర్లు పొలాల్లోకి రావడం లేదు పోనీ ట్రాక్టర్ పెట్టి తీసుకెళ్దామంటే బురదలో దిగిపోతున్నాయి. మరి రోడ్డు మీదకు మా ధాన్యాన్ని ఎలా తీసుకు వెళ్లమంటారు. మాకు కూలీలు దొరకడం కష్టంగా ఉంది. దయచేసి ఉపాధిహామీ పనులను వాయిదా వేసుకుని మాకు సహకరించండి. లేకపోతే మా పరిస్థితి దయనీయంగా తయారవుతుంది. విన్నారుగా రైతు ఆవేదన రైతులు గోడును కాస్త ఆలోచించండి.

## శ్రీకాకుళంలో నూతన స్టోర్‌ను ప్రారంభించిన రాయల్ ఓక్

టెక్కలి, జనవరి 10 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్ ఓక్ ఫర్నిచర్ శ్రీకాకుళంలో తన కార్యకలాపాలను మరింత విస్తరించింది. ఈ స్టోర్ ప్రారంభంతో దేశంలో బ్రాండ్ యొక్క స్టోర్ల సంఖ్య 172కు చేరింది. ఈ భారీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాయల్ ఓక్ ఇన్ కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ విజయ్ సుబ్రమణ్యం, రాయల్ ఓక్ ఇన్ కార్పోరేషన్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మదన్ సుబ్రమణ్యం, శ్రీకాకుళం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్, కింజరాపు హరిప్రసాద్‌తో పాటు కిరణ్ ఛబారియా, రాయల్ ఓక్ ఫ్రాంచైజ్ హెడ్ తమ్మయ్య కొటేరా, హెడ్-విఎం అండ్ ఎన్ఎస్ఓ రాయల్ ఓక్ మరియు కెపి వినోద్, స్టేట్ హెడ్, ఏపీ అండ్ టిఎస్ రాయల్ ఓక్ సహా రాయల్ ఓక్ బృందం నుండి అతిథులు కూడా పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సామూహిక వ్రతాలు

రేగిడి, జనవరి 10 ప్రభాతవార్త



మండలం అంబాడ గ్రామంలో గల శ్రీశివసాయి మందిరంలో శ్రీవైకుంఠ ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా ఆలయ అర్చకులు మురపాక నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త గుగ్గిలాపు వీరాచారి అనురాధ దంపతుల పర్యవేక్షణలో సామూహిక శ్రీరామా సహిత శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరసింహమూర్తి, ఆలయ ధర్మకర్త వీరాచారి అనురాధ దంపతులు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, మండపారాధనలు, కలశస్థాపన పలు రకాల పూజా ఘట్టాలతో శ్రీసత్యనారాయణ స్వామి వారి వ్రతాలు సామూహికంగా ఘనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సామూహిక వ్రతాల్లో పదుల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి వ్రత కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు మాట్లాడుతూ ఇంతటి మహత్తర కార్యక్రమం మహా పవిత్ర స్థానం అయిన నైమిశారణ్యంలో ఏ విధంగా అయితే సామూహిక వ్రతాలు చేసుకుంటారో అదే తరహాలో మహా పవిత్రమైన స్థానం అయిన నైమిశారణ్యంలో సామూహికంగా వ్రతం చేసుకున్నంత అనుభూతి కలిగిందని ఇంతటి మహత్తర కార్యక్రమం వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజు చేసుకోవడం మరింత ఆనందాన్ని ఇచ్చిందని పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు. శ్రీశివసాయి ఆలయంలో ఉత్తరద్వారం ఏర్పాటు చేసి ప్రదక్షిణ కార్యక్రమం చేపట్టి ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశ కార్యక్రమం ఘనంగా చేపట్టారు.

## నష్టాల కారణంగానే టీజీబీసీఎల్‌కు యుబిఎల్ సరఫరా నిలిపివేత

ఎచ్చెర్ల, జనవరి 10 ప్రభాతవార్త

తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్)కి సరఫరాలను నిలిపి వేయడం గురించి నిన్న విడుదల చేసిన ప్రకటన గురించి యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ ప్రతినిధులు గురువారం మరింత స్పష్టత నిచ్చారు. రాష్ట్రంలో స్థిరంగా పెరుగుతున్న తమ నిర్వహణ నష్టాల కారణంగా మా ప్రస్తుత ప్రాథమిక ధరలు టీజీబీసీఎల్‌కి 2019లో మేము సమర్పించిన ఖర్చులపై ఆధారపడి ఉన్నాయన్నారు.అప్పటి నుంచి నేటి వరకు ఈ ప్రాథమిక ధరలలో తదుపరి సవరణలు లేవని, గత 5 సంవత్సరాలుగా మేము నిత్యావసరాలు మరియు కార్యకలాపాలు ఖర్చులో అధిక వార్షిక ద్రవ్యోల్బణాన్ని చూశాము ఫలితంగా మేము గత చాలా నెలలుగా నష్టాలతోనే టీజీబీసీఎల్‌కి సరఫరా చేస్తున్నామన్నారు.



బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధ పడుతున్న దున్న శిరీష హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. ఆమె కుటుంబానికి శ్రీమహేశ్వర అగ్నికుల క్షత్రియ సంఘం కేశుపురం గ్రూపు ద్వారా రూ.10,000లు ఆర్థిక సహాయం సంఘ ప్రతినిధులు వెంకటస్వామి, చంద్రశేఖర్, సోమేశ్వరనాయుడు, లోకేష్, మాజీ సర్పంచ్ కామరాజు, సాంబమూర్తి, తిరుపతి తదితరులు అందజేశారు. ప్రభాతవార్త-ఇచ్ఛాపురం

## పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

కోటబొమ్మాళి, జనవరి 10 ప్రభాతవార్త




మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని మండల విస్తరణ అధికారి జే.ఆనందరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, మురికి కాలువలు శుభ్రపర్చుట, ఉపాధిహామీ పనులు పరిశీలన, వెలుగు మహిళలతో సంఘటితంగా తయారు చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రామాల పరిశుభ్రతకు నిత్యం పరిశీలన, ఉపాధిహామీ వేతనదారులకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనాలు అందుతున్నవి, లేనిది అడిగి తెలుసుకుని వారికి సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు డి.బాలకృష్ణ, ఎన్.నరేష్, వి.రమేష్ తదితరులు ఉన్నారు.


## చొక్కరవానిపేటలో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు



సంతబొమ్మాళి, జనవరి 10 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం చొక్కరవానిపేట గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా రుక్మిణి రాధా సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గణపతి స్వామి, విఘ్నేశ్వరపూజ, అభిషేకాలు, గ్రామంలో తిరువీధులు, అనంతరం జెండా ఆవిష్కరణ, రుత్వికులచే గాయత్రి యజ్ఞం, రామారావు, బాలరాజు దంపతులచే పూర్ణాహుతి, అనంతరం సత్సంగత్వం కార్యక్రమం జరిగింది. ఉపన్యాసకులు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి విశిష్టతను మహాభారతం, రామాయణం, భగవద్గీత మొదలగు పురాణాలు సారాంశాన్ని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన విలక్షణనంద స్వామి (ఆడ్ల తేజారావు), గోపాల్ వెంకటరమణారెడ్డి నరసింహస్వామి, బాడాన శేఖర్, కొమర అప్పలస్వామిబాబు ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ సూరాడ రాజారావు అధ్యక్షత వహించారు. మధ్యాహ్నానికి అన్న సమారాధన జరిగింది. లక్ష్మీనరసింహ కోలాటం, మరువాడ, చక్రవానిపేట కోలాటం, గోవిందనామాలు, అనంతరం భజన కాలక్షేపం, రట్టి పెరుమల్లి ఆనంద్ వేలిమయ్య బాబు సూరార చిన్నయ్యబాబు, సూరాడ ప్రసాదరావు, మల్లేశ్వరరావు, అంబటి నాగార్జున, సూరాడ సాయి వెల్లవలస మనబడి అసోసియేషన్ రెడ్డి సూరిబాబు బృందం వారిచే కోలాటం పిల్లలకి నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. మేల్కోలుపు పరికరాలు తారలక్ష్మీ ఉగాది దంపతులు బహుకరించారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి దర్శనాలు



సీతంపేట, జనవరి 10 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీతంపేటలో ఉన్న శ్రీతిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవెంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రం సీతంపేట ఆలయంలో ముక్కోటి ఏకాదశి దర్శనాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి దర్శనానికి వచ్చిన భక్తులకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లడానికి వీలులేని వారంతా సీతంపేట వెంకటేశ్వరస్వామి దేవాలయానికి వచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఎస్సై అమ్మన్నరావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాంబాబు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



ఆముదాలవలస, జనవరి 10 ప్రభాతవార్త

యువతకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఏపీ ఎల్ సూపర్‌సిక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు క్రీడలు నిర్వహించడం వలన ఉత్సాహం పెరుగుతుంది. ప్రతి ఏడాది ఇక్కడ క్రీడలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ ఏడాది కూడా క్రీడలను నిర్వహించడం ఆనందదాయకమన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. యువతకు క్రీడలపై ఆసక్తి పెరగాలని, దీని వలన ఉద్యోగ అవకాశాలు అందింపుచ్చుకోవచ్చునని సూచించారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలని తెలిపారు. మంచి ప్రవర్తనతో మెలిగితే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్‌లో ఓటమి, గెలుపు సమానంగా భావించాలని సూచించారు. నేటి ఓటమి రేపటి గెలుపునకు పునాదిగా ఉపయోగంగా మారుతుందన్నారు. అనంతరం క్రీడాకారులతో కొద్దిసేపు క్రికెట్ ఆడారు. జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్, నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, సభ్యులు సనపల మోహన్, సురేష్, రేగాన సత్యనారాయణ పాల్గొన్నారు.



కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురం గ్రామ పంచాయతీ విశాఖ డెయిరీ పాడి రైతు రాజారావు ఆవు మృతి చెందగా 26వేల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగింది. ఎంపీటీసీ విమల రామారావు, సూపర్‌వైజర్ ఈశ్వర్ ప్రసాదరావు, శ్రీధర్, శంకరరావు, ప్రదీప్, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హరిపురం బ్రాంచ్ (15307), శ్రీకాకుళం జిల్లా

**స్వాధీనత ప్రకటన** (రూలు-8(1)) (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హరిపురం బ్రాంచ్ (కోడ్ - 15307), శ్రీకాకుళం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మరియు హామీదారు(లు): 1. మెస్సర్స్ జాహ్నవి ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : పోతనపల్లి మాధవరావు,** గురుదాసుపురం గ్రామం, రంగోయి పోస్ట్, శ్రీకాకుళం జిల్లా - 532243. **2. శ్రీ పోతనపల్లి మాధవరావు,** తండ్రి : వల్లవయ్య, గురుదాసుపురం గ్రామం, రంగోయి పోస్ట్, శ్రీకాకుళం జిల్లా - 532243 **(A/C. Nos. CC HYP-33802498748, GECL: 39534769720)** వారు **తేది.25-09-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.10,54,709/-** (అక్షరాల పది లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.26-09-2024** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, సంభవనీయ కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 18-10-2024**న రిజిష్టర్డు పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు మిగిలిన బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.07-01-2025**న **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు హామీదారులు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.25-09-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.10,54,709/-** (అక్షరాల పది లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.26-09-2024** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, సంభవనీయ కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హరిపురం బ్రాంచ్ (కోడ్-15307), శ్రీకాకుళం జిల్లా** వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఆస్తుల వివరములు

**పార్ట్-1:** హైపోథికేషన్/ ప్లెడ్జ్‌లో ఉన్న ప్రస్తుత మరియు భవిష్యత్తు ప్లాంట్ & మెషినరీ, కంపెనీ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తులోని మొత్తం గూడ్స్, చరాస్తులు, మరియు ఇతర ఆస్తులు, గూడ్స్ టైటిల్ యొక్క డాక్యుమెంట్స్‌తో సహా మరియు ఇతర ఆస్తులు అనగా బుక్-డెట్స్, రావలసిన బకాయి మొత్తములు, క్లెయిమ్స్, బిల్స్, ఇన్‌వాయిసెస్, డాక్యుమెంట్స్, కాంట్రాక్ట్స్, ఎంగేజ్‌మెంట్స్, సెక్యూరిటీస్, ఇన్వెస్ట్‌మెంట్స్ మరియు హక్కులు.

**పార్ట్-2:** శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, గురుదాసుపురం గ్రామం మరియు పంచాయితీ, డి.నెం.1-193, పట్టా నెం.101, ఎస్.నెం.9/25/పి లోని 135 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2694, తేది.24.09.2004 ప్రకారం శ్రీ పోతనపల్లి మాధవరావు, తండ్రి : వల్లవయ్య గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు** : శ్రీమతి సొర్రా సీతమ్మ గారి ఖాళీ స్థలం, **పడమర** : శ్రీ సొర్రా జోగారావు గారి ఖాళీ స్థలం, **ఉత్తరం** : వీధి రోడ్డు, **దక్షిణం** : శ్రీ సొర్రా చిట్టయ్య గారి ఖాళీ స్థలం.

తేది : 07-01-2025
ప్రదేశం : హరిపురం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హరిపురం బ్రాంచ్

# ప్రత్యర్థి బౌలర్లకు దడ పుట్టిస్తూ..



చదువులో టాపర్.. బాస్కెట్ బాల్ ఆటలో గోల్డ్ మెడలిస్ట్.. ఇంకేముంది? పెద్దయ్యాక మంచి ఉద్యోగమైనా చేస్తుంది.. లేదంటే బాస్కెట్ బాల్ క్రీడాకారిణి అవుతుందమనుకున్నారంతా. కానీ అంచనాల్ని తలకిందులు వేస్తూ.. పదేళ్లకే క్రికెట్ బ్యాట్ అందుకుంది. ఈ ఆటనే శ్వాసగా భావించి దేశవాళీ పోటీలలో పరుగుల వరద పారించింది.. సెలక్టర్ల దృష్టిలో పడి ఇటీవలే భారత జట్టుకు ఎంపికైంది. ఆరంగేట్ర సిరీస్‌లోనే కీలక ఆటలు ఆడి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది. ఢిల్లీకి చెందిన ప్రతీకా రావల్, ప్రస్తుతం ఓపెనర్గా రాణిస్తోన్న ఈ యంగ్ ఎ భారత జట్టులో తన పదిలపరచుకుంది. బలమైన ఫుట్వర్క్, కచ్చితత్వం, భారీ షాట్లతో అలరిస్తోన్న ఈ కొత్తమ్మాయి ఎవరంటూ.. అభిమానులు నెట్టింట తెగ వెతికేస్తున్నారు. మరి, ప్రత్యర్థి బౌలర్లకు దడ పుట్టిస్తున్న ప్రతీక గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందామా..:

**దేశవాళీ పోటీలలో రాణించి..** పెద్దయ్యాక ఫలానా ఉద్యోగం చేయాలి? ఫలానా రంగంలో స్థిరపడాలి.. అని భవిష్యత్తు గురించి ఎన్నో కలలు కంటాం. ఆ కలల్ని నిజం చేసుకునేందుకు అహర్నిశలూ శ్రమిస్తాం. ఢిల్లీకి చెందిన ప్రతీకా రావల్ కూడా ఇలాగే తన భవిష్యత్తు గురించి గొప్పగా ఊహించుకుంది. పదేళ్లకే క్రికెట్ బ్యాట్ పట్టిన ఈ అమ్మాయి.. అంతర్జాతీయ టోర్నీల్లో దేశం తరపున ఆడాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే. తీవ్రమైన మార్గం పోటీని తట్టుకొని సెలెక్టర్ల దృష్టిలో పదాలంటే దేశవాళీ పోటీలలో రాణించడమొక్కటే. అందుకే పలు దేశవాళీ టోర్నీల్లో తన బ్యాటింగ్ విన్యాసాలతో అందర్నీ అబ్బురపరిచింది యంగ్ టాలెంట్. తన సొంత రాష్ట్రానికి ఆడడమే కాకుండా.. పలు మ్యాదుల్లో ఢిల్లీ రాష్ట్ర జట్టు కెప్టెన్‌గానూ వ్యవహరించింది. 'అండర్ 23 టీ20 ప్రపంచకప్'లో తమ జట్టు ఫైనల్‌కు చేర్చడంలో కీలక భూమిక పోషించింది. అంతేకాదు సీనియర్ విమెన్స్ వన్ కేప్‌లో అత్యధిక పరుగులు సాధించిన ప్రతీకకు సెలెక్టర్ల నుంచి పిలుపొచ్చింది. అంతే... తన కల సాకారమైన సంతోషంలో ఎగిరి గంతేసినంత పనిచేసి యువ క్రికెటర్, ఇటీవలే స్వదేశంలో వెసి డీస్‌తో జరిగిన సిరీస్‌కు ఎంపికైన ఆమె భారత మహిళల జట్టు తరపున 15వ ప్లేయర్‌గా అరంగేట్రం చేసింది. వైస్ కెప్టెన్ స్మృతి మందాన చేతుల మీదుగా డెబ్యూ క్యాష్ అందుకొని మురిసిపోయింది ఆల్రౌండర్.

**షఫాలీని మరిపిస్తూ..** ఈ అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించినట్లనిపిస్తోంది. ఈ టోర్నీ విజయంతో నా కెరీర్‌ను ఘనంగా ప్రారంభించాలనుకుంటున్నా. జట్టు నాకిచ్చిన ఈ అంశాలను నిలబెట్టుకుంటా.. అంటూ తొలి వేదికపై భారీ అంచనాల మధ్య మైదానంలోకి అడుగు పెట్టింది. కానీ, అంతర్జాతీయ మ్యాచ్ కదా?.. అదీ ఓపెనింగ్.. తడబడుతుందేమో? అనుకున్నా రంతా! కానీ లేడీ సెహ్వాగ్ పేరొందిన షఫాలీ వర్మ స్థానంలోనే బరిలోకి దిగిన ఆమె.. షఫాలీని మరిపించేలా తొలి మ్యాచ్‌లోనే తన




మాయాజాలాన్ని ప్రదర్శించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో తన అరంగేట్రాన్ని ఘనంగా చాటింది ఢిల్లీ బ్యాట్స్‌మన్.

**మెరుపు బ్యాటింగ్ తో..!** సాధారణంగా మొదటి మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యారు చాలామంది. కానీ ప్రతీక అలా కాదు.. తన అద్భుత పెర్ఫార్మెన్స్ ఎన్నో మ్యాచ్‌లు ఆడిన అనుభవజ్ఞురాలిని తలపించింది. వెస్టిండీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్మృతితో కలిసి గొప్ప ఇన్నింగ్స్ ఆడింది ఓపెనర్. తొలి మ్యాచ్‌లో 40 పరుగులతో తొలి తృటిలో అర్ధ శతకం చేజార్చుకున్నా.. రెండో మ్యాచ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగి అర్థ సెంచరీ చేసింది. ఇక స్పిన్ బౌలర్గానూ సత్తా చాటి ఒక వికెట్ తీసింది. ఇలా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్. వరుసగా రెండు మ్యాచుల్లోనూ కీలక పాత్ర పోషించిన ఈ యువ ప్రతిభను మాజీ క్రికెటర్లు అభినందిస్తున్నారు. 'మహిళల క్రికెట్‌లో కొత్త స్టార్ పుటుకొచ్చిందం'టూ కితాబిస్తున్నారు. సాధారణంగా మొదటి మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యారు చాలామంది. కానీ ప్రతీక అలా కాదు.. తన అద్భుత పెర్ఫార్మెన్స్ ఎన్నో మ్యాచ్‌లు ఆడిన అనుభవజ్ఞురాలిని తలపించింది. వెస్టిండీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్మృతితో కలిసి గొప్ప ఇన్నింగ్స్ ఆడింది ఓపెనర్. తొలి మ్యాచ్‌లో 40 పరుగులతో తొలి తృటిలో అర్ధ శతకం చేజార్చు కున్నా.. రెండో మ్యాచ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగి అర్థ సెంచరీ చేసింది. ఇక స్పిన్ బౌలర్గానూ సత్తా చాటి ఒక వికెట్ తీసింది. ఇలా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్. వరుసగా రెండు మ్యాచుల్లోనూ కీలక పాత్ర పోషించిన ఈ యువ ప్రతిభను మాజీ క్రికెటర్లు అభినందిస్తు న్నారు. 'మహిళల క్రికెట్‌లో కొత్త స్టార్ పుట్టుకొచ్చిం దం'టూ కితాబి స్తున్నారు. ప్రతీక క్రికెటర్ కావడానికి కారణం ఆమె తండ్రి ప్రదీప్ రావల్. ఆయన సర్టిఫైడ్ లెవెల్2 అంపైర్. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే మ్యాచ్‌లకు అంపైరింగ్ చేస్తారు. తన కూతురిని క్రికెటర్‌గా చూడాలని ఆశపడ్డారాయన. అందుకే చిన్న తనంలో ప్రతీకను తనతో పాటు స్టేడియానికి తీసు కెళ్లేవారు. అలా తనకు తెలియకుండానే ఆమెకు క్రికెట్పై ఇష్టం పెరిగింది. అప్పటివరకూ బాస్కెట్ బాల్ క్రీడాకారిణిగా రాణిస్తూ.. జాతీయ క్రీడల్లో బంగారు పతకం గెలుపొందిన ప్రతీకకు తన తండ్రి క్రికెట్ బ్యాట్ కొనిచ్చారు. క్రికెట్ కోచింగ్ అధిక ఖర్చుతో కూడుకున్న దని తెలిసినా వెనకాడలేదా యన. ఇలా తన తండ్రి ప్రోత్సాహంతో స్థానిక క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకున్న ప్రతీక.. తక్కువ సమయంలోనే క్రికెట్ మెలకువలు ఒంటబట్టించుకుంది. తండ్రి కష్టాన్ని వృథా. చేయకూడదనే సంకల్పం ఆమె ఆటపై మరింత శ్రద్ధ పెట్టేలా చేసింది. ఇక శిక్షణలో భాగంగా అబ్బాయిలతో పోటీపడి మరీ బౌండరీలు కొడుతూ 'ది బెస్ట్ స్టూడెంట్' అనిపించుకుంది. ఇలా ఓవైపు క్రికెటర్‌గా రాటుదేలుతూనే.. మరోవైపు చదువు పైనా దృష్టి పెట్టింది ప్రతీక ఇంటర్‌లో 92.5 శాతం మార్కులు తెచ్చుకొన్న ఈ డ్యాషింగ్ ఓపెనర్.. ఢిల్లీ యూనిర్శిటీలో సైకాలజీ కోర్సు పూర్తి చేసింది. □

## తిరుప్పావై

### 28వ పాశురము



కఱవైగళ్ పిన్ షెన్ఱు కానమ్
శేరుండోమ్,
అఱివొంజుమిల్లాత ఆయ్కులత్తు,
ఉన్తన్నై,
ప్పిఱ పెఱున్దనై పుణ్ణియమ్
యాముడై యోమ్,
కుఱైవొన్ఱు మిల్లాద గోవిందా!
ఉన్దన్నోడు
ఉఱవేల్ నమక్కు ఇంగు ఒళిక్క
ఒళియాదు,
అఱియాద పిళ్ళైగళోం
అన్బినాల్, ఉన్దన్నై
శిఱు పేరళైత్తనవుమ్ శీఱి
యరుళాదే,
ఇఱైవా నీ తారాయ్ పఱై యేలో
రెమ్బావాయ్

పశువులను అడవిలోనికి తీసుకెళ్ళి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకులములో పుట్టినవారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము పోగొట్టుకో జాలము. ఓ గోవిందా అని స్వామియని ప్రేమతో నిన్ను చిన్నచిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోపగించుకోకు, లోక మర్యాద తెలియని పిల్లలము. 'పర' యను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణుణ్ణి అడుగుతున్నారు. ఫలం: అరిషడ్ వర్గాలను నాశనం చేయడం"

## చాడీలు వద్దు !



ఎంత ప్రాణ స్నేహితులైనా.. అప్పుడప్పుడూ వారి మధ్యా చిన్న చిన్న అపార్థాలు చోటుచేసుకుంటాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది ఈ గొడవలు గురించి ఇతర స్నేహితులతో పంచు కోవడం, వారి గురించి నెగెటివ్‌గా చెప్పడం, లేనిపోని చాడీలు చెప్పడం.. వంటివి చేస్తుంటారు. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవడమంటే ఇదే అంటున్నారు నిపుణులు. దీనివల్ల మీ గురించి, మీ స్నేహం గురించి అవతలి వారికి నెగెటివ్ అభిప్రాయం ఏర్పడుతుంది. అలాగే మీ ప్రాణ స్నేహితురాలికీ మీపై ఉన్న సదభిప్రాయం దెబ్బతింటుంది. ఫలితంగా గొడవలు మరింత పెద్దవవుతాయి. మీ మధ్య స్నేహబంధమూ సన్నగిల్లుతుంది. ఇన్ని సమస్యలు కొనితెచ్చు కోవడం కంటే ఓపికతో మీరిద్దరే గొడవల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా మీ స్నేహబంధమూ మరింత దృఢమవుతుందని చెబుతున్నారు. □

# శారీనే స్టయిల్ మారింది !



ఇదీ
శారీనే కొంచెం స్టయిల్ మారిందంతే .
సౌకర్యంగా ఉండే ఫ్యాషనబుల్ డ్రెస్సుల కోసం నవతరం ఎప్పుడూ వెతుకుతుంటుంది. అలాగని సంప్రదాయాన్ని వదిలిపెట్టదు. ఈ విషయాలపై స్పష్టత ఉన్న డిజైనర్లు చీరను ఎన్ని హంగులుగా తీర్చిదిద్దుతున్నారో చూడాల్సిందే! డ్రెస్‌ను పోలి ఉండేలా.. శారీ అనిపించేలా ఇండోవెస్ట్రన్ లుక్‌తో ఆకట్టుకునేలా యంగ్‌స్టర్స్ ఆలోచనలకు తగినట్టుగా డిజైన్ చేస్తున్నారు. అన్ని రకాల ఫ్యాబ్రిక్.. కాటన్, సిల్క్, చందేరీ.. ఏ ఫ్యాషన్ శారీ అయినా ఈ డిజైన్‌కు వాడచ్చు. పల్లూను కుర్తా స్టైల్ ధరించి, నడుము భాగంలో బెల్ట్‌సెట్ చేస్తే మరో శారీ స్టైల్ మీ సొంతం అవుతుంది.











## ఆరోగ్య భాగ్యం

# ప్రోస్టేట్ టి.బి -2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

వ్యాధి నిర్ధారణ : ఛాతీ ఎక్స్ రే, మూత్రపరీక్ష, కల్చర్ టెస్ట్, చర్మ పరీక్ష,కిడ్నీటెస్ట్, ఇంట్రావీనస్‌న యూరోగ్రామ్, ట్రాన్స్ రెక్టల్ అల్ట్రాసోనోగ్రామ్, ప్రోస్టేట్ బయాప్సీ, యురెత్రోస్కోపీ వంటి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

**జాగ్రత్తలు :** స్త్రీలలో జననేంద్రియాల టి.బి. సర్విసైటిస్ యూరత్రెటిస్ వున్నప్పుడు వారిని కలిసిన మగవాళ్లల్లో యురెత్రల్ టి.బి. వస్తుంది. వీరి వీర్యంలో టి.బి. బాసిల్లై ఉంటుంది. కిడ్నీ, బ్లాడర్ డామేజ్ అయిన తర్వాత అల్సర్ తయారై ఫిస్టులా స్టిక్చర్ తయారవుతుంది.కాబట్టి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పడుకునే ముందు నద్రపదార్థాల్ని తక్కువగా తీసుకోవాలి. కాఫీ, టీ, ఆల్కహాల్ తీసుకోవడం తగ్గించాలి. క్రొవ్వు తక్కువున్న ఆహారాని తీసుకోవాలి. ఆహారంలో భాగంగా క్యాబేజి, కాలీఫవర్, బ్రకోలీ వంటి కూరగాయల్ని తీసుకోవడం స్ట్రాబెర్రిస్, బ్లాక్ బెర్రీస్, టమోటాలు, ఆరెంజెస్, ఎండు ద్రాక్ష దానిమ్మ, నిమ్మ, నారింజ, గుమ్మడి వంటి ఆంటీ ఆక్సిడెంట్స్ ఉన్న పండ్లని తీసుకోవాలి. ఇవేగాకుండా బ్రౌన్‌రైస్, ఓట్స్, క్వినోవా, బీన్స్, వాల్‌నట్స్ వంటివి తీసుకోవాలి. పాల ఉత్పత్తులు, రెడ్‌మీట్ తక్కువగా తీసుకోవాలి. విటమిన్ డి ఉన్న ఆహార పదార్థాల్ని తీసుకోవాలి. ఆంటీ ట్యూబర్క్యులార్ చికిత్స 18–24 నెలలపాటు తీసుకోవాల్సి ఉంటుంది. అవసరమైతే శస్త్రచికిత్స చేసుకోవాల్సి ఉంటుంది. కాంప్లికేషన్స్ ఏర్పడకుండా సకాలంలో వ్యాధిని గుర్తించి తగిన .జాగ్రత్తలు చికిత్స తీసుకోవాలి.

హోమియో చికిత్స, ఆర్స్


**ఆల్బ్ :** మూత్రంలో రక్తం, చీము పోవడం, మూత్రం కొద్దిగా, మంటతో అప్రయత్నంగా పోతుంది మూత్ర విసర్జనానంతరం పొట్టలో నీరసంగా ఉండే వారికిది మంచి మందు.

**లైకోపోడియం :** మూత్రం కొద్దిగా చుక్కలు చుక్కలుగా బాధతో పోవడం నడుంనొప్పి, నపుంసకత్వం, ప్రోస్టేట్ గ్రంథి వాచి పెద్దదవడం, మూత్రంలో రక్తం పోవడం, మూత్రకోశంలో వాపు రావడం వంటి లక్షణాలున్న వారికిది మంచి మందు.

**తూజా :** గజ్జల్లో లింప్ గ్రంథులు వాయడం, మూత్ర నాళంలో మంట దురద ఉండడం, ప్రోస్టేట్ గ్రంథి నుంచి స్రావం రావడం నపుంస కత్వం దగ్గు, ఉబ్బసం ఉండే వారికిది మంచి మందు సెబాల్ సెర్యులేటా ప్రోస్టేట్ టి.బి.కిది మంచి మందు దీన్ని మదర్ టించర్ రూపంలో వాడుకోవచ్చు. ఇవేగాక స్టాఫిశాగ్రియా కోనియం, క్లెమటిస్, ఛిమఫిలా మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో వాడుకోవచ్చు. □



# చర్మ సంరక్షణ జాగ్రత్తలు !




చర్మ సంరక్షణ విషయం లో మనం ఓ రకంగా అదృష్టవంతులమే అని చెప్పు కోవాలి. ఎందుకంటే ఫుడ్ అలర్జీకి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు ఇక్కడి వారిలో ఉండవు. అయితే కొద్దిమందికి మాత్రమే ఈ సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమయంలో చర్మంలో కూడా చాలా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలో చర్మం రఫ్‌గా తయారవుతున్నా.. డల్‌గా కనిపిస్తున్నా ఓ సారి వైద్య నిపుణులను సంప్రదించి అలర్జీ టెస్ట్ చేయించుకోవడం అవసరం. దీంతో పాటు చర్మం సంరక్షణకు సంబంధించి కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ✪. మన శరీరానికి సరిపడే ఆహారం మాత్రమే తీసుకోవాలి. అదే మన ఆరోగ్య నికి మంచిది. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్ డెయిరీ ప్రొడక్ట్స్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజుకు కనీసం 2 లీటర్ల నీళ్లు తాగడం తప్పనిసరి. ✪ ఏ కాలమైనా సరే – బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి. ✪ అదే విధంగా అవసరాన్ని బట్టి డెర్మటాలజిస్ట్ సలహా మేరకు సి–విటమిన్ అధికంగా లభించే సీరంను రోజూ చర్మానికి రాసుకోవాలి. ఇది చర్మ సంరక్షణకు ఎంతగానో ఉపకరిస్తుంది. ✪. చర్మంలో తేమ స్థాయిలు తగ్గకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ప్రత్యేకించి మెడ భాగంలో, కళ్ల కింద మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవాలి. ✪ రోజుకు రెండుసార్లు శుభ్రమైన నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలి. ముఖం కడుక్కునేటప్పుడు చేతులతో మరీ గట్టిగా రుద్దకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే చర్మం పొడిబారిపోయే ప్రమాదముంది. ✪. మచ్చలు, మొటిమలు ఏర్పడితే వాటిని గిల్లకూడదు. అలా చేస్తే ఆ ప్రాంతం మరింత అందవిహీనంగా తయారవుతుంది. □



- టి.యే. దమయంతి
సనత్‌నగర్

## రంగ వల్లిక






- సుధారాణి
మలక్‌పేట

17 చుక్కలు 3 వరుసలు ఇటు అటు వదిలి 3 వరకు

24 చుక్కలు
8 వచ్చేవరకు
సరిచుక్కలు







ఎం.సాయిజయంతిరెడ్డి
శ్రీపురం నెల్లూరుజిల్లా

15 చుక్కలు 3 వరుసలు, 3 వచ్చేవరకు సరిచుక్కలు

# ఎన్నో అవార్డులు, మరెన్నో రివార్డులు

## సాయి కుమార్ 50 యేళ్ల ప్రస్థానం

సాయి కుమార్ అంటే అందరికీ నాలుగు సింహాల డైలాగ్ గుర్తుకు వస్తుంది. పోలీస్ స్టోరీ సినిమాతో ఇండియన్ సినిమా హిస్టరీలో సాయి కుమార్ చెరగని ముద్ర వేసుకున్నారు. 1961 జులై 27న సాయి కుమార్ జన్మించారు. తండ్రి పి.జె.శర్మ, తల్లి కృష్ణ జ్యోతి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు సాయి కుమార్. తల్లి కృష్ణ జ్యోతి ఒకప్పుడు కన్నడ చిత్ర రంగంలో నటిగా సుప్రసిద్ధురాలు. అలా సాయి కుమార్‌కు కన్నడ మాతృ భాష అయింది. కానీ సాయి కుమార్ మాత్రం సౌత్ ఇండస్ట్రీపై తన మార్క్ వేశారు.



సినిమాల్లోకి రాక ముందు అంటే.. సరిగ్గా 1972 అక్టోబర్ 20న తొలిసారి ముఖానికి రంగేసుకున్నారు. మయసభ నాటకంలో దుర్యోధనుడి పాత్రలో నటించారు. ఆ తర్వాత నటుడిగా వెనుదిరిగి చూసుకోలేదు. బాలనటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి'తో తెరంగేట్రం చేశారు. ఆ సినిమా రిలీజ్ అయి నేటికి యాభై ఏళ్లు పూర్తయ్యాయి. ఆ తరువాత బాపు దర్శకత్వం వహించిన స్నేహం సినిమాలో మంచి నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి కుమార్ కెరీర్‌లో ఎన్నో మరుపు రాని హిట్ చిత్రాలున్నాయి. కన్నడ, తెలుగులో ఎన్నో ఎవర్‌గ్రీన్ చిత్రాల్లో ఆయన నటించారు. కన్నడలో పోలీస్ స్టోరీ తరువాత అగ్ని ఐపీఎస్, కుంకుమ భాగ్య, పోలీస్ స్టోరీ 2, లాకప్ డెత్, సర్కిల్ ఇన్స్పెక్టర్, సెంట్రల్ జైల్, మనే మనే రామాయణ తదితర చిత్రాలు బాక్సాఫీస్‌ని కొల్లగొట్టాయి. ఇక తెలుగులో అమ్మ రాజీనామా, కర్తవ్యం, అంతఃపురం, ఈశ్వర్ అల్లా, జగద్గురు ఆది శంకర, ఎవడు, పటాస్, పండుగ చేస్కో, భలే మంచి రోజు, సరైనోడు, సుప్రీం, చుట్టాలబ్బాయి, జనతా గారేజ్, మనలో ఒకడు, ఓం నమో వెంకటేశాయ, జైలవకుశ, రాజాది గ్రేట్, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా, మహర్షి, ఎస్ ఆర్ కళ్యాణమండపం, దసరా, సార్, ఇలా ఎన్నెన్నో చిత్రాల్లో నటించి మంచి పేరుని సంపాదించుకున్నారు. 2006లో సామాన్యుడు చిత్రంలోని పాత్రకు ఉత్తమ విలన్‌గా నంది అవార్డు అందుకున్నారు. 2010లో ప్రస్థానం చిత్రంలో ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు సాధించారు. సామాన్యుడు, ప్రస్థానం, రంగ్ తరంగ్ చిత్రాలలో నటనకుగాను ఫిలిం ఫేర్ అవార్డులు కైవసం చేసుకున్నారు. ప్రస్థానం సినిమాకు టీఎస్సార్‌టీవీ 9అవార్డును అందుకున్నారు. ఇక వెండితెరపైనే కాకుండా మాంచి కిక్కిచ్చే గేమ్ షో అంటూ బుల్లితెరపై 'వావ్' అనిపించుకున్నారు సాయి కుమార్. ప్రస్తుతం సాయికుమార్ ఓ సినిమాలో నటిస్తే అది బ్లాక్ బస్టర్ ఖాయం అన్నట్టుగా మారిపోయింది. గత ఏడాది సాయి కుమార్ నటించిన కమిటీ కుర్రోళ్లు, సరిపోదా శనివారం, లక్కీ భాస్కర్ వంటి చిత్రాలు బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి. ఇప్పుడు సాయి కుమార్ ఇండస్ట్రీలో అందరికీ లక్కీ హ్యాండ్ అని అనిపించు కుంటున్నారు. ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉన్న ఆర్టిస్టుల్లో సాయి కుమార్ ముందుంటారు. నటుడిగా యాభై ఏళ్లు పూర్తి అయినా కూడా లెక్కకు మించిన ప్రాజెక్టుల్లో భాగం అవుతూ బిజీగా ఉండటం ఒక్క సాయి కుమార్‌కే చెందింది.

# 'డాకు మహారాజ్' అద్భుతంగా ఉంటుంది

వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ఈ సంక్రాంతికి డాకు మహారాజ్ చిత్రంతో అలరించనున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న డాకు మహారాజ్ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలలో మరింత జోరును పెంచింది చిత్ర బృందం. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక ప్రగ్యా జైస్వాల్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**మీ సినీ ప్రయాణం ఎలా సాగుతోంది?** 2015లో తెలుగులో నాసినీ ప్రయాణం మొదలైంది. ఈ ప్రయాణంలో ఎందరో ప్రముఖ నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో కలిసి పని చేసి, సినిమా గురించి ఎన్నో విషయా లు నేర్చుకున్నాను. పలు మంచి సినిమాల్లో భాగమయ్యాను. మరిన్ని మంచి సినిమాలతో అలరించడానికి ప్రయత్నిస్తున్నాను.

**అఖండ, డాకు మహారాజ్, అఖండ2.. బాలకృష్ణతో వరుస సినిమాలు చేయడం ఎలా ఉంది?** బాలకృష్ణతో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నాను. కోవిడ్ సమయంలో ఎవరూ పెద్దగా సినిమా చేయలేదు. అలాంటి సమయంలో బోయపాటి శ్రీను అఖండ కథ చెప్పి, అంత గొప్ప సినిమాలో నన్ను భాగం చేశారు. ఆ సినిమా ఘన విజయం సాధించి, నా సినీ కెరీర్‌ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు డాకు మహారాజ్ లాంటి మరో మంచి సినిమాలో బాలకృష్ణ గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. డాకు మహారాజ్ కూడా ఘన విజయం సాధిస్తుందని, ఈ చిత్రంలోని నా పాత్రను ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను.





**డాకు మహారాజ్‌లో మీ పాత్ర ఎలా ఉంటుంది?** ఇందులో నేను కావేరి పాత్ర పోషించాను. నటనకు ఆస్కారమున్న మంచి పాత్ర ఇది. డీ గ్లామ రస్ రోల్ చేశాను. నేను ఇప్పటివరకు పోషించిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది. కావేరి పాత్ర ను బాబీ డిజైన్ చేసిన తీరు బాగుంది. ఈ పాత్ర నాకు నటిగా ఛాలెంజింగ్‌గా అనిపించింది. కావేరి పాత్రతో పాటు ఈ సినిమాలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది.

**దర్శకుడు బాబీ గురించి?** బాబీ నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం ఇంత కాలానికి వచ్చింది. బాబీ అద్భుతమైన దర్శకుడు. మంచి మనిషి. సెట్స్‌లో చాలా కూల్‌గా ఉంటారు. నటీనటులను ఒత్తిడికి గురి చేయకుండా, వారి పనిని తేలిక చేసి, మంచి నటనను రాబట్టుకుంటారు. బాబీ కథ చెప్పినప్పుడే ఇది మంచి చిత్రం అవుతుందని నమ్మాను. నేను ఊహించిన దానికంటే గొప్పగా ఈ చిత్రాన్ని రూపొందించారు. బాలకృష్ణని సినిమాలో చాలా కొత్తగా చూపించారు. విజువల్స్ కూడా అద్భుతంగా ఉంటాయి.

**బాలకృష్ణ గురించి?** బాలకృష్ణకి సినీ పరిశ్రమలో ఎంతో అనుభవం ఉన్నప్పటికీ, ఇంకా కొత్తగా నేర్చుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. తనలో తాను స్ఫూర్తి నింపుకోవడమే కాకుండా, ఇతరులలోనూ ఆ స్ఫూర్తి నింపుతూ ఉంటారు. సెట్స్‌లో బాలకృష్ణ అందరితో ఎంతో సరదాగా ఉంటారు. సినిమాకి సంబంధించిన ఎన్నో విషయాలు ఆయన నుంచి నేర్చుకోవచ్చు. ఒక్కసారి కెమెరా ముందుకు వచ్చారంటే, నటుడిగా దర్శకుడికి ఏం కావాలంటే అది నూటికి నూరు శాతం ఇస్తారు.

**సితార ఎంటర్టైన్మెంట్స్ గురించి?** తెలుగులో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో నటించే అవకాశం రావడం ఆనందంగా ఉంది. సితారలో ప్రతిఒక్కరూ సినిమాపట్ల ఎంతోపాషన్‌తో ఉంటారు. దర్శకులను, టీంని ఎంతో నమ్ముతారు. అందరినిస్వేచ్ఛగా పని చేసుకోనిస్తారు. వంశీ తక్కువ మాట్లాడతారు.. కానీ ఎప్పుడూ మంచి సినిమాలను అందించడానికి తపిస్తూ ఉంటారు.

**తమన్ సంగీతం గురించి?** మన సినీ పరిశ్రమలో ఉన్న గొప్ప సంగీత దర్శ కులలో తమన్ ఒకరు. ముఖ్యంగా బాలకృష్ణ సినిమాల్లో ఆయన సంగీతం గొప్పగాఉంటుంది.

# మహిళా దర్శకురాలుగా బి.జయకు గుడ్ నేమ్!

సినిమా రంగంలోని సాంకేతిక విభాగాలలో మహిళలు రాణించడం అనేది తక్కువగా చూస్తుంటాం. అందులోనూ దర్శకత్వ శాఖలో తమ ప్రతిభను చాటుకున్న వారిని వేళ్ల మీద లెక్కించవచ్చు. అలాంటి వారిలో మొదటగా భానుమతి, విజయనిర్మల వంటి వారి పేర్లు వినిపిస్తాయి. వీరి తర్వాత దర్శకురాలిగా ప్రేక్షకుల్ని మెప్పించి, విజయవంతమైన సినిమాలు రూపొందించిన వారిలో బి.జయ పేరును ప్రముఖంగా చెప్పుకోవాలి. జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ని ప్రారంభించి, కొన్ని సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేసిన తర్వాత సూపర్ హిట్ ఫిల్మ్ వీక్లీని స్థాపించి పత్రికారంగంలో కూడా విశేష పేరు ప్రఖ్యాతులు సాధించారు. ఆ తర్వాత దర్శకురాలిగా తన ప్రయాణం మొదలుపెట్టి అద్భుతమైన విజయాలు అందుకున్నారు. జర్నలిస్ట్ నుంచి దర్శకురాలిగా ఎదిగిన బి.జయ జయంతి జనవరి 11. ఈ సందర్భంగా ఆమె జీవిత విశేషాల గురించి, తన కెరీర్‌లో సాధించిన విజయాల గురించి తెలుసుకుందాం. 1964 జనవరి 11న తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో జన్మించారు బి.జయ. చెన్నయ్ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ.(ఇంగ్లీష్ లిటరేచర్), జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేశారు. అంతేకాదు, అన్నామ్మలై విశ్వవిదాలయంలో ఎం.ఎ.(సైకాలజీ) అభ్యసించారు.



చదువు పూర్తి కాగానే ఆంధ్రజ్యోతి దినపత్రికలో సినిమా జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ని ప్రారంభించారు. ఆ తర్వాత ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో కూడా పనిచేశారు. ఆరోజుల్లోనే సినిమా జర్నలిస్ట్‌లలో డైనమిక్ లేడీగా పేరు తెచ్చుకున్నారు. ఏ విషయాన్నయినా నిర్మొహమాటంగా చెప్పడం ఆమెకు మొదటి నుంచీ అలవాటు. పత్రికలలో ఆమె రాసే ఆర్టికల్స్ కూడా అలాగే ఉండేవి. దాంతో అందరి దృష్టినీ ఆకర్షించారు జయ. పత్రికా రంగంలో కొన్నేళ్లపాటు కొనసాగిన తర్వాత సినిమారంగంపై ఉన్న మక్కువతో దర్శకత్వ శాఖలో చేరి కొన్ని సినిమాలకు సహాయ దర్శకురాలిగా పనిచేశారు. అదే సమయంలో ఫిల్మ్ జర్నలిస్ట్‌గా, పి.ఆర్.ఓ.గా సినిమారంగంలో మంచి పేరు తెచ్చుకుంటున్న బి.ఎ.రాజును వివాహం చేసుకున్నారు. ఈ ఇద్దరూ పూర్తిఅంకితభావంతో తమ బాధ్యతలను నిర్వర్తించేవారు. అప్పటివరకు తమకు ఉన్న అనుభవంతో 1994లో సూపర్‌హిట్ ఫిల్మ్ వీక్లీని సొంతంగా ప్రారంభించారు. తొలి సంచికతోనే సంచల నం సృష్టించి ఆరోజుల్లో ప్రముఖంగా వున్న సినీ వారపత్రికలకు పోటీగా సూపర్‌హిట్ ఫిల్మ్ వీక్లీని నిలబెట్టారు బి.ఎ.రాజు, బి.జయ దంపతులు. ఆరోజు మొదలుకొని చివరి రోజుల వరకు ఒక్క వారం కూడా పత్రిక ఆలస్యం అవకుండా మార్కెట్‌లోకి తీసుకొచ్చిన ఘనత ఆ దంపతులకు దక్కుతుంది. సినిమా రంగంతో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న అనుబంధం, దర్శకత్వంపై తనకు ఉన్న ప్యాషన్ కారణంగా దర్శకత్వం వైపు జయ దృష్టిసారించారు. దానికి భర్త బి.ఎ.రాజు కూడా పూర్తి సహకారం అందించడంతో సూపర్‌హిట్ ఫ్రెండ్స్ పేరుతో చిత్ర నిర్మాణ సంస్థను ప్రారంభించి మొదటి ప్రయత్నంగా 'ప్రేమలో పావని కళ్యాణ్' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి బి.జయ దర్శకత్వ పర్యవేక్షణ చేశారు. ఆ తర్వాత 'చంటిగాడు' చిత్రంతో దర్శకురాలిగా ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. మొదటి సినిమాతోనే ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు జయ. ఈసినిమా 25 కేంద్రాల్లో శత దినోత్సవం జరుపుకుంది. ఆ తర్వాత ప్రేమికులు, గుండమ్మ మనవడు, సవాల్, లవ్లీ, వైశాఖం వంటి సినిమాలను రూపొందించి భానుమతి, విజయ నిర్మల తర్వాత అంతటి సక్సెస్‌ఫుల్ డెరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు బి.జయ. బి.ఎ.రాజు, బి.జయ దంపతులకు సినిమా రంగంతో విశేష అనుబంధం ఉండేది. హీరోలు, దర్శకులు, నిర్మాతలు, టెక్నీషియన్స్ అందరికీ వీరంటే ప్రత్యేక అభిమానం. ఇక తోటి జర్నలిస్టులతో ఈ దంపతులకు ఉన్న అనుబంధం ఎంతో గొప్పది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ ఎంతో గౌరవించేవారు.

# 'బ్రహ్మా ఆనందం' నుంచి లవ్ లిరికల్ సాంగ్

మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో 100% సక్సెస్ రేటుని సాధించి అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న బ్యానర్ స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మా ఆనందం'. హాస్య బ్రహ్మ పద్మశ్రీ అవార్డ్ గ్రహీత బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్ నటించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పకులుగా డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూనిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది. 'బ్రహ్మా ఆనందం' మేకర్స్ ప్రమోషన్స్‌లో జోరు పెంచారు. అందులో భాగంగా ఈ సినిమా నుంచి 'ఆనందమాయే..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. శాండిల్య పీసపాటి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ పాటను శ్రీసాయి కిరణ్ రాయగా, మనీషా ఈరబత్తిని, యశ్వంత్ నాగ్ ఆలపించారు. పాటను గమనిస్తే.. ఇది క్యూట్ లవ్ సాంగ్. ఇందులో హీరోపై తన ప్రేమను హీరోయిన్ అందంగా వివరిస్తుంటే, హీరో మాత్రం తనకు డబ్బు మీదున్న ప్రేమ, అవసరాన్నిపాటగా పాడుకుంటున్నారు. ఇద్దరు భిన్నమైన మనస్తత్వాలున్న వ్యక్తులుగా హీరో, హీరోయిన్ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు డైరెక్టర్ నిఖిల్. చక్కటి పదాలు, వినసొంపైన ట్యూన్‌తో



పాట హృద్యంగా హత్తుకునేలా ఉంది. వెన్నెల కిషోర్ ఫుల్ లెంగ్త్ రోల్ పోషిస్తుండగా, సంపత్, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి శాండిల్య పిసాపాటి మ్యూజిక్ అందిస్తున్నారు. మితేష్ పర్వతనేని డీవోపీగా, ప్రణీత్ కుమార్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. నటీనటులు: రాజా గౌతమ్, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, ప్రియా వడ్లమాని. ఐశ్వర్య హోలక్కల్, సంపత్, రాజీవ్ కనకాల తదితరులు. సాంకేతిక వర్గం:బ్యానర్: స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాత: రాహుల్ యాదవ్ నక్కా, రచన, దర్శకత్వం: ఆర్.వి.ఎస్.నిఖిల్, సమర్పణ: శ్రీమతి. సావిత్రి, శ్రీ ఉమేష్ యాదవ్ దీవోపీ: మితేష్ పర్వతనేని, సంగీతం: శాండిల్య పీసపాటి, ఎడిటర్: ప్రణీత్ కుమార్.

# 'బాపు' నుంచి మెలోడీ సాంగ్ రిలీజ్

వెర్సటైల్ యాక్టర్‌బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్‌కామెడీ డ్రామా బాపు. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇటివలే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ బాపు మ్యూజికల్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. యంగ్ హీరో ఆనంద్ దేవర కొండ అల్లో నేరేడల్లో పిల్లా సాంగ్‌ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హీరో ఆనంద్ దేవర కొండ మాట్లాడుతూ, అల్లో నేరేడల్లో పిల్లా సాంగ్ కంపోజిషన్ బ్యూటీఫుల్ అండ్ క్యాచిగా వుంది. రామన్న వాయిస్ ఈ సాంగ్‌కి పర్ఫెక్ట్. లిరిక్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. మణి లుక్ చాలా బావుంది. ఈ సినిమా మరో బలగం కావాలని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధృవన్ ఈ పాటని సోల్ ఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సెన్సేషనల్ సింగర్ రామ్ మిర్యాల తన ఎనర్జిటిక్ వోకల్స్ తో కట్టిపడేశారు. రఘురాం రాసిన లిరిక్స్ క్యాచిగా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. ఈ సాంగ్ ఇన్సంట్ హిట్‌గా నిలిచింది. బాపు నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఓ వ్యవసాయ కుటుంబం ఎమోషనల్ జర్నీగా వుంటుంది. ఓ కుటుంబ సభ్యుడు ఇతరుల మనుగడ కోసం తమ జీవితాన్ని త్యాగం చేయవలసి వచ్చినప్పుడు ఫ్యామిలీ డైనమిక్స్ ఎలా మారుతుందో డార్క్ కామెడీ, హ్యూమర్, ఎమోషనల్‌గా హత్తుకునే నెరేటివ్‌తో సినిమా ఉండబోతోంది.



# వేధిస్తున్న వ్యక్తిపై సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్

సోషల్ మీడియా ద్వారా తనను వేధిస్తున్న వ్యక్తిపై సైబర్‌క్రైమ్‌లో కంప్లైంట్ చేసింది హీరోయిన్ నిధి అగర్వాల్. సదరు వ్యక్తి తనను చంపేస్తానంటూ సోషల్‌మీడియాలో కామెంట్స్ పంపిస్తున్నాడని కంప్లైంట్‌లో నిధిపేర్కొంది. ఈ వ్యక్తి తనతో పాటు తనకు ఇష్టమైన వారిని టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు నిధి అగర్వాల్ సైబర్ క్రైమ్ పోలీసులకు తెలిపింది. ఈ వ్యక్తి బెదిరింపుల వల్ల తాను మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నానని, సదరు నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిధి అగర్వాల్ తన ఫిర్యాదులో కోరింది. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పోలీసులు నిధి అగర్వాల్ కంప్లైంట్ తీసుకుని, విచారణ చేపట్టారు కెరీర్ పరంగా నిధి అగర్వాల్‌కు ఈ ఏడాది ఎంతో ప్రత్యేకమైనదిగా చెప్పుకోవచ్చు. ఆమె రెబెల్ స్టార్ ప్రభాస్ సరసన రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో కలిసి హరి హర వీరమల్లు సినిమాల్లో నటిస్తోంది. ఈ రెండు చిత్రాలు త్వరలో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.





# సూపర్ హిట్ సాంగ్స్‌తో సంతృప్తికరంగా నా కెరీర్

గీత రచయితగా తన ప్రస్థానం చాలా సంతృప్తికరంగా సాగుతోందని అన్నారు ప్రముఖ లిరిసిస్ట్ కేకే(కృష్ణకాంత్). గతేడాది రాసిన పాటలన్నీ చాట్ బస్టర్స్ కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ డబ్బింగ్ మూవీస్‌కు మ్యూజిక్ లవర్స్ ను మెప్పించే పాటలు రాసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. రీసెంట్ ఇంటర్వ్యూలో లిరిసిస్ట్‌గా తన అనుభవాలను పాత్రికేయులతో పంచుకున్నారు కేకే. గీత రచయితగా చాలా సంతృప్తిగా ఉన్నాను. గతేడాది నాకు అద్భుతంగా గడిచింది. మంచి పాటలు రాసే అవకాశం వచ్చింది. నేను ఉద్యోగం వదులుకుని పాటల రచయితగా పేరు తెచ్చుకోవాలని వచ్చిన లక్ష్యం నెరవేరిందినే సంతృప్తి కలుగుతోంది. నేను లాస్ట్ ఇయర్ రాసిన పాటలు, డబ్బింగ్ సినిమా పాటలతో సహా ఛాట్ బస్టర్స్ అయ్యాయి. మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుని వైరల్‌గా మారాయి. ఇటీవల పాన్ ఇండియా మూవీస్‌కు ఎక్కువగా పాటలు రాస్తున్నాను. పాన్ ఇండియా మూవీస్‌కు పాటలు రాయడం నాపై ఒత్తిడి పెంచడం లేదు. సలార్, రాధే శ్యామ్ లాంటి పాన్ ఇండియా మూవీస్‌కు పాటలు రాసినప్పుడు తెలుగులో రాసిన పాటను, ఇంగ్లీష్ లోకి ట్రాన్స్ లేట్ చేసి దాన్ని ఇతర భాషల లిరిక్ రైటర్స్‌కు పంపాలి. వాళ్లు అది చూసి వాళ్ల వెర్షన్‌లో రాస్తారు. పాన్‌ఇండియా మూవీస్‌వల్ల ఇదొక్కటే అదనపు వర్క్ అవుతోంది. ఒక సినిమాకు పాటలు రాయడానికి కథ మొత్తం తెలిస్తే రైటర్ కు అడ్వాంటేజ్ ఉంటుంది. నేను సింగిల్ కార్డ్ రాసిన సినిమాలు పడి పడి లేచె మనసు, సీతారామం(ఐదు పాటలు), సలార్, రాధే శ్యామ్ పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. సింగిల్ కార్డ్ రాసిన చిత్రాలన్నీ నాకు లిరిక్ రైటర్‌గా మంచి సంతృప్తిని అందించాయి. కేవలం పాట సందర్భం మాత్రమే కాకుండా కథ మొత్తం తెలియడం వల్ల ముందు పాటలో రాసిన పదాలను అవాయిడ్ చేసే అవకాశం లభిస్తుంది. గతేడాది నేను రాసిన పాటల్లో హాయ్ నాన్న మూవీలోని అడిగా పాట బాగా సంతృప్తిని ఇచ్చింది. సినిమాతో పాటు వివిధ మ్యూజిక్ కన్సర్ట్స్ ద్వారా ఈ పాట శ్రోతలకు బాగా చేరువయ్యింది. ఓం బీమ్ భుష్‌లోని అణువణువు పాట బాగా వైరల్ అయ్యింది. అలాగే డబ్బింగ్ మూవీ ఏఆర్ఎంలోని అంబరాల వీధిలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. జనక అయితే గనక సినిమాలో నా ఫేవరేట్టు నా పెళ్లామే పాట కూడా బాగా హిట్టయ్యింది. ఇలా నేను రాసిన పాటల్లో 90శాతం సక్సెస్ అవుతుండటం సంతోషంగా ఉంది.







11-01pg10exHMNWJQEBPRCKLTV.qxdo/p:11-01pg10exHMNWJQEBPRCKLTV.qxd 1/1/02 8:18 AM Page 1



# బలహీనంగా టీమిండియా



## వేధిస్తున్న బౌలర్ల కొరత

### ఎడమ చేతి పేసర్ లేకపోవడం, స్పిన్ విభాగంలోనూ లోటు

**న్యూఢిల్లీ:** భారత జట్టు ఇటీవల కాలంలో ఎప్పుడూ లేనంతగా బలహీనంగా కనబడుతోంది. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో పాటు, పదేండ్ల తర్వాత బోర్డర్ గవా స్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియాకు అప్పగించిన సిరీస్‌లలో ఓటములకు బ్యాటింగ్ వైఫల్యమే అని చెబుతున్నప్పటికీ, బుమ్రాను మినహాయిస్తే ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించిన, కనీసం భయపెట్టిన బౌలర్ లేకపోవడంవిశేషం. ఆసీస్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇది కొట్టొచ్చినట్టు కనిపించింది. బ్యాటింగ్‌లో ఎంతోమంది మెరికల్లాంటి ఆటగాళ్లు వస్తున్నా, బౌలింగ్‌లో మాత్రం ఆలోటు స్పష్టంగా కనిపిస్తోంది. గత దశాబ్ద కాలంలో బుమ్రా, షమీ వంటి బౌలర్ల పుణ్యమా అని ఆ వేదన కాస్త తగ్గినా వీరిలో ఎవరు లేకపోయినా ఫలితాలు జట్టుకు అనుకూలంగా రావడం లేదు. ఆసీస్‌తో బుమ్రా ఒక్కడే ఐదు మ్యాచ్‌లలో 32 వికెట్లు తీస్తే, సిరాజ్, ప్రసిధ్, ఆకాశ్, హర్షిత్ కలిసి తీసింది 35 వికెట్లు. జట్టుకు అవసరమున్న ప్రతిసారీ బుమ్రా వికెట్లు పడగొట్టి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. అయితే అతడికి సహకారం అందించే బౌలర్లే కరువయ్యారు. గత రెండు సిరీస్‌లలో బుమ్రాకు అండగా షమీ కంగారూలను బెంబేలెత్తించాడు. ఇప్పటి వరకూ 36 మ్యాచ్‌లాడిన సిరాజ్, ఇప్పటికీ గేమ్ ఛేంజర్ కాలేకపోతున్నాడు. బుమ్రా లేకుంటే అతడి మీద ఆధారపడొచ్చన్న నమ్మకాన్ని జట్టుకు ఇవ్వలేకపోతున్నాడు. సిడ్నీ టెస్టులో ఆడిన ప్రసిధ్, తరుచూ గాయాలబారిన పడుతూ జట్టులోకి వస్తూ పోతున్నా ఇప్పటికీ అతడు నిలకడగా రాణించలేక పోతున్నాడు. ఆకాశ్, ముకేశ్, హర్షిత్ వంటి బౌలర్లకు అంతర్జాతీయ అనుభవం తక్కువ.

అలాగే చాలాకాలంగా భారత్‌ను వేధిస్తున్న మరో సమస్య ఎడమ చేతి వాటం పేసర్ లేకపోవడం. అర్ష్‌దీప్ సింగ్ రూపంలో టీ20లలో ఆ కొరత కాస్త తీరినప్పటికీ అతడు ఇంకా వన్డే, టెస్టులలో నిరూపించుకోలేదు. టెస్టులలో అరంగేట్రమే చేయలేదు. యశ్ దయాల్ రూపంలో ఓ ఆప్షన్ ఉన్నప్పటికీ దేశవాళీలో అతడి ప్రదర్శన అద్భుతం అనిపించేంత గానైతే లేదు. ఐపిఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున అదరగొట్టి బంతిని విసరడంలో కొత్త రికార్డులు నెలకొల్పిన మయాంక్ యాదవ్ ఆశలు కల్పిస్తున్నాడు. కానీ అతడు ఏ మేరకు ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటాడనేది వేచి చూడాలి. అవేశ్ ఖాన్, ముఖేష్ చౌదరి, మోహ్సిన్ ఖాన్, ఉమ్రాన్ మాలిక్ వంటి యువ బౌలర్లను సానబెట్టి వారికి తరుచుగా అవకాశాలు ఇవ్వాలి.

ఎవరో ఒకరి మీద ఆధారపడకుండా బెంచ్‌ను పటిష్టంగా తయారుచేసుకుంటే విదేశీ పిచ్‌లపై ప్రధాన బౌలర్లు లేనప్పటికీ సిరీస్‌లు గెలవడం పెద్ద కష్టమేం కాదు. పేస్‌తో పాటు భారత్ బౌలింగ్‌కు ప్రధాన ఆయుధమైన స్పిన్ విభాగంలోనూ లోటు కనిపిస్తోంది. అశ్విన్ రిటైర్మెంట్‌తో ఆ స్థాయిలో ప్రత్యర్థులను తిప్పలుపెట్టే స్పిన్నర్ భారత్‌కు కరువయ్యాడు. రవీంద్ర జడేజా సైతం కెరీర్ చరమాంకంలోనే ఉన్నాడు. వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ రూపంలో స్పిన్ ఆల్‌రౌండర్లు కనిపిస్తుండటం సానుకూలాంశం అయినప్పటికీ దేశవాళీల్లో రాణిస్తున్న తనుష్ కొటియాన్ వంటి స్పిన్నర్లను తీర్చిదిద్దడం ఆవశ్యకం.



## మహిళల తొలి వన్డేలో..
# టీమిండియా గెలుపు
### 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల తొలి వన్డేలో ఐర్లాండ్‌పై భారత్ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక వన్డే సిరీస్ కోసం ఐర్లాండ్ మహిళా జట్టు తొలిసారి భారత్‌లో పర్యటిస్తోంది. సిరీస్‌లో భాగంగా రాజ్‌కోట్ వేదికగా శుక్రవారం తొలి వన్డే జరిగింది. ఈ మ్యాచ్లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. ఓపెనర్ (కెప్టెన్) గాబీ లెవిస్ 129 బంతుల్లో 92 పరుగులు, 15 ఫోర్లు రొటికట ఎనిమిది పరుగుల తేడాతో సెంచరీ మిస్ చేసుకోగా, మిడిలార్డర్ బ్యాటర్ లియా పాల్ 73 బంతుల్లో 59 పరుగులు, 7 ఫోర్లు చేసి అర్ద సెంచరీతో రాణించింది. ఆఖర్లో అర్లీన్ కెల్లీ 25 బంతుల్లో 28 పరుగులు, 4 ఫోర్లుతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో ఐర్లాండ్ గౌరవప్రదప్రమైన స్కోర్ చేయగలిగింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో వీరు మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. వికెట్ కీపర్ కౌల్టర్ రెయిలీ 15 పరుగులతో అజేయంగా నిలువగా, సారా ఫోర్బ్స్ 9 పరుగులు, ఉనారేమండ్ హోయ్ 5 పరుగులు, ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 9 పరుగులు, లారా డెలానీ 0తో విఫలమయ్యారు. భారత బౌలరల్లో ప్రియా మిశ్రా రెండు వికెట్లు పడగొట్టగా, దీప్తి శర్మ, సయానీ సత్‌ఘరే, టిటాస్ సాధు తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక 239 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్, 34.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఆడుతూ పాడుతూ విజయం సాధించింది. ఓపెనర్ స్మృతి మంధన 29 బంతుల్లో 41 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియా గెలుపుకు పునాదివేసింది. మరో ఓపెనర్ ప్రతీక రావల్ 96 బంతుల్లో 89 పరుగులు, 10 ఫోర్లు, ఒక సిక్స్ చేసి టీమిండియాను లక్ష్యానికి దగ్గర చేసింది. ఆఖర్లో తేజల్ హసబ్నిస్ 46 బంతుల్లో 9 ఫోర్ల సహాయంతో 53 పరుగులు చేసి అజేయంగా మెరుపు అర్థ శతకం సాధించి టీమిండియాను విజయతీరాలకు చేర్చింది. భారత్ ఇన్నింగ్స్‌లో హార్లీన్ డియోల్ 32 బంతుల్లో 20 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్ 6 బంతుల్లో 9 పరుగులు, రీచా ఘోష్ 2 బంతుల్లో 8 పరుగులో నాటౌట్‌గా భారత్ విజయంలో తమ వంతు పాత్ర పోషించారు. ఐర్లాండ్ బౌలర్లలో అమీ మగూర్ 3 వికెట్లు పడగొట్టగా, ప్రియ సర్జంట్ ఓ వికెట్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ ప్లేయర్ ఓర్లా ఫ్రెండర్‌గాస్ట్ మూడు క్యాచ్‌లు పట్టింది. ఈ గెలుపుతో భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

## ఖోఖో వరల్డ్ కప్‌కు భారత్ జట్లు ఖరారు

**న్యూఢిల్లీ:** తొలిసారిగా నిర్వహిస్తున్న ప్రపంచ కప్ ఖోఖో టోర్నమెంట్‌కు భారత్ జట్లను ఎంపిక చేశారు. ప్రపంచ కప్‌లో పాల్గొనే మహిళా, పురుష జట్లకు సంబంధించి క్రీడాకారులను ఖరారు చేస్తూ భారత్ ఖోఖో సమాఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వీటికి సంబంధించి ఖోఖో సమాఖ్య మహిళ, పురుష జట్ల వివరాలను ప్రకటించింది. ఖోఖో భారత్ మహిళా జట్టుకు ప్రియాంక ఇంగ్లే కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, పురుషుల జట్టుకు ప్రతీక వాయకర్ నాయకత్వం వహించనున్నాడు. ప్రియాంక బృందానికి సుమిత్ భాటియా, ప్రతీక్ జట్టుకు అశ్వని కుమార్ ప్రధాన కోచ్‌లుగా మార్గదర్శనం చేస్తారు. కాగా ప్రపంచ కప్‌లో పాల్గొనే భారత పురుషుల జట్టులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోతిరెడ్డిశివారెడ్డికి అవకాశం లభించింది. ప్రకాశం జిల్లా ఈదర గ్రామానికిచెందిన 26 ఏళ్ల శివారెడ్డి అల్టిమేట్ ఖోఖో లీగ్‌లో ముంబై ఖిలాడీస్, గుజరాత్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇక ఖోఖో ప్రపంచ కప్ మ్యాచ్‌లను ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో, గ్రేటర్ నోయిడా స్టేడియంలో ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తారు.

## వరల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీలో..
# సాత్విక్, చిరాగ్ జోడీ జోరు

**న్యూఢిల్లీ:** మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీకి కొత్త సీజన్‌లో శుభారంభం లభించింది. ఈ టోర్నమెంట్‌లో ఈ భారత్ ద్వయం తమ జోరును కొనసాగిస్తోంది. కౌలాలంపూర్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో గత ఏడాది రన్నరప్ సాత్విక్-చిరాగ్ ద్వయం 21-15, 21-15తో మలేసియాకు చెందిన నూర్ మొహమ్మద్ అజ్రియాన్-టాన్ వీ కియోంగ్ జోడీపై గెలిచింది. 43 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రెండు గేముల్లో భారత జంట స్పష్టమైన ఆధిపత్యం కనబరిచింది.

ఇక మహిళల డబుల్స్‌లో భారత కథముగిసింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-15, 19-21, 19-21తో చైనాకు చెందిన జియా యీ ఫాన్-జాంగ్ షు జియాన్ జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట 13-21, 20-22తో చైనాకు చెందిన చెంగ్ జింగ్-జాంగ్ చి ద్వయం చేతిలో, మరో భారత్‌కుచెందినజంట సతీశ్ కరుణాకరన్-ఆద్యా వరియత్ 10-21, 17-21తో మలేసియాకు చెందిన సూన్ హువార్ గో-షెవోన్ జెమీలాయ్ జోడీ చేతిలో పరాజయం చవిచూశాయి. కాగా సింగిల్స్ విభాగంలోనూ భారత పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రణయ్ 8-21, 21-15, 21-23తో చైనాకు చెందిన లీ షి ఫెంగ్ చేతిలో ఓటమి పాలయ్యాడు.

# తొలి మ్యాచ్‌లో సన్ రైజర్స్ చిత్తు
### 97 పరుగుల తేడాతో ఎంఐ కేఫ్ టౌన్ గెలుపు



**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టి20 లీగ్-2025ను డిఫెండింగ్ ఛాంపియన్స్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఘోర ఓటమితో ఆరంభించింది. సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఎంఐ కేప్ టౌన్‌తో జరిగిన మ్యాచ్‌లో 97 పరుగుల తేడాతో సన్ రైజర్స్ పరాజయం పాలైంది. 175 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ ఈస్టర్న్ కేఫ్ ఎంఐ బౌలర్ల ధాటికి 15 ఓవర్లలో కేవలం 77 పరుగులకే కుప్పకూలింది. ఎంఐ ఆల్ రౌండర్ డెలానో పోట్‌గేటర్ 5 వికెట్లతో ఈస్టర్న్ కేప్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ చేసిన పోట్‌గిటర్ కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడితో పాటు ట్రెంట్ బౌల్ట్ రెండు, లిండే, ఒమర్జాయ్ తలా వికెట్ సాధించారు. సన్ రైజర్స్ బ్యాటర్లలో కెప్టెన్ ఐడైన్ మార్‌క్రమ్ 19 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగితా బ్యాటర్లంతా పూర్తిగా తేలిపోయారు. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ కేప్టౌన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. మొదటి ఓవర్లోనే సన్ రైజర్స్ పేసర్ మార్కో జానెసన్, రీజా హెండ్రిక్స్‌ను ఔట్ చేసిన కేప్‌టౌన్ జట్టుకు బిగ్ షాకిచ్చాడు. ఆ తర్వాత రాస్సీ వాన్ డెర్ డస్సెన్ 16 పరుగులు, కానర్ ఎస్టెరీహాజెన్ 22 పరుగులు చేసి ఎంఐ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే వీరిద్దరూ వరుస క్రమంలో ఔట్ కావడంతో కేప్టౌన్ జట్టు మళ్లీ కష్టాల్లో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన యువ ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసం సృష్టించాడు. సన్ రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మైదానం నలుమూలల బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 29 బంతులు మాత్రమే ఎదుర్కొన్న జూనియర్ ఏబీడీ 2 ఫోర్లు, 6 సిక్సర్లతో 57 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు, పోట్‌గిటర్ ఆఖరిలో 12 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్‌తో 25 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సన్ రైజర్స్ బౌలర్లలో మార్కో జానెసన్, గ్లీసన్ తలా రెండు వికెట్లు సాధించగా, బేయర్స్ స్వాన్‌పోయెల్, లైమ్ డాసన్, హర్మర్ తలా వికెట్ సాధించారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.